అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 11-8-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 222 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల : 6.50



వ్యాపారులకు పరిహారం ఇవ్వాలి

- నూహ్‌లో దుకాణాలను కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- హర్యానాలో పర్యటించిన సీపీఐ(ఎం) బృందం 6లో..

ఎందుకింత కక్ష?

న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై కొనసాగుతున్న వేధింపుల పర్వం

- 2021లోనే దాడులు...సోదాలు
- తాజాగా ఫ్లాటు జప్తు
- ఆర్థిక అవకతవకలంటూ నిరాధార ఆరోపణలు



న్యూఢిల్లీ : తనకు వ్యతిరేకంగా గొంతు విప్పే వారంటే ప్రధాని నరేంద్ర మోడీ ఎంతమాత్రం ఇష్టపడరు. అలాంటిది ఓ స్వతంత్ర మీడియా సంస్థ తన ప్రభుత్వంపై ఆధారాలతో సహా విమర్శలు చేస్తుంటే ఆయనకు రుచిస్తుందా? నిజాలు నిర్భయంగా చెబుతుంటే ఊరుకుంటారా? అందుకే తన చెప్పుచేతల్లో నడిచే సీబీఐ, ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. దాడులు చేయిస్తారు. ఆస్తులు జప్తు చేయిస్తారు. కోర్టుల చుట్టూ తిప్పుతారు. అప్పుడు కానీ ఆయన మనసు శాంతించదు.

తాజాగా ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ 'న్యూస్‌క్లిక్' ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థకు చెందిన ఫ్లాట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడి చేసి జప్తు చేసిన ఉదంతం భావ ప్రకటనా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు లాంటిది. వాస్తవానికి న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై కక్షసాధింపు చర్యలు చేపట్టడం ఇది మొదటిసారి కాదు. పోర్టల్ కార్యాలయం పైన, పుర్కాయస్థ నివాసం పైన 2021 ఫిబ్రవరి 9న ఈడీ దాడి చేసింది. వరుసగా ఐదు రోజుల పాటు పోర్టల్‌తో సంబంధమున్న ఎనిమిది ప్రాంతాలలో ఒకేసారి విస్తృతంగా సోదాలు చేసింది. పుర్కాయస్థతో పాటు మరో సంపాదకుడు ప్రంజల్ పాండే నివాసం పైన, ఎడిటోరియల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన ఐదుగురు సిబ్బంది నివాసాల పైన కూడా దాడులు జరిగాయి. అదే రోజు రాత్రి మరో ఆరుగురు సిబ్బంది నివాసాలపై దాడి చేశారు. కార్యాలయంలో 38 గంటల పాటు జరిగిన సోదాలు 10వ తేదీ రాత్రి ముగిశాయి. కానీ పుర్కాయస్థ నివాసంలో ఏకంగా 113 గంటల పాటు సోదాలు ...13లో

నిర్భయంగా ముందడుగు

న్యూస్‌క్లిక్ వైఖరిని ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రభుత్వ దాష్టీకాన్ని చూసి న్యూస్‌క్లిక్ సిబ్బంది భయపడడం లేదు. వేధింపులకు వెరవడం లేదు. ఆర్థిక అవకతవకల ఆరోపణలు వారిని ఏ మాత్రం బాధించడం లేదు. ఇంత జరుగుతున్నా పోర్టల్ సిబ్బంది రాత్రింబవళ్లూ పని చేస్తూ విధినిర్వహణలో తలమునకలై ఉన్నారు. హ్యాట్సాఫ్....





నెరవేరిన ప్రతిపక్షాల లక్ష్యం

ప్రధానిని సభకు రప్పించి, మాట్లాడించిన అవిశ్వాసం

ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగి పోయింది. అయితే ప్రతిపక్షాల లక్ష్యం మాత్రం నెరవేరింది. ప్రధాని మోడీని సభకు రప్పించి, మాట్లాడించాలనే ప్రతిపక్షాల వైఖరి విజయ వంత మైంది. ప్రధాని మోడీ సుదీర్ఘంగా 2:13 నిమిషాలు మాట్లాడారు. ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రతిపాదించిన ఈ అవిశ్వాస తీర్మానంపై మంగళవారం ప్రారంభమైన చర్చలో ప్రధాని మోడీ, తీర్మానం ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్‌తో కలిపి దాదాపు 27 పార్టీలకు చెందిన మొత్తం 59 మంది సభ్యులు పాల్గొన్నారు. గురువారం ప్రధాని సమాధానం తరువాత చర్చ ముగిసింది.

ప్రతిపక్షాల వాకౌట్... చర్చకు టీడీపీ దూరం

మూజువాణి ఓటుతో వీగిన అవిశ్వాసం

- చర్చలో 27 పార్టీల నుంచి 59 మంది సభ్యులు
- మూజువాణి ఓటుతో వీగిన అవిశ్వాసం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపీలు ప్రధాని ఎక్కడని ప్రశ్నిస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే లోక్‌సభ స్పీకర్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. కొద్ది సేపు ప్రశ్నోత్తరాలు...13లో

అధిర్ రంజన్ చౌదరి సస్పెండ్

వివరాలు 6లో

మణిపూర్‌లో శాంతి నెలకొల్పుతాం

లోక్‌సభలో ప్రధాని మోడీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌లో త్వరలో శాంతిని నెలకొల్పుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ సుదీర్ఘంగా 213 నిమిషాల పాటు మాట్లాడారు. "ఈశాన్య రాష్ట్రాల భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి కాంగ్రెస్ ఎన్నడూ ప్రయత్నించలేదు. నేను 50 సార్లు సందర్శించాను. మణిపూర్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ...6లో

ఆత్మస్తుతి...పరనింద

ప్రధాని సుదీర్ఘ ప్రసంగం

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన సమాధానం ఆత్మస్తుతి, పరనిందతో సాగింది. అవిశ్వాస తీర్మానం వీగిపోతుందని ప్రతిపక్షాలకు తెలియనిదేమీ కాదు. అయితే మణిపూర్‌లో జరుగుతున్న అకృత్యాలపై నెలల తరబడి మౌనం వహించిన ప్రధాని, చివరికి విధిలేక తప్పనిసరి పరిస్థితులలో తీర్మానంపై చర్చకు సమాధానం ఇవ్వాల్సి ...6లో

అవిశ్వాసం శక్తివంతమైనది

- ప్రధానమంత్రిని సభకు రప్పించింది
- లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృ త్వంలోని ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మా నంపై చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి బీజేపీపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం చేసిన 'క్విట్...6లో

వీఆర్ఏల సర్దుబాటు నిలిపివేత

విచారణ నాలుగు వారాలకు వాయిదా : హైకోర్టు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్ఏల సర్దుబాటును హైకోర్టు నిలిపివేసింది. వీఆర్ఏలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. జులై 24న జీవోకు ముందున్న స్థితిని యథాతథంగా కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 16,758 వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేస్తూ లోయర్ గ్రేడ్ సర్వీస్, రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లుగా ఇతర శాఖల్లోకి బదిలీ చేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అందులో భాగంగానే జీవోను, మార్గదర్శకాలను విడుదల చేసింది. ఉద్యోగ విరమణ వయసు దాటిన మరో 3,797 వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏల సర్దుబాటు ప్రక్రియ జరిగిందనీ, తమను రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలని...13లో

గ్రూప్-2 అభ్యర్థులపై లాఠీచార్జీ

చెదరగొట్టే సమయంలో పోలీసుల అత్యుత్సాహం

- టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం
- వేలాదిగా తరలొచ్చిన బాధితులు
- రాతపరీక్షలను వాయిదా వేయాల్సిందే
- కమిషన్ కార్యదర్శిని కలిసిన అభ్యర్థులు
- రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని హామీ



వివరాలు 13లో..



హైదరాబాద్ భవిష్యత్ కోసమే మెట్రో విస్తరణ

నగరంలో రద్దీ, కాలుష్యం తగ్గేలా చర్యలు

- విశ్వనగరంగా మారాలంటే ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయాల్సిందే : మంత్రి కేటీఆర్
- ఎయిర్‌పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్ వేపై ప్రత్యేక చర్చ


వివరాలు 6లో

రుణాలపై స్థిర వడ్డీ రేట్లు

గృహ, వాహన ఇతర వాటికీ వర్తింపు

- త్వరలో విధివిధానాలు : ఆర్బీఐ వెల్లడి
- కీలక వడ్డీ రేట్లు యథాతథం

ముంబయి : రుణ గ్రహీతలకు అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కల్పించేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. తరుచుగా మారుతున్న వడ్డీ రేట్లతో అయోమయంలో ఉన్న వారికి ఇది ఊరట కల్పించనుంది. ముఖ్యంగా ప్రయివేటు విత్త సంస్థలు అప్పులిచ్చే సమయంలో ...6లో



బుద్వేల్ భూముల వేలంలో ఆదాయం రూ.3625.73 కోట్లు

స్టే విధించేందుకు నిరాకరించిన హైకోర్టు



- 100 ఎకరాల్లో 14 ప్లాట్లు ఆన్‌లైన్‌లో వేలం
- ఎకరం అత్యధిక ధర రూ.41.25 కోట్లు
- అత్యల్పంగా రూ.33.25 కోట్లు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి


రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ భూములు ప్రభుత్వ భూములేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ భూముల వేలంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో హెచ్ఎండీఏ అధికారులు గురువారం ఆన్‌లైన్‌లో ప్లాట్లు వేలం వేశారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం 11 గంటలకు వేలం ప్రారంభమైంది. మొత్తం వంద ఎకరాల్లో 14 ప్లాట్లకు వేలం ...13లో

పింఛన్ నిధులు ప్రచారానికి!

మోడీ ప్రభుత్వ నిర్వాకం | ఆయుష్మాన్ భారత్‌లోనూ అవకతవకలు | నిగ్గు తేల్చిన కాగ్



వృద్ధాప్య పెంఛన్ల కోసం కేటాయించిన నిధులను నరేంద్ర మోడీ ప్రభుత్వం దారి మళ్లిస్తోంది. పోనీ ఆ నిధులను వేరే ఇతర ప్రజోపయోగ పథకాలకు ఖర్చు చేస్తున్నారా అంటే అదీ లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఈ సొమ్మును ఖర్చు చేస్తున్నారట. ఇదేదో ప్రతిపక్షాలో, గిట్టని వారో చేసిన ఆరోపణ కాదు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పనితీరుపై లోక్‌సభకు సమర్పించిన ఆడిట్ నివేదికలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) ఈ విషయాన్ని వెలెత్తి చూపింది. వృద్ధాప్య పెన్షన్లు సహా జాతీయ సామాజిక సహాయ కార్యక్రమాల (ఎన్ఎస్ఏపీ) కోసం ఖర్చు చేయాల్సిన డబ్బును కూడా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రచార ఆర్భాటాలకు వెచ్చిస్తోందని కాగ్ తన నివేదికలో తెలియజేసింది.



న్యూఢిల్లీ : 'వివిధ ఎన్ఎస్ఏపీ ఉప పథకాల కింద పెన్షన్ చెల్లింపుల కోసం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ కేటాయింపులను ఉద్దేశించారు. అయితే ఈ నిధులను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ దారి మళ్లించినట్టు మా ఆడిట్‌లో తేలింది' అని కాగ్ వివరించింది. గ్రామీణాభివృద్ధి శాఖ తన కార్యక్రమాలు, పథకాలకు ప్రచారం కల్పించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేసింది. ఇందుకోసం 2017 జూన్‌లో రూ.39.15 లక్షలు, అదే సంవత్సరం ఆగస్టులో రూ.2.44 కోట్లు మంజూరు చేసింది. గ్రామ సమృద్ధి, స్వచ్ఛ భారత్ సహా పలు పథకాల ప్రచారానికి ఈ నిధులను వెచ్చించారు. సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా ఖర్చు చేసిందేమో ఎన్ఎస్ఏపీ కార్యక్రమాలకు కేటాయించిన నిధులు. కానీ ప్రచారం కల్పించిన పథకాల జాబితాలో ఆ కార్యక్రమాల ఊసే లేదు. మరోవైపు ఎన్ఎస్ఏపీ కింద ...13లో

అర్వింద్‌వి దిగజారుడు మాటలు

నిజామాబాద్ ఐటీ గురించి అవాకులు..చవాకులు



- బండికి ఎక్కడేం మాట్లాడాలో తెలియదు
- కాళేశ్వరంపై బీజేపీది తప్పుడు ప్రచారం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రాష్ట్రం అన్ని రంగాల్లో నూతన ఉత్తేజంతో అభివద్ధిలో దూసుకుపోతోంది. నిజామాబాద్ జిల్లా కూడా దీనికి మినహాయింపు కాదు. అక్కడి ఐటీ హబ్ గురించి ఎంపీ ధర్మపురి అర్వింద్ దారుణాతి దారుణంగా మాట్లాడుతున్నారు. ఆయనవి అవాకులు చవాకులే. పదేండ్లల్లో నిజామాబాద్ జిల్లాలో జరిగిన అభివృద్ధిలో బీజేపీ భాగస్వామ్యం సున్నా. ఐటీ హబ్‌తో జిల్లా దశ దిశ మారబోతోంది. ఉద్యోగాల కల్పనపై అర్వింద్ మాట్లాడినవన్నీ అబద్ధాలే' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఆర్టీసీ ...13లో

రికార్డుల నుండి రాహుల్ వ్యాఖ్యల తొలగింపు

- ప్రభుత్వ టీవీలోనూ కన్పించని కాంగ్రెస్ నేత

న్యూఢిల్లీ : సస్పెన్షన్‌ను ఎత్తివేసిన అనంతరం బుధవారం లోక్‌సభలో అడుగు పెట్టిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంపై నిప్పులు చెరిగారు. అయితే ఆయన ప్రసంగం లోని కొన్ని వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుండి తొలగించారు. మరోవైపు రాహుల్ ప్రసంగిస్తుండగా ప్రభుత్వ టీవీ ఛానల్ సంసద్ ఆయనను చూపలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. మణిపూర్ హింసపై మోడీ మౌనాన్ని రాహుల్ తన ప్రసంగంలో తప్పుపట్టారు. మోడీ దేశ వ్యతిరేకి అని, మణిపూర్‌లో భరతమాతను చంపేశారని మండిపడ్డారు. అయితే బుధవారం రాత్రి లోక్‌సభ రికార్డులను పరిశీలించగా రాహుల్ ప్రసంగంలోని కొన్ని భాగాలు కన్పించలేదు. మొత్తంగా 24 పదాలను తొలగించారు. ఇందులో రెండు ప్రస్తావనలు స్పీకర్ ఓం బిర్లాను ఉద్దేశించినవి. వ్యాపారవేత్త గౌతమ్ అదానీ పేరును కూడా రాహుల్ ప్రస్తావించారు. 'నేను అదానీ గురించి మాట్లాడితే మీ సీనియర్ నాయకుడికి ఆగ్రహం వచ్చి ఉంటుంది. ఆయన కోపం మీ మీద కూడా ప్రభావం చూపుతుంది' అని స్పీకర్‌ను ఉద్దేశించి రాహుల్ అన్నారు. ఈ వ్యాఖ్యలను ఆ తర్వాత రికార్డుల నుండి తొలగించారు. అంతేకాక మణిపూర్‌లో మోడీ భరతమాతను హత్య చేశారంటూ చేసిన వ్యాఖ్యలలో కూడా 'హత్య' అనే పదాన్ని తొలగించారు. దీనితో పాటు దేశద్రోహి, హంతకుడు, హత్య అనే పదాలనూ తొలగించారు.

ప్రతిపక్ష నేతలను కూడా...

అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా ఇండియా కూటమి సభ్యులు మాట్లాడుతుంటే సంసద్ టీవీ వారిని చూపించలేదని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు. చాలా సందర్భాలలో స్పీకర్ స్థానాన్ని మాత్రమే చూపించారని తెలిపారు. బీజేపీ మంత్రులు, ఎంపీలు మాట్లాడేటప్పుడు మాత్రం కెమేరాలను వారి వైపే తిప్పి ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగంలో 40% కంటే తక్కువగానే సంసద్ టీవీ చూపిందని కాంగ్రెస్ ఎంపీ జై రాం రమేష్ ట్వీట్ చేశారు. రాహుల్ 37 నిమిషాల పాటు ప్రసంగిస్తే కేవలం 14 నిమిషాల 37 సెకన్లు మాత్రమే టీవీలో ఆయనను చూపించారని తెలిపారు. డీఎంకే సభ్యురాలు కనిమొళి ప్రసంగించే సమయంలో కూడా టీవీలో సభాపతినే చూపించారు. అయితే సభాపతి స్థానంలో ఉన్న కిరిత్ ప్రేమ్‌భాయ్ సోలంకి ప్రతిపక్షాల ఆరోపణను తోసిపుచ్చారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ ఫరూఖ్ అబ్దుల్లా ప్రసంగించేటప్పుడు కూడా ఆయన్ని చూపకుండా స్పీకర్ స్థానంలో కూర్చున్న రమాదేవిని చూపించారు.

కుట్రలను ఛేదించి...కేసులను అధిగమించి

- మంత్రి హరీశ్‌రావు ట్వీట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దశాబ్దాలుగా అన్యాయానికి, వివక్షకు గురైన పాలమూరుకు కృష్ణమ్మ పరుగుపరుగున రానున్నదని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వెల్లడించారు. ఈమేరకు గురువారం ఆయన ట్వీట్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులను సాధించడం వెనుక సీఎం కేసీఆర్ కృషి, పట్టుదల ఉందనీ, మరో అపూర్వ, చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. ఆయన మొక్కవోని దీక్షకు ప్రభుత్వం పట్టువిడవని ప్రయత్నం తోడై సాధించిన ఫలితమని గుర్తు చేశారు. పాలమూరు బిడ్డల దశాబ్దాల కల సాకారమైన ఈ సందర్భాన్ని మాటల్లో వర్ణించలేని మధుర ఘట్టమని వ్యాఖ్యానించారు. పాలమూరు బీళ్ల దాహార్తిని తీర్చే ప్రజల తలరాతను మార్చే ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు రావడం అపూర్వ ఆనందాన్ని ఇస్తున్నదని వివరించారు.

26 కేటగిరీల్లో టూరిజం అవార్డులు

- వచ్చేనెల 27న అందజేత
- ఈనెల 31లోపు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆ శాఖ నిర్ణయించింది. అందులో భాగంగానే సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా 'టూరిజం-గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్' థీమ్‌తో 26 కేటగిరీల్లో అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ట్రావెల్ ఇండస్ట్రీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ట్రావెల్ ఏజెంట్, టూర్ ఆపరేటర్లు, గుర్తింపు పొందిన హోటల్స్, రెస్టారెంట్లు, ఇండిపెండెంట్ హోటల్స్‌తోపాటు ఆయా రంగాలకు సంబంధించిన సంస్థలకు అవార్డులు ఇవ్వనున్నారు. ఆసక్తి గల వారు ఈనెల 31వ తేది వరకు హైదరాబాద్‌లోని డైరెక్టర్ కార్యాలయంతోపాటు హన్మకొండ, నల్లగొండ జిల్లాల్లోని కార్యాలయాల్లోనూ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

త్రిశంకు స్వర్గంలో 16 వేల మంది

అంధకారంలో మిషన్ భగీరథ కార్మికులు • అతి తక్కువ వేతనాలతో అవస్థలు

మిషన్ భగీరథ. భారీ తాగునీటి పథకం. భవిష్యత్ అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. రాష్ట్రవ్యాప్తంగా రూ.45 వేల కోట్లతో చేపట్టారు. మంచినీటి సమస్య తగ్గడానికి ఉపయోగపడింది. ఇందులో ఆయా అవసరాల కోసం నియమించిన దాదాపు 16 వేల మంది కార్మికుల బతుకు ప్రస్తుతం అగమ్యగోచరంలో ఉంది. వారి భవిష్యత్ అంధకారాన్ని తలపిస్తున్నది. అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. ఇటు ప్రభుత్వం, అటు కంపెనీలు పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి ఏర్పడింది. కనీసం వేతనాలు చెల్లించకుండా ప్రయివేటు కంపెనీలు ఇష్టారాజ్యంగా పనిప్రదేశాల్లో వసతులను కల్పించడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నాయి. నిరుపేద కార్మికులను నిలువు దోపిడి చేస్తున్నాయి. బకాయిలు సైతం చెల్లించకుండా కార్మికుల పస్తులకు కారణమవుతున్నాయి.



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మిషన్ భగీరథ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. ఈ పథకాన్ని అమలుచేయాలంటూ సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్)ను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించింది. ఇందులో భారీగా ఇంజినీర్లు, ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది పనిచేశారు. అలాగే సుమారు 16 వేల మంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వర్తించారు. ప్రాజెక్టు ప్రధాన పనుల నుంచి ఇంట్రా విలేజ్ నెట్‌వర్క్ వరకు వేగంగా పూర్తికావడానికి సహకరించారు. ప్రాజెక్టును పూర్తిచేసి ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా మంచిపేరు తెచ్చారు. కానీ, తమకు కావాల్సిన కనీస అవసరాలను నెరవేర్చుకోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

ఏంచేయాలి ?

కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం చొరవ చేయాల్సి ఉంటుంది. నేరుగా ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తున్నది. కనీస వేతనం జీవో 60ని అమలుచేయాలి. అన్‌స్కిల్డ్ వర్కర్లకు రూ. 15,600, సెమీ స్కిల్డ్ వర్కర్లకు రూ.19000, స్కిల్డ్ వర్కర్లకు రూ.22,600 ఇవ్వాలి. కనీస వేతనమైన రూ.18,400ల్లో ఇప్పుడు కంపెనీలు సగం సైతం చెల్లించడం లేదు. దీంతో వారి జీవనం ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కిలా ఉంది.

అసలు సమస్యేంటి ?

ప్రాజెక్టులో వేలాదిగా పనిచేసిన కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదు. ఇచ్చేవి సైతం సమయానుకూలంగా రావడం లేదు. స్వయానా ప్రభుత్వం ఇచ్చిన జీవోలు 11, 60 అమలు కావడం లేదు. జీవో నెంబరు 107 సైతం పెండింగ్‌లోనే ఉంది. మేఘా, ఎల్ అండ్ టీ, రాఘవ, ఎన్‌సీసీ, జీవికే, కెఎల్‌పీఆర్, హెచ్‌పీ తదితర కంపెనీలు మిషన్ భగీరథ పనులు దక్కించు కున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరికీ ఒకేరకమైన వేతనాలు ఇవ్వాల్సి ఉంది. అయితే ఒక్కో కంపెనీలో ఒక్కోరకంగా వేతనాలు ఇస్తు న్నాయి. ఒక్క ఎల్అండ్‌టీ లోనే నెలకు రూ.12 వేల వేతనం ఇస్తున్నారు. అది కూడా ఒక్క ఖమ్మంలో మాత్రమే. చట్టబద్ధహక్కులేవి అమల్లో లేవు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, వారాంతపు సెలవులు అసలే లేవు. ఎనిమిది గంటల పని విధానం ప్రశ్నార్థకమైంది. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో ఆయా కంపెనీలు తీసుకుంటే తమకేమీ సంబంధమని మిషన్ భగీరథ అధికారులు చెబుతున్నారు. పంపు అపరేటర్లు, లైన్‌మెన్లు, ఫిట్లర్లు, ఎలక్ట్రిషియన్లు తదితర కేటగిరీల్లో వీరు పనిచేస్తున్నారు. బాండ్ పేపర్ రాయిం చుకుని బానిసల్లా పని చేయించుకుంటున్నారు. పెరిగే ధరలు, ఇచ్చే జీతాలకు పొంతనే ఉండటం లేదు. కొన్ని కంపెనీలు ఐదు నుంచి ఏడు నెలలు బకాయిలు చెల్లిం చాల్సి ఉంది. పస్తులుండలేక, పిల్లలను చదివించుకోలేక నల్లగొండ జిల్లాకు చెందిన పుష్పలత 17 పేజీల నోట్ రాసి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఏడాది క్రితమే ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. అలాగే సూర్యాపేటలోనూ మరో కార్మికుడు అసువులు బాశాడు.

2018లో..

ప్రతిరోజూ కార్మికులు 40 నుంచి 50 కిలోమీటర్ల పాటు టూవీలర్ల మీద తిరగాల్సి ఉంటుంది. పెట్రోల్ అలవెన్స్ సైతం పక్కన పెట్టేశారు. భద్రతా ప్రమాణాలను కంపెనీలు గాలికొదిలేశాయి. రాత్రిపూట కూడా పనిచేయాల్సి వస్తున్నది. ప్రమాదాలు జరుగుతున్నాయి. కాళ్లు, చేతులు విరిగి వికలాంగులవుతున్నారు. ఇటు కంపెనీలు, అటు ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నాయి. 2018లో వీరిని నియమించినా, ఇప్పటికీ కనీస వేతనాలు అందడం లేదు. పనిచేసే ప్రదేశాల్లో సౌకర్యాలు అంతంతే. ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో చేస్తున్న జాప్యం మూలంగా వేతనాలు చెల్లించలేకపోతున్నామని కాంట్రాక్టు కంపెనీలు చెబుతుండటం గమనార్హం. ప్రభుత్వం నుంచి దాదాపు రూ. .2 వేల కోట్లు బకాయిలు రావాల్సి ఉందని అంటున్నారు.

కనీస వేతనాలు అమలుచేయాలి



భగీరథ కార్మికులను కనీసం వేతనాలు అమలు చేయడంలేదు. ఇప్పటివరకు మూడుసార్లు ఆందోళన చేశాం. కంపెనీలతో మాట్లాడుకోవాలని ప్రభుత్వం చెబుతున్నది. ప్రభుత్వమే నేరుగా కార్మికులకు వేతనాలు ఇవ్వాలి. ఇప్పుడు వీఆర్ఏలను భగీరథలోకి తెచ్చారు. కానీ, ఇక్కడున్న కార్మికులను మాత్రం పర్మినెంట్ చేయడం లేదు. ఇది అన్యాయం.

- వంగూరి రాములు, మిషన్ భగీరథ కాంట్రాక్టు ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)

ఆదర్శం సరళాదేవి జీవితం

- డాక్టర్ వైఆర్‌కే సతీమణిగా ఉద్యమాలకు అండ
- సీపీఐ (ఎం)కు పోరాటాలకు ఆమె దన్ను: పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నివాళి



నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

మాజీ ఎంపీ, డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి (వైఆర్‌కే) సతీమణి సరళాదేవి (94) జీవితం ఆదర్శప్రాయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఆమె స్వగృహంలో గురువారం తెల్లవారుజామున 1.15 గంటలకు కన్నుమూశారు. ఆమె భౌతికకాయాన్ని తమ్మినేని సందర్శించారు. కాల్వొడ్డులోని హిందూ శ్మశాన వాటికలో సరళాదేవికి నివాళి అర్పించారు. అమె కుమారులు డాక్టర్లు యలమంచిలి రవీంద్రనాథ్, రామకోటేశ్వరరావుతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. సరళాదేవి సీపీఐ(ఎం)కి అందించిన సేవలను మననం చేసుకున్నారు. సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాల్లో సరళాదేవి వైఆర్‌కేకు అండగా నిలబడ్డారని తెలిపారు. ప్రజా పోరాటాల్లో భాగంగా రాధాకృష్ణమూర్తి జైలు జీవితం గడిపినప్పుడు కుటుంబాన్ని ఆమె ముందుకు నడిపించారన్నారు. వారి ఇద్దరు కుమారులను డాక్టర్లుగా తీర్చిదిద్దడంలోనూ ఆమె పాత్ర ఎనలేనిదని తెలిపారు. సరళాదేవి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళి అర్పించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు, మంత్రి అజయ్ పీఏ రవికిరణ్, ఖమ్మంలోని ప్రముఖ వైద్యులు, సీపీఐ (ఎం) జిల్లా నాయకులు, వివిధ పార్టీల నేతలు ఉన్నారు.

ఆదివాసీల అభివృద్ధి దేశ ప్రగతికి సూచిక

- గవర్నర్ తమిళిసై సౌందర రాజన్
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బేగంపేట్

ప్రకృతిలో భాగమై నిజాయితీకి మారుపేరుగా నిలిచే ఆదివాసీలు అన్నిరంగాల్లో ఎదిగినప్పుడే దేశం ప్రగతి సాధించినట్టు అవుతుందని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరిగిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ఆమె హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరచిన ఆదివాసీ హక్కుల పరిరక్షణకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. రాజభవన్ ఇప్పటికే నాలుగు ఆదివాసీ గ్రామాలను దత్తత తీసుకొని అక్కడ అన్ని ప్రాథమిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ మహిళలు రక్తహీనత వంటి ఎన్నో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ఐరన్ టాబ్లెట్స్ వంటి అలోపతి మందులను వేసుకునేందుకు వారు నిరాకరిస్తున్నారని, దాంతో ఐరన్ ఎక్కువగా లభించే సహజ సిద్ధమైన మెగువ పూలతో తయారుచేసిన లడ్డూలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రోడ్లు లేని ప్రాంతాల్లో టూ వీలర్ అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకొచ్చి వైద్య చికిత్సలు అందేలా చూస్తున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన పోడు భూముల పట్టాలు కేటాయింపు, రిజర్వేషన్ల అమలు విద్యా, వైద్యం తదితర ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు చేపడతామని చెప్పారు. అనంతరం రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల అమలు విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. గుత్తి కోయలు, చెంచులు తదితర ఆదివాసీ తెగలు నేటికీ నిర్లక్ష్యానికి గురి కావడం బాధాకరమన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న గుత్తి కోయలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా వాటి అమలుతీరులో ఉన్న లోపాల కారణంగా ఆదివాసీలు వెనుకబాటు తనానికి గురవుతున్నారన్నారు. వారు అన్ని రంగాల్లో ఎదగాలంటే చట్టాల అమలులో లోపాలు తొలగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి అధ్యక్షులు డాక్టర్ పద్మజ, ఆదివాసీ నేత అశోక్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే సత్యవతి, విద్యులత, ప్రొఫెసర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సేవల్లో ఘనం.. సిబ్బందిలో నిరుత్సాహం

ఉద్యోగుల్లో ఆందోళన తీవ్రతరం

- వైద్యరంగంలో దేశంలోనే మూడో స్థానం
- నిరసన బాట పట్టిన సెకెండ్ ఏఎన్ఎంలు
- వైద్యగర్జన దిశగా దాక్టర్ల అడుగులు
- నర్సింగ్ డైరెక్టరేట్ కోసం నర్సుల వినతులు
- ఉపకారవేతనాల పెంపు కోసం ఆయుష్ విద్యార్థుల దీక్షలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యరంగం దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది. కేరళ, తమిళనాడు తర్వాత మనమే. పలు కొలమానాలు, ప్రమాణాల్లో నెంబర్‌వన్. వంద శాతం ఆస్పత్రుల డెలివరీల్లో నెంబర్‌వన్. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసూతిలను పదేండ్లలో రెట్టింపు చేసిన ఘనత. కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, ఆస్పత్రుల్లో పరికరాలకు వెంటనే మరమ్మతులు చేసేందుకు ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థ, మూడు నెలల ముందే అయిపోయే మందులకు ఇండెంట్, అన్ని మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు...ఇలా పలు విషయాల్లో ప్రజారోగ్య వ్యవస్థ గతంతో పోలిస్తే మెరుగైంది. అదే సమయంలో ఆ శాఖలో ఉద్యోగులు మాత్రం నిత్యం అసంతృప్తి గళం వినిపిస్తూనే ఉన్నారు. ఈ శాఖలో ఎక్కువ సంఖ్యలో కాంట్రాక్టు, పొరుగు సేవల ప్రాతిపదికన సేవలందించే వారి సంఖ్య అధికంగా ఉంది. తాము అందిస్తున్న సేవలను క్రమబద్ధీకరించడం లేదనీ, శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదనీ, సకాలంలో పదోన్నతులు కల్పించడం లేదనీ....ఇలా రకరకాలుగా కేడర్ల వారీగా ప్రభుత్వానికి తమ సమస్యలను ఏకరవు పెడుతూనే ఉన్నారు.

వైద్యారోగ్యశాఖలోని రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు, రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు, వైద్యవిధాన పరిషత్ విభాగాల్లో పని చేస్తున్న డాక్టర్లు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఆల్టిమేటం జారీ చేశారు. ఈ క్రమంలో విభాగాల వారీగా కొంత కాలం పోరాడిన డాక్టర్లు ఉమ్మడి ఐక్యచరణకు పూనుకున్నారు. తమ డిమాండ్లను విడుదల చేశారు. తమ సత్తా చాటాలని నిర్ణయించారు.

ఈ క్రమంలో ఆయా విభాగాల అధిపతులతో పాటు ఆ శాఖ కార్యదర్శి రిజ్వీ కలిసి వినతిపత్రం సమర్పించారు. 2016 పీఆర్సీ వేతన బకాయిలు 2023 వరకు విడుదల, వైద్యవిధాన పరిషత్ సిబ్బందికి ట్రెజరీ జీతాలు, డీహెచ్ పరిధిలో, ఈఎస్ఐలో వైద్యులకు నిర్ణీత కాల వ్యవధి ప్రమోషన్లు, పల్లె దవాఖానాల్లో డాక్టర్ల క్రమబద్ధీకరణ డిమాండ్లతో త్వరలో వైద్యగర్జన నిర్వహిస్తామని ఆల్టిమేటం జారీ చేశారు. ఈ క్రమంలో త్వరలో ప్రభుత్వంతో వైద్యుల సమావేశం ఏర్పాటు చేస్తామని రిజ్వీ హామి ఇవ్వడం గమనార్హం.

సెకెండ్ ఏఎన్ఎంలు రాష్ట్రంలో నాలుగు వేలకు పైగా ఉన్నారు. వీరితో పాటు వివిధ పేర్లతో కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎంలు సేవలందిస్తున్నారు. తమ సేవలను రెగ్యులర్ చేయాలని ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. 15 ఏండ్లకు పైబడి సేవలందిస్తున్న తమలో చాలా మందికి రెగ్యులర్ ఉద్యోగ వయోపరిమితి కూడా దాటిపోయింది. వీరి డిమాండ్‌ను కాదని ప్రభుత్వం వెయ్యికిపైగా రెగ్యులర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో గత 10 రోజులుగా సెకెండ్ ఏఎన్ఎంలు, ఇతరులు ఆందోళన బాట పట్టారు. వివిధ రూపాల్లో తమ నిరసనలు తెలుపుతున్నారు.

ఇప్పటికే ఆగస్టు 15 నుంచి సమ్మెకు వెళ్లనున్నట్టు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్) ప్రకటించిన విషయం విదితమే.

ఆయుష్ విద్యార్థులు ప్రతి రెండేండ్లకు ఒకసారి పెంచాల్సిన 15 శాతం ఉపకారవేతనాన్ని పదేండ్లుగా పెండింగ్ లో పెట్టారంటూ నిరసన బాట పట్టారు. పీజీలు, హౌస్ సర్జన్లు గత 10 రోజులుగా విధులు బహిష్కరించి ఆస్పత్రుల ముందు ధర్నాలు చేస్తున్నారు. మరోవైపు రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ కోసం కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజీ కల్పించడం, అవుట్ సోర్సింగ్ వారికిచ్చిన వెయిటేజీపై న్యాయవివాదం నెలకొనడంతో వారంతా ప్రభుత్వం వైపు చూస్తున్నారు.

నర్సులకు సంబంధించి నర్సింగ్ ఆఫీసర్‌గా పేరు మార్పుతో పాటు నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు వంటివి ఏండ్ల తరబడి నాన్చుతుండటం కూడా వారిని అసహనానికి గురి చేస్తున్నది. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ కేడర్ల వారీగా ప్రభుత్వం చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయా కేడర్ల ఉద్యోగులకు కోరుకుంటున్నారు.

విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా

యూటీఎఫ్ పోరాటం

- సీనియర్ నాయకులు మోతుకూరి నరహరి
- హైదరాబాద్‌లో స్వర్ణోత్సవ వేడుకలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమ కోసమే ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) పోరాటాలు నిర్వహిస్తోందని ఆ సంఘం సీనియర్ నాయకులు, ప్రముఖ సాహితీవేత్త మోతుకూరి నరహరి చెప్పారు. యూటీఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కార్యాలయంలో స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం పతాకాన్ని నరహరి ఆవిష్కరించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాలు, యాజమాన్యాలు, కులాలు, క్యాడర్ల అంతరాలను అధిగమించి ఉపాధ్యాయులందరి కోసం ఏర్పాటైన మొట్ట మొదటి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 40 ఏండ్లు, తెలంగాణలో గత తొమ్మిదేండ్లుగా అది నిరంతరం పోరాడుతున్నదని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు అంతరాల్లేని విద్యావిధానం కోసం కొట్లాడుతున్నదని చెప్పారు. ఉపాధ్యాయులు ఈనాడు అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ సంఘాల ఐక్య పోరాటాల ఫలితమేనని ఉద్ఘాటించారు. నేటి పాలకులు ఒక్కొక్క హక్కును హరించే ప్రయత్నిన్నారని విమర్శించారు. ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి ఐక్య ఉద్యమాలద్వారా వాటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం సంయుక్త మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో, హక్కులు, బాధ్యతలే ఉద్యమ నేత్రాలుగా యూటీఎఫ్ ప్రస్థానం సాగుతోందన్నారు. ఈ సంఘం ఆవిర్భవించాకే ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో నూతన ఒరవడి ప్రారంభమైందని చెప్పారు. మహిళలను నాయకత్వ స్థానాలకు ప్రోత్సహించటంలోనూ యూటీఎఫ్ ముందు వరుసలో ఉందన్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ వచ్చేఏడాది ఆగస్టు 10 వరకు ఏడాదిపాటు స్వర్ణోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. స్వర్ణోత్సవ కానుకగా ఈ ఏడాది టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ నిధిని ప్రారంభించామని చెప్పారు. సభ్యుడు సర్వీసులో ఉండగా మరణిస్తే పది రోజుల్లో రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు పి మాణిక్‌రెడ్డి, కొండలరావు, మస్తాన్‌రావు, నరసింహాచారి, వందన, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరాజు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పాలమూరు-రంగారెడ్డికి పర్యావరణ అనుమతులు

- రూ.106 కోట్ల జరిమానా
- మరో రూ.153.7 కోట్ల నష్ట నివారణ చర్యలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎట్టకేలకు కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖకు చెందిన నిపుణులు కమిటీ అనుమతులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జులై 24న 49వ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర అటవీ శాఖ అధికారులు, రాష్ట్ర సాగునీటి శాఖ అధికారులతో జరిగిన ఉమ్మడి సమావేశంలో రాష్ట్ర అధికారులు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈసందర్భంగా ప్రాజెక్టు ఉద్దేశ్యం, లక్ష్యం, ఇతర వివరాలను అటవీశాఖ ఉన్నతాధికారులకు వివరించారు. అనుమతులు ఇవ్వకుండానే పనులు ప్రారంభించడం పట్ల కేంద్ర అధికారులు కొంత అసహనం వ్యక్తం చేసినప్పటికీ, నష్టనివారణ చర్యలతోపాటు భారీ జరిమానా విధించారు. పర్యావరణ పునరుద్ధరణ పనులను వచ్చే మూడేండ్లలో పూర్తిచేస్తామని చెప్పారు. అలాగే పర్యావరణ పునరుద్ధరణకు రూ.153.7 కోట్లు ఖర్చు చేసేందుకు రాష్ట్ర సాగునీటి శాఖ అంగీకరించింది. 2021-22 సంవత్సరంలో దాదాపు ప్రాజెక్టుకు రూ. 22 వేల కోట్ల పనులు చేసినట్టు రాష్ట్ర అధికారులు కేంద్ర అటవీశాఖకు తెలియజేశారు. ఈమేరకు అందులో నుంచి 0.5 శాతం కోట్ల జరిమానాను విధిస్తూ ఆదేశాలు సైతం జారీ చేసింది. ఈ పెనాల్టీ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ)కి చెల్లించాలని ఆదేశించింది. ఈమేరకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని చెప్పింది. రాష్ట్ర సాగునీటి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ హరిరామ్‌కు సైతం మార్గదర్శకాలు జారీ చేశారు. హరిరామ్ కాళేశ్వరంతోపాటు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా అనుమతులకు సంబంధించి పనులు చూస్తున్నారు. నిజానికి 2015లోనే పాలమూరు-రంగారెడ్డి మొదటి టీఓఆర్(టర్మ్ ఆఫ్ రెఫరెన్స్) ఇచ్చారు. ఆ గడువు ముగిసినా తర్వాత కూడా పర్యావరణ అనుమతులు రాలేదు. దీంతో రాష్ట్ర సాగునీటి శాఖ అధికారులు కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖకు చెందిన నిపుణుల కమిటీకి చెందిన తొమ్మిదో సమావేశం నుంచి ఇప్పటి దాకా చర్చలు జరుపుతూనే ఉన్నారు. దీర్ఘకాలికంగా సాగుతున్న కృషిమూలంగా పర్యావరణ అనుమతులు వచ్చినట్టు సాగునీటి శాఖ ఉన్నతాధికారులు చెప్పారు.

ఇది చారిత్రక విజయం.. : కేసీఆర్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు మంజూరుపై ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక విజయమని అభివర్ణించారు. పథకం తొలిదశ పనులు తుదిదశకు చేరుకున్న తరుణంలో పర్యావరణ అనుమతులు మంజూరు కావటంపై ఆనందం వ్యక్తం చేశారు. పర్యావరణ అనుమతులు రావడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు రంగారెడ్డి జిల్లాలో 12.30లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే రెండవ దశ పనులు కూడా చకచకా ముందుకు సాగే అవకాశం ఏర్పడిందని తెలిపారు.ప్రాజెక్టుల నిర్మాణమే కాకుండా, అనుమతుల సాధనలోనూ తెలంగాణ ప్రభుత్వం మరోసారి సాటిలేదని నిరూపించుకుందని తెలిపారు. ఇది తెలంగాణ సర్కారు సంకల్పానికి మరో నిలువెత్తు నిదర్శమని సీఎం వివరించారు.

మొక్కవోని దీక్షకు ఫలితం : హరీశ్‌రావు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు మంజూరయ్యాయని ఆర్థిక మంత్రి టి. హరీశ్‌రావు తెలిపారు. 'కుట్రలను ఛేదించి, కేసులను అధిగమించి.. దశాబ్దాలుగా అన్యాయనానికి, వివక్షకు గురైన పాలమూరుకు కృష్ణమ్మ పరుగు పరుగున రానుంది. ఈ అనుమతులు సాధించడం సీఎం కేసీఆర్ సాధించిన మరో అపూర్వ చారిత్రాత్మక విజయం. ఆయన మొక్కవోని దీక్షకు, ప్రభుత్వ పట్టువిడవని ప్రయత్నంతోడై సాధించిన ఫలితమిది. పాలమూరు బిడ్డల దశాబ్దాల కల సాకారమైన సందర్భం. మాటల్లో వర్ణించలేని మధుర ఘట్టం. పాలమూరు బీళ్ల దాహార్తిని తీర్చే, ప్రజల తలరాతను మార్చే ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుతులు రావడం అపూర్వ అనందాన్ని కలిగిస్తున్నది' అని గురువారం ట్వీట్ చేశారు.

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై సమీక్ష నిర్వహించండి

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు బీజేపీ నేతల వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో స్థిరాస్తులు రోజురోజుకీ తగ్గిపోతున్నాయనీ, గాడితప్పుతున్న ఆర్థిక పరిస్థితిపై కేంద్రం సమీక్ష నిర్వహించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కి బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మనోహర్‌రెడ్డి విన్నవించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రితో వారు భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుల సమీకరణలో భాగంగా మద్యం, భూముల అమ్మకాలపై ఆధారపడటం వంటి విషయాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పూర్తిగా పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ సిబ్బంది జీతభత్యాలు, విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ల వాయిదా చెల్లింపులు కోసం వాడుతున్నారని చెప్పారు. ఆవాస్ యోజన, సడక్ యోజన, స్మార్ట్ సిటీ పనులు నిధులు కూడా అలాగే జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేయకపోవడంతో విద్యా, వైద్యం, ఉపాధి, రంగాలు కుంటుపడ్డాయని వివరించారు. రేషన్ బియ్యం పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటాల విషయాన్ని లబ్దిదారులకు తెలిసేలా రసీదులు ఇస్తున్నట్టుగానే ప్రతిపనిలోనూ అది జరిగేలా చూడాలని కోరారు. ఎఫ్ఆర్‌బీఎం పెంచుకుంటూ పోతే రాష్ట్రం చివరకు దివాళా తీసే పరిస్థితి వస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. ఖజానా ఖాళీ అవ్వడంతో మద్యం అమ్మకాలకు సంబంధించి ముందుగానే టెండర్లకు పిలిచి డబ్బులను వసూలు చేసే పనిలో రాష్ట్ర సర్కారు ఉందని వివరించారు.

చెట్టుకు ఉరేసుకుని.. గీత కార్మికుడు ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల

చెట్టుకు ఉరేసుకుని గీత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గురువారం జరిగింది.చిట్యాల ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు సత్తయ్య (63) మద్యా నికి బానిసయ్యాడు.ఈ క్రమంలో మద్యం సేవించడానికి డబ్బులు లేక.. మనస్తాపం చెంది గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో వేప చెట్టు కు ఉరేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టెట్‌కు 1.65 లక్షల దరఖాస్తులు

- ఆన్‌లైన్‌లో సమర్పణకు గడువు 16

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఇప్పటి వరకు 1,65,513 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు 1,74,734 మంది ఫీజు చెల్లించారని తెలిపారు. వారిలో పేపర్-1కు 52,329 మంది, పేపర్-2కు 7,960మంది, రెండింటికీ కలిపి 1,05,224మంది కలిపి 1,65,513మంది దరఖాస్తు చేశారని వివరించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణకు తుది గడువు ఈనెల 16 వరకు ఉన్న విషయం తెలిసిందే. వచ్చేనెల 15న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 టెట్ రాతపరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తారు. ఇతర వివరాలకు https://tstet.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

సంపాదకీయం

నైగర్‌లో పశ్చిమ దేశాల కుట్ర!

ఒక నాడు ఫ్రాన్సు, ఇటలీ వలసగా ఉండి సాహేల్ ప్రాంతంగా పిలిచే ఆఫ్రికా ఖండ పశ్చిమ దేశాల్లో ఒకటైన నైగర్‌లో పశ్చిమ దేశాలు తమ తొత్తు పాలకుడికి రక్షణగా మిలిటరీ జోక్యానికి దిగుతాయా? గత కొద్ది రోజులుగా అక్కడ జరుగుతున్న పరిణామాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. గత నెల 26న నైగర్‌లో సైనిక తిరుగుబాటు జరిగింది. పశ్చిమ దేశాలకు వంత పలికే అధ్యక్షుడు మహమ్మద్ బజౌమ్ ప్రస్తుతం

ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు, పశ్చిమ దేశాలు విధించే షరతులతో కూడిన రుణాలు, పెట్టుబడులకు భిన్నంగా ఇటీవలి కాలంలో ఆఫ్రికా దేశాలలో పెద్ద ఎత్తున చైనా పెట్టుబడులు పెడుతున్నది. సహజంగానే వాటి పట్ల అక్కడి దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ కారణంగా కూడా నైగర్‌ను తమ అదుపులో ఉంచుకొనేందుకు పశ్చిమ దేశాలు జోక్యానికి సిద్ధపడుతున్నట్లు చెప్పవచ్చు. అదే జరిగితే ఆఫ్రికాలో, ప్రపంచంలో పరిణామాలు మరో మలుపు తిరుగుతాయి.

గృహనిర్బంధంలో ఉన్నాడు. మిలిటరీ జనరల్ మహమ్మద్ చియానీ అధికారంలోకి వచ్చినట్లు ప్రకటించుకున్నాడు. గతంలో వలస పాలకులుగా ఉన్న ఫ్రాన్స్, దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర ఐరోపా ధనికదేశాల మీద ఇప్పుడు నైగర్‌లో తీవ్ర నిరసన వెల్లువెత్తుతున్నట్లు, దానికి తిరుగుబాటు మిలిటరీ అధికారుల మద్దతు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీన్ని బట్టి నైగర్‌లో పశ్చిమ దేశాల కుట్రలు, ఎత్తుగడలకు వ్యతిరేకంగానే ఈ తిరుగుబాటు జరిగినట్లు కనిపిస్తోంది. రెండు కోట్ల 70 లక్షల మంది జనాభాతో ప్రపంచంలో అతి పేద దేశాల్లో ఒకటిగా ఉన్న నైగర్‌లో సహజ సంపదలకు కొదవ లేదు. వాటిని సమాజపరం చేయని కారణంగానే అక్కడ దరిద్రం తాండవమాడుతోందని చెప్పవచ్చు.

బంగారం, సిలికాన్‌తో పాటు రెండువందల కోట్ల పీపాల ముడి చమురు నిల్వలు ఉన్న నైగర్ మీద సహజంగానే పశ్చిమ దేశాలు కన్నువేశాయి. ప్రపంచంలో యురేనియం ఉత్పత్తి చేసే దేశాల్లో అది ఆరవ స్థానంలో ఉంది. ఐరోపా సమాఖ్య తనకు అవసరమైన యురేనియం అవసరాల్లో నాలుగో వంతు నైగర్ నుంచే తీర్చుకుంటున్నది. ఫ్రాన్స్ రెండు గనుల మీద ఆధిపత్యం కలిగి ఉంది. ఇంత విలువైన వనరులు ఉన్నప్పటికీ ప్రపంచబ్యాంకు 2021 నివేదిక ప్రకారం జనాభాలో కేవలం 18.6శాతం మందికే విద్యుత్ అందుబాటులో ఉంది. ఐరోపా దేశాలలో వెలుగులు నింపే అణు విద్యుత్ రియాక్టర్లకు ఇంధనాన్ని సరఫరా చేసే దేశం చీకటిలో మగ్గటం నిజంగా దారుణం. యురేనియంతో ఒక్క విద్యుత్ మాత్రమే కాదు, అణ్వాయుధాలను కూడా తయారు చేస్తారు. అందుకే



నైగర్‌ను తమ పట్టులో ఉంచుకోవాలంటే తిరుగుబాటు చేసిన మిలిటరీ అధికారులను తప్పించేందుకు మిలిటరీ చర్యకు దిగుతామని పశ్చిమ దేశాలు బెదిరిస్తున్నాయి. తమను వలస చేసుకొని దుర్భరపరిస్థితిలోకి నెట్టిందన్న కోపం ఇప్పటికీ ఫ్రాన్సు మీద నైగర్ పౌరుల్లో ఉంది. తాజా పరిణామాలతో అది మరింతగా పెరిగింది. జనం వీధుల్లో జరుపుతున్న ప్రదర్శనల్లో రష్యా పతాకాలు కూడా దర్శనమిచ్చినట్లు దృశ్యాలు వెల్లడించాయి. నైగర్ పరిసర దేశాల్లో ఐఎస్ తీవ్రవాదుల మీద పోరాటం పేరుతో పశ్చిమ దేశాల మిలిటరీ తిష్టవేసింది. నిజానికి అది ఉగ్రవాదుల మీద పోరుకంటే అక్కడున్న తమ అనుకూల పాలకులకులను కాపాడేందుకే అన్నది స్పష్టం. పశ్చిమ దేశాల కుట్రలకు బలవుతున్న రష్యా ఆఫ్రికా, పశ్చిమాసియా ఇతర ప్రాంతాల్లో రంగంలోకి దిగి అమెరికా కూటమిని వ్యతిరేకిస్తున్న శక్తులకు మిలిటరీ, ఇతరంగా కూడా మద్దతు ఇస్తున్నది. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు, పశ్చిమ దేశాలు విధించే షరతులతో కూడిన రుణాలు, పెట్టుబడులకు భిన్నంగా ఇటీవలి కాలంలో ఆఫ్రికా దేశాలలో పెద్ద ఎత్తున చైనా పెట్టుబడులు పెడుతున్నది. సహజంగానే వాటి పట్ల అక్కడి దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ కారణంగా కూడా నైగర్‌ను తమ అదుపులో ఉంచుకొనేందుకు పశ్చిమ దేశాలు జోక్యానికి సిద్ధపడుతున్నట్లు చెప్పవచ్చు. అదే జరిగితే ఆఫ్రికాలో, ప్రపంచంలో పరిణామాలు మరో మలుపు తిరుగుతాయి.

జీహాదీ గుంపుల హింసాకాండ అదుపులో విఫలం, ఆర్థిక సంక్షోభ నివారణలో నిర్లక్ష్యం, దిగజారుతున్న భద్రతా పరిస్థితి కారణంగానే తాము అధికారాన్ని చేపట్టవలసి వచ్చిందని తిరుగుబాటు నేతల ప్రభుత్వం ప్రకటించింది. ఆఫ్రికాలో రెండవ పెద్ద దేశమైన కాంగో (గతంలో దాన్ని జైరే అని పిలిచారు) బెల్జియం వలస పాలన నుంచి విముక్తి కొరకు పోరు సాగించిన జాతీయోద్యమ నేత పాట్రిస్ లుముంబా 1960లో అధికారానికి వచ్చి తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పశ్చిమ దేశాల దోపిడీ నివారణకు పూనుకోగానే పశ్చిమ దేశాల ఏజెంటుగా మిలిటరీ అధికారి మొబుటు కుట్ర చేసి హతమార్చిన దుర్మార్గం నైగర్‌లో కూడా పునరావృతం కానుందా అని కొందరు ఈ సందర్భంగా సందేహం వెలిబుచ్చటం గమనార్హం. తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు ముప్పు వచ్చినప్పుడు సామ్రాజ్యవాదులు ఎంతకైనా తెగిస్తారన్నది తెలిసిందే. అవసరమైతే మిలిటరీ జోక్యం చేసుకుంటామని ఫ్రాన్స్ హెచ్చరికలో అర్థమిదే. నైగర్ పరిణామాల మంచి చెడ్డలు దాని అంతర్గత అంశం. అక్కడి జనం తేల్చుకుంటారు. ఇతర దేశాలు వేలుపెట్టటం ఏమాత్రం తగని పని.

సైన్స్ పేరుతో మనువాదుల అభూత కల్పనలు



డాక్టర్ దేవరాజు మహారాజు

పురాణాలలో ఉంది అని అంటే జనం లోగడ ప్రతీదీ నమ్మేవారు. ఈ ఆధునిక కాలంలో ట్రెండ్ మారింది. సైన్స్ అని చెపితేనే నమ్ముతున్నారు. అందువల్ల ప్రతి విషయంలో లేని సైన్స్‌ను మనువాదులు బయటికి తీస్తున్నారు. దాన్ని చూపుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. తామేమీ వెనకబడలేదనీ ముందుండి సమాజానికి దిశా నిర్దేశం చేస్తున్నామనుకుంటూ ఆత్మవంచన చేసుకుంటున్నారు. లోగడ పుణ్యం, పాపం, మోక్షం, పునర్జన్మ, స్వర్గం, నరకం వంటి మాటలకు జనం పడిపోయేవారు. మూఢభక్తిలో పడి కొట్టుకుపోయేవారు. ఇప్పుడు తరం మారింది. ఆ మాటలు క్రమంగా అవుట్ డేటెడ్ అయిపొయ్యాయి. ఎక్స్‌పైరీ డేట్ అయిపోయినట్లు ఆ మాటలకు కాలం చెల్లిపోయింది. అందుకే ఇప్పుడు ప్రతి పనికిరాని విషయానికీ సైన్సుతో సంబంధం కలుపు తున్నారు. సుడో సైన్స్‌తో ఊదరగొడుతున్నారు. అసలైతే సైన్స్ అని చెప్పినప్పుడు రుజువులు, నిరూపణలూ కావాలి! పిట్టకథలు చెప్పినట్లు చెపితే కుదరదు.

1. మనువాదులు ప్రచారం చేస్తున్న కొన్ని సూడోసైన్స్ విషయాలు చూద్దాం... దేవాలయాల్లో భక్తులు గంట మోగించి హడావుడిగా అక్కడి నుంచి వెళ్ళిపోతుంటారని, అలా వెళ్ళకూడదని చెపుతున్నారు. గంట కొట్టిన తరువాత ఆ గంట కింద మూడు నిముషాలు నిలబడితే శరీరంలోకి పాజిటివ్ ఎనర్జీ వస్తుందని, మనసు ప్రశాంతంగా ఉంటుందని, అందులో ఎంతో సైన్స్ ఉందని బ్రాహ్మణిజం ప్రచారం చేస్తోంది. ఆలయం పైకప్పు నుండి

సైన్సు పేరును తమ అంధ విశ్వాసాల వ్యాప్తికి వాడుకోవడం దుర్మార్గమైన పని. వివేకమున్న అధికారులు, ప్రభుత్వాధినేతలు ఉంటే... ఇలాంటి వారిని సత్వరమే అరెస్ట్ చేసి జైల్లో పెట్టేవారు. కానీ, ఈ దేశంలో అలాంటి పని జరగదు. ఎందుకంటే ప్రభుత్వాలే గుడ్డి నమ్మకాల్లో కళ్ళు మూసుకుని ఉన్నాయి కాబట్టి! గుళ్ళు గోపురాల కట్టడాలకు ప్రజాధనం వృధా చేస్తుంటాయి కాబట్టి! కనిపించే ప్రజల అవసరాల కంటే, వీరికి కనపడని దేవుడికి కట్టడాలు కట్టడం కావాలి కాబట్టి! శతాబ్దాలుగా యజ్ఞయాగాల పేరుతో గోవుల్ని బలి ఇచ్చిన విషయం చెప్పకోరెందుకూ? తమ పూర్వీకులు చేసిన తప్పిదాల గూర్చి విచారించరెందుకూ?

ఈ గంటల్ని వేలాడదీసి, కొంత ఎత్తులో వాటిని బిగిస్తారు. ఎందుకంటే గంట కొట్టినప్పుడు వెలువడే ప్రకంపనలు, గంట కొట్టిన వారి శరీరంలోకి ప్రవేశించాలన్నది వారి ఉద్దేశమట! గంటలు మామూలు ఇత్తడితో కాకుండా, ఇతర లోహాలు కూడా కలిపి, ఒక లోహ మిశ్రమంతో వాటిని తయారు చేస్తారు. ఈ గంటలు తయారు చేసేవారిని 'ఘంటాసాజ్' అని పిలుస్తారు. గంట కొట్టిన తర్వాత అది రెండు నిముషాల యాభై అయిదు సెకండ్లపాటు ప్రకంపనల్ని విడుదల చేయాలంటే - అలా చేసే విధంగా ఈ గంటల కార్మికులు లోహాల నిష్పత్తిని ఏర్పాటు చేసుకుంటారని, అందుకు కొంత సాంకేతిక పరిజ్ఞానం అవసరమనీ చెపుతారు. ఇవన్నీ నిజమే కానీ... ఆ ప్రకంపనలు ఆగిపోయే వరకు ఆ గంట కిందే నిలబడితే వెలువడే ఎనర్జీకి కొలమానం లేదు. వెలువడుతుందన్న దానికి రుజువు లేదు. ఆ పాజిటివ్ ఎనర్జీ శరీరానికి ఏవిధంగా ఉపయోగపడుతుందీ అన్న దానికీ నిరూపణ లేదు. గుడులకు భక్తులు తగ్గిపోతున్నారనీ, ఆ వచ్చిన కొందరు గుళ్ళలోంచి త్వరత్వరగా వెళ్ళిపోతున్నారని బ్రాహ్మణవాదులకు భయం పట్టుకున్నట్టుగా ఉంది. అంతే! అలాంటి ప్రకంపనాల ప్రభావం శరీరం మీద ఎలా ఉంది? మానసికంగా కానీ, ఆరోగ్యపరంగా కానీ ఎలాంటి మేలు జరుగుతుంది- అనేది ప్రాయోగికంగా చూపాలి. చూపలేకపోతే అది ఉట్టి గ్యాసే...

2. అలాంటిదే ఆరా గురించి ఓ కథ అల్లి ప్రచారం చేస్తున్నారు. 'ఆరా' అంటే మనిషి తల చుట్టూ ఉంటుందని భావించే కాంతి పుంజం - తేజస్సు. చిత్రాలలో హిందూ దేవతల తలల చుట్టూ గుండ్రంగా కాంతి పుంజం - వెలుగు ఉన్నట్టు చిత్రకారులు చిత్రిస్తారు. అదే ఆరా. అలాంటి ఆరా మనుషులకు కూడా ఉంటుందని మైసూరు దత్తపీఠం దత్త విజయానంద తీర్థస్వామీజీ ఒక వీడియోలో సందేశం ఇచ్చారు. విదేశీయులతో కలిసి ఓ ఇరవై మందిని తీసుకుని ఆయన గోశాల దగ్గరికి వెళ్ళారట. వీరితో పాటు ఒక డాక్టర్ను ఒక సైంటిస్టును కూడా తీసుకుని వెళ్ళారట. వీళ్ళు ఆరాను కొలిచే పరికరాలు కూడా తీసుకుని వెళ్ళారట. విషయమేమంటే మొదట పరీక్షించినప్పుడు ఆరా లేని వాళ్ళకు, గోప్రదక్షిణ చేసి రాగానే ఆరా పెరిగిందట. మొదట మూడు అడుగులు లేని ఆరా, గో ప్రదక్షిణ తర్వాత నూరు, నూటాయాభై అడుగుల వరకు పెరిగిందట. అది రికార్డు అయ్యిందని స్వాములు సెలవిచ్చారు. దేశీయ గోవుల ప్రదక్షిణ హిందూ ధర్మానికి అవసరం అని ఆయన చెప్పారు. గోపూజ, గో సన్నిధి, గో ప్రదక్షిణ, గో సంరక్షణను ప్రమోట్ చేయడం కోసం ఆస్వాములు అల్లిన కట్టుకథ అని తెలుస్తూనే ఉంది. సరే, నిజమే కాబోలని ఒప్పుకుందాం- అయితే ఆ ఆరావల్ల కలిగిన లాభమేమిటీ? ఆ ఆరా ఉన్న మనిషికి లాభమా? చుట్టూ ఉన్నవారికి లాభమా? లేక సమాజానికీ లాభమా? పాపం స్వాములు చెప్పలేకపోయారు.

ఆధ్యాత్మికత, అనుష్టానం వంటి బ్రాహ్మణిజానికి సంబంధించిన గాలి కబుర్లు చెప్పి జనాన్ని మోసం చేయడం తప్ప, వీరు, వీరి ఆరా, వీరి గోప్రదిక్షణ వాస్తవంగా దేనికి ఉపయోగమో రుజువు చేయాలి. ఇందులో డాక్టరు, సైంటిస్టుల ప్రసక్తి తెచ్చారు. ఎందుకంటే సైన్సు - సాంకేతిక పరికరాలూ అంటేనే జనం నమ్ముతారు గనక! ఊరికే చెప్పడం వల్ల లాభం లేదు. ఆ వీడియోలోనే ఆరాను ఎలా కొలిచారో కూడా చూపించాల్సింది. ఆ ఆరా ఎవరికి ఏ విధంగా ఉపయోగపడిందో కూడా ప్రత్యక్షంగా జనానికి చూపించాల్సింది కదా? ఇలా సైన్సు పేరును తమ అంధ విశ్వాసాల వ్యాప్తికి వాడుకోవడం దుర్మార్గమైన పని. వివేకమున్న అధికారులు, ప్రభుత్వాధినేతలు ఉంటే... ఇలాంటి వారిని సత్వరమే అరెస్ట్ చేసి జైల్లో పెట్టేవారు. కానీ, ఈ దేశంలో అలాంటి పని జరగదు. ఎందుకంటే ప్రభుత్వాలే గుడ్డి నమ్మకాల్లో కళ్ళు మూసుకుని ఉన్నాయి కాబట్టి! గుళ్ళు గోపురాల కట్టడాలకు ప్రజాధనం వృధా చేస్తుంటాయి కాబట్టి! కనిపించే ప్రజల అవసరాల కంటే, వీరికి కనపడని దేవుడికి కట్టడాలు కట్టడం కావాలి కాబట్టి! శతాబ్దాలుగా యజ్ఞయాగాల పేరుతో గోవుల్ని బలి ఇచ్చిన విషయం చెప్పకోరెందుకూ? తమ పూర్వీకులు చేసిన తప్పిదాల గూర్చి విచారించరెందుకూ? మనో భావాలు దెబ్బతిన్నాయని గగ్గోలు పెట్టే మూర్ఖులంతా తమ మనోభావాలు తక్షణం మార్చుకోవాలి. ఎందుకంటే వాస్తవాలు, నిజాలు ఎప్పుడూ అలాగే ఉంటాయి.

3. ఒక పరిశోధనా సంస్థ బయట కొందరు బ్రాహ్మణార్యులు తచ్చాడుతూ కనిపించారు. గేటు దగ్గర సెక్యూరిటీ వాళ్ళకు మాయమాటలు చెప్పి - లోపలికి వెళ్ళి వరండాలో కూర్చున్నారు. వాళ్ళను గమనించిన ఓ పరిశోధకుడు 'పాపం! ఏమిటో వీరి బాధ' అనుకుని మాట్లాడించాడు. వారి సంభాషణ ఇలా ఉంది...

'ఏమిటండీ! మీరు ఇక్కడిక్కడే తిరుగుతున్నారు. మీరు ఎవరిని కలవాలి?' అని అడిగాడు.

"అబ్బే ఏం లేదండి. లోపల మనవాళ్ళు పరిశోధనలు చేస్తున్నారు కదండీ! వారేదైనా విషయం కనిపెట్టి ప్రకటించగానే - మేం వెళ్ళి మన పురాణాల్ని తిరగేస్తామండీ అంతే!" కొంచెం ఎబ్బెట్టుగా అన్నాడు. 'అంతేనా? అంతకన్నా మీరు ఎక్కువే చేస్తారు! ఎన్నిసార్లు చూడలేదూ? ఇప్పుడిక్కడ మేం కనిపెట్టింది చెపితే - అది తీసుకుని మీరు బయటికి వెళతారు. ఫలానా అంశం మా పూర్వీకులు మా పురాణాలలో ఎప్పుడో రాసిపెట్టారు అని టముకు వేస్తారు.'

"అంటే మరేనండీ! మన జాతి ఔన్నత్యం పూర్వకాలం నుండి ఎలా ఉందో - అది చెపుతామన్నమాట!"

'చెపుతారు. బాగానే ఉంది గానీ, మేం వైజ్ఞానికంగా కనుగొని చెప్పిన దానికీ, మీరు ఉత్తుత్తిగా పుట్టించి చెప్పిన దానికి పొంతన ఉండదు. మీరు చెప్పేదానికి సరైన



వివరణలు, రుజువులూ ఉండవు. ఇంకా ఎందుకు వృధా ప్రయాస?

"వృధా ప్రయాస ఎలా అవుతుందండీ? మమ్మల్ని నమ్మేవాళ్ళు కూడా దేశవ్యాప్తంగా ఉన్నారు. మీరు చెప్పేది అర్థం చేసుకోవాలంటే ఆ విషయంలో కొంత పరిజ్ఞానం ఉండాలి. మేం చెప్పేది నమ్మాలంటే ఏదీ అవసరం లేదు. చెప్పింది చెప్పినట్టు గుడ్డిగా నమ్మితే చాలు. అయినా బాగోగులు ఆలోచించి చెప్పడానికి మేం ఉన్నాం గదండీ? సామాన్యులు ఎందుకండీ ఆలోచించడం?"

'చాలు.. చాలు... దేశానికి మీరు చేసిన నష్టం చాలా ఉంది. ఇక ఆపండి... ఒళ్ళు అలిసిపోకుండా, కూచుని తింటూ పిచ్చి మాటలు బాగానే చెపుతారు. ఇక అయిపోయింది - మీపని. మీరేం చెప్పినా ఏ పురాణం ప్రసక్తి తెచ్చినా జనం ఎవరూ నమ్మరు. రుజువులు, సాక్ష్యాలు చూపితేనే నమ్ముతారు. మా పరిశోధనకు అన్ని ఆధారాలు, రుజువులూ ఉన్నాయి కాబట్టి, ప్రజలు నమ్ముతున్నారు. వారికి మా మీద విశ్వాసం ఉంది. మూఢ విశ్వాసాలు వ్యాప్తి చేసే మీ మీదేలేదు. మేం ఏం కనిపెడతామో కనుక్కుని, దాన్ని మీ

మనువాద బ్రాహ్మనిజ కాషాయ మూకలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అదేమిటంటే... అంతరిక్ష నౌక చంద్రుడి మీదికి చేరినట్టూ, అక్కడి నుండి అది కొన్ని ఫొటోలు పంపినట్టు (మార్ఫింగ్ చేసిన) ఆ ఫొటోలో కొద్ది దూరంలో ఒక హిందూ దేవాలయం కనిపించినట్టూ పోస్టులు సృష్టించారు. "చంద్రుడి పై హిందువుల గుడి - చంద్రయాన్-3 నుండి విడుదలైన ఫొటో" అని దానికి హెడ్డింగ్ కూడా! ఆ పోస్ట్ కింద జైశ్రీరామ్ అనీ, ఇది హిందువుల పవర్ అని కొందరు కామెంట్లు కూడా రాశారు. హిందువులే కాదు, దేశమే తలదించు కునేంత ఫేక్ ఫొటోల ప్రదర్శన అవసరమా? వీళ్ళు ఈ సమాజాన్ని ఎటు తీసుకుపోతున్నారోనని భయంగా ఉంది.

ఖాతాలో అక్రమంగా వేసుకోవాలని 'గోరికాడి నక్కల్లాగ' మీరు ఎదురు చూస్తున్నారు. వెళ్ళండి బయటికి - పొరపాటున కూడా మిమ్మల్ని లోపలికి రానివ్వొద్దని మా సెక్యూరిటీ డిపార్టుమెంటు వారికి గట్టిగా చెపుతాను.

"అయ్యా! అంత పని చేయకండయ్యా - మా నోటికాడ బుక్క - అయ్యా దాన్ని లేకుండా చేయకండయ్యా"

'స్వంత బుర్రలేదు. స్వంత ఆలోచన లేదు. అన్నీ ఇతరుల నుండి కాపీకొట్టి గొప్పలు చెప్పుకోవడమే కదా మీరు చేసే పనీ? పదండి... పదండి... మళ్ళీ మా గేట్లోకి కూడా రాకండి! జనం ఆలోచిస్తున్నారు. ఇప్పుడు మీ సొళ్ళు కబుర్లు పిచ్చివాగుడూ ఎవరు వింటారూ? వినిపిస్తోందా? పదండి! మళ్ళీ రాకండి!! చెపుతున్నది మీకే - మీ అబద్ధాల ఫ్యాక్టరీ ఇక బంద్!

4. సైన్స్ చుట్టూ, సైన్స్ పరిశోధనా సంస్థల చుట్టూ తిరిగిన ఒక విష ప్రచారం ఇలా ఉంది. శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 కార్యక్రమం 14 జులై 2023నాడు 2.35 నిమిషాలకు సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి దిగ్విజయంగా ప్రయోగించబడింది. అది 23 ఆగస్టు 2023న అంటే 40 రోజుల తర్వాత చంద్రుడి మీదికి చేరుతుందని అంచనా. ఇది వాస్తవం! కానీ, దీని ఆధారంగా వారం రోజులకే అంటే 20 జులైనాటికే చంద్రయాన్‌పై మనువాద బ్రాహ్మనిజ కాషాయ మూకలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అదేమిటంటే... అంతరిక్ష నౌక చంద్రుడి మీదికి చేరినట్టూ, అక్కడి నుండి అది కొన్ని ఫొటోలు పంపినట్టు (మార్ఫింగ్ చేసిన) ఆ ఫొటోలో కొద్ది దూరంలో ఒక హిందూ దేవాలయం కనిపించినట్టూ పోస్టులు సృష్టించారు. "చంద్రుడి పై హిందువుల గుడి - చంద్రయాన్-3 నుండి విడుదలైన ఫొటో" అని దానికి హెడ్డింగ్ కూడా! ఆ పోస్ట్ కింద జైశ్రీరామ్ అనీ, ఇది హిందువుల పవర్ అని కొందరు కామెంట్లు కూడా రాశారు. హిందువులే కాదు, దేశమే తలదించు కునేంత ఫేక్ ఫొటోల ప్రదర్శన అవసరమా? వీళ్ళు ఈ సమాజాన్ని ఎటు తీసుకుపోతున్నారోనని భయంగా ఉంది. ముఖ్యంగా యువతీ యువకులు ఇలాంటి అసత్యాల్ని గుర్తుపట్టి జాగ్రత్తగా ఉండటంతో పాటు, ఎండగడుతూ ఉండటం అవసరం!

వ్యాసకర్త: సుప్రసిద్ధ సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్.



ప్రపంచ ప్రగతికి నైపుణ్య యువతే ఇంధనం..!

నేటి బాలలే రేపటి పౌరులు. నేటి నైపుణ్య యువతే రేపటి ప్రపంచ సుస్థిరాభివృద్ధి వెలుగులు. సృజన, విలక్షణ ఆలోచనలతో కూడిన యువశక్తితో డిజిటల్ యుగపు మానవాళి కృత్రిమ మేధ ఇంధనంగా మరో ప్రపంచాన్ని చూడనున్నది. ప్రస్తుతం నెలకొన్న పేదరికం, ఆర్థిక, సామాజిక అసమానతలు, నిరక్షరాస్యత, జనాభా విస్ఫోటనం, ప్రజారోగ్య సంక్షోభం, ప్రపంచ అశాంతి లాంటి తీవ్ర సమస్యలతో సతమతమవుతున్న ఆధునిక ప్రపంచాన్ని నేటి యువతీయువకులు శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను రెక్కలుగా చేసుకొని, సన్మార్గంలో వాయువేగంతో దూసుకుపోతూ సమాజానికి నవ్య ఊపిరులు ఊదడానికి సన్నద్ధం కావాలని ఐరాస భావిస్తున్నది. యువతలో కర్తవ్యాన్ని జాగృతపరిచి, బాధ్యతలను అవగాహన పరిచి, రేపటి సుఖమయ జీవితాలకు గొడుగులు పట్టి, ప్రపంచ మానవాళికి కొత్త దారులు చూపుతూ సారథ్యం వహించేలా తయారు చేయడానికి ఐరాస సర్వసభ్య సమావేశం నిర్ణయిచింది. 1999లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట ఆగస్టు 12 రోజున "అంతర్జాతీయ యువజన దినోత్సవం (ఇంటర్నేషనల్ యూత్ డే)" ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.


ప్రపంచం నేడు పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రతికూల వాతావరణాలు, అకారణ ఆధిపత్యం కోసం భీకర యుద్ధాలు, విపత్తులు, కాలుష్య భూతాలు లాంటి భయానక భవిష్యత్తు హెచ్చరికల నడుమ రేపటి ఆరోగ్య ధరణికి గొడుగులు పట్టడం నేడు తక్షణావసరంగా మారిందని యువత గమనించాలి. పర్యావరణహిత సుస్థిరాభివృద్ధి మార్గంలో నడవవలసిన సమయం ఆసన్నమైందని గమనించిన ఐరాస నేడు గ్రీన్ డెవలప్‌మెంట్ మంత్రం జపిస్తున్నది. ఈ నేపథ్యంలో అంతర్జాత యువజన దినం - 2023 నినాదంగా "సుస్థిరాభివృద్ధి సాధనలో హరిత నైపుణ్యాల యువత (గ్రీన్ స్కిల్స్ ఫర్ యూత్ : టువర్డ్స్ ఏ సస్టేనబుల్ వరల్డ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ శాంతి స్థాపనలో యువశాంతి కిషోరాలుగా మారి ఉగ్రవాదం, తీవ్రవాదం, యుద్ధ వాతావరణాలను అర్థం చేసుకుంటూ భూమాత చుట్టూ శాంతి కపోతాలు స్వేచ్ఛగా ఎగిరేలా వాతావరణం కల్పించేలా యువత కార్యోన్ముఖులు కావాలని ఐరాస భావిస్తున్నది.

ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 24ఏండ్ల వయసున్న వ్యక్తులను యువతీ యువకులుగా యునెస్కో నిర్వచించింది. ప్రపంచ జనాభాలో 16-17శాతం, అనగా దాదాపు 1.4 బిలియన్ల యువ జనాభా ఉన్నది. అంతర్జాల విప్లవంతో సమసిపోయిన దేశ, ఖండ, ప్రాంత సరిహద్దులతో యువత ప్రపంచాన్ని చుట్టేస్తూ సుస్థిరాభివృద్ధిలో సింహభాగం తీసుకుంటున్నది. ఆధునిక యువతలో అవసర నైపుణ్యాలను పెంచుతూ, విలువలు కలిగిన అంతర్జాతీయ స్థాయి విద్యను బోధిస్తూ, సమన్వయ భావనను జాగృత పరుస్తూ, మానవాళి సమస్యల పరిష్కారాల దిశగా ఆలోచనలు చేస్తూ, పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో పాలుపంచుకుంటూ, విజేతను ప్రోత్సహిస్తూ, సృజనకు పునాదులు వేస్తూ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తూ, ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పరిపూర్ణ పౌరులుగా తయారు చేయడానికి ప్రపంచ దేశాలు ప్రాధాన్యం ఇవ్వాలి. హరిత అభివృద్ధికి సంబంధించిన పరిజ్ఞానం, అంతర్జాతీయ స్థాయిలో మానవీయ విలువల వికాసం, బాధ్యతల పట్ల అంకితభావం, సమాజం పట్ల సదాలోచనలు ప్రస్తుత యువతలో జనించేలా విద్యా బోధనలు కొనసాగాలి. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్', 'స్కిల్స్ ఫర్ గ్రీన్ జాబ్స్' లాంటి నూతన భావనల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించాలి. వ్యక్తిత్వ వికాసం, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను అందించడం, ఉన్నత విద్యలో నిష్ణాతులుగా మార్చడం నేటి విద్యాసంస్థల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. పర్యావరణ పరిరక్షణకు తరగని ఇంధనాల వినియోగం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ, జీరో కార్బన్ ఉద్గార స్థాయికి చేరడానికి ముమ్మర ప్రయత్నాలను చేయడం నేటి యువత కర్తవ్యంగా తీసుకోవాలి.

పునరుత్పాదక శక్తి వనరులను అభివృద్ధి చేయడానికి కావాల్సిన విజ్ఞానం, సామర్థ్యం, దృక్పథం, గ్రీన్ విలువలు కలిగిన యువతను సన్నద్ధం చేయడం తక్షణమే జరగాలి. కార్చిచ్చులు, కరువులు, వడగాలులు, తీవ్ర అకాల వర్ష వరదలు, వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి తగ్గడం లాంటి సమస్యలను అధిగమించడానికి ప్రతి 10మంది ప్రపంచ యువతలో ఏడుగురు హరిత అభివృద్ధి దిశగా ప్రయాణించడం జరగాలి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంబంధ అవకాశాలను అర్థం చేసుకుంటూ యువత జాగ్రత్తగా అడుగులు వేయాలి. 2030 నాటికి వాతావరణ మార్పుల కారణంగా 40శాతం ఉద్యోగ ఉపాధులు కోల్పోయే ప్రమాదం ఉందని, గ్రీన్ స్కిల్స్ విభాగంలో 8.4మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడతాయని తెలుసుకోవాలి. గ్రీన్‌జాబ్స్ పెరిగితే ఇతర అనుబంధ రంగాల్లో కూడా ఉద్యోగాలు పెరగడం జరుగుతుందని నమ్మాలి. నేడు గ్రీన్ స్కిల్స్ డిమాండ్ కన్న సప్లై తక్కువగా ఉన్నది. దాదాపు 60శాతం యువత గ్రీన్ ఎకానమీకి కావలసిన నైపుణ్యాలకు దూరంగా ఉన్నారు. గతేడాది యువతలో గ్రీన్ టాలెంట్ 12శాతం పెరగడం గమనించారు. దాదాపు 67శాతం యువతలో డిజిటల్ నైపుణ్యాల స్థాయి తక్కువ ఉన్నాయని, 2015-21 మధ్య 66శాతం గ్రీన్ జాబ్స్ పెరిగాయని, 19 మిలియన్ల గ్రీన్ ఉద్యోగుల్లో 6మిలియన్లను మాత్రమే మహిళలు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేడు గ్రీన్ ఎనర్జీని సమర్థవంతంగా బోధించే విశ్వవిద్యాలయాలు లేకపోవడం విచారకరమని, హరిత విజ్ఞానంతో సాధించే అభివృద్ధి మాత్రమే ఆమోదయోగ్యమైనదిగా గుర్తించబడే రోజులు సమీప భవిష్యత్తులో రానున్నాయని తెలుస్తున్నది.

(12 ఆగస్టు 'అంతర్జాతీయ యువజన దినోత్సవం')

- బీఎంఆర్, 9949700037



నిస్సిగ్గు!

ఏడున్నర దశాబ్దాలుగా
జగమంతా గర్వపడేలా
జాతి గుండె ఉప్పొంగేలా
త్రివర్ణపతాకం రెప రెపలాడుతూనే ఉంది!

నిత్యం జెండా ఎగురేసిన మూలస్థంభం
ఎక్కడో ఒక చోట నగ్నంగా ఊరేగుతూ
లోయల్లో ఆదివాసి గూడాలల్లో
పట్ట పగలు కాలి బూడిదై పోతున్నది!

నిప్పు రాజేసిన వాడే
వస్త్రాపహరణం చేసిన వాడే
తనకేమీ పట్టనట్లు కళ్ళు మూసుకుని
మనల్ని సిగ్గు పడమంటున్నడు!

తీరని పదవీ దాహం
జాతికి ప్రాణ సంకటం కావడం
సువిశాల ప్రజాస్వామ్య దేశంలో
చర్చించుకో వీలు లేని విషాదం!

ఇది కౌరవ సభ కాదు
వైవిధ్యమే పునాదైన దేశంలో
విద్వేషాలకు తావుండదు
సహిష్ణుతే సమోజ్వల భవితకు పునాది!


దేశభక్తి నినాదప్రాయం కారాదు
విధానాల్లో వేయి ఆలోచనలై వర్థిల్లాలి!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261

తదుపరి లక్ష్యం జ్ఞానవాపి మసీదు!

ఆలయం-మసీదు విషయంలో కొత్త ఫ్రంట్ ఏర్పడుతోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పరోక్షంగా ప్రకటించారు. ఈసారి వివాదం జ్ఞానవాపి మసీదు, వారణాసిలోని విశ్వనాథ్ ఆలయం మధ్యన నెలకొంది. జ్ఞానవాపి మసీదు పూర్వం ఆలయమని నిర్ధారించడానికి మసీదు ఆవరణలో తగిన రుజువులు కూడా ఉన్నాయని ఆదిత్యనాథ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అందువల్ల ముస్లిం కమ్యూనిటీ ముందుకు వచ్చి గతంలో చారిత్రక తప్పిదం జరిగిందని, దీనికి పరిష్కారం కావాలని తాము కోరుకుంటున్నామని చెప్పాలని అన్నారు. జ్ఞానవాపి మసీదు ఆవరణలో హిందువుల పూర్వాపరాలను నిర్ధారించడానికి చట్టబద్ధత పెరుగుతున్న నేపథ్యంలో ఆదిత్యనాథ్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. వారణాసి జిల్లా కోర్టు ఆదేశాల మేరకు, జ్ఞానవాపి మసీదు ఆవరణలో సర్వే నిర్వహించేందుకు భారత పురావస్తు విభాగాన్ని అనుమతిస్తూ ఆగస్టు 3న అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. జిల్లా కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా మసీదు కమిటీ చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. 2019లో అయోధ్య వివాదంలో సుప్రీం కోర్టు తీర్పు వెలువడినప్పటి నుండి, జ్ఞానవాపి మసీదు ఆవరణలోని హిందూ విగ్రహాల వద్ద ప్రార్థనలు చేసుకునేందుకు హిందువులకు హక్కును నొక్కిచెబుతూ వారణాసి కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అంతేగాక మసీదులోని కొలనులో ఉన్న ఫౌంటెన్‌కు కార్బన్‌డేటింగ్ నిర్ధారించేందుకు, వీడియోగ్రాఫ్ సర్వేలు నిర్వహించేందుకు అనుమతించాలని కోరుతూ వచ్చారు. ముస్లింలు ప్రార్థనలు చేయడానికి ముందు ఈ కొలనులో కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకుంటారు.

'ఆరాధనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం-1991' ఉన్నప్పటికీ న్యాయపరమైన ప్రక్రియలన్నీ జరుగుతూనే ఉన్నాయి. పార్లమెంట్ రూపొందించిన ఈ చట్టం 1947 ఆగస్టు 15 నాటికి ఉన్న ఆరాధనా స్థలాలు (ఆలయాలు, మసీదులు, చర్చిలను భిన్న మతానికి చెందిన ఆరాధనా స్థలాలుగా) మార్చడాన్ని నిషేధిస్తోంది. అంటే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరాధనా స్థలాలకు సంబంధించి యథాతథ స్థితికి ఈ చట్టం హామీ కల్పిస్తోందని అర్థం. చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత అటువంటి మార్పిడికి



సంబంధించి కోర్టు కార్యకలాపాలు తగ్గుతాయి. అయితే అయోధ్య వివాదం, అందుకు సంబంధించి సాగిన కోర్టు కార్యకలాపాలు దీనికి ఏకైక మినహాయింపుగా ఉంది. రామజన్మభూమి ఆలయం పేరుతో చేపట్టిన ఉద్యమం మాదిరిగా... ఆరాధనా స్థలాలను మార్చేందుకు ఎలాంటి ఆందోళనలు, మతోన్మాద కార్యకలాపాలు జరగవని... పి.వి.నరసింహారావు ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన ఈ చట్టం హామీ కల్పించింది. రామజన్మభూమి ఆలయ ఉద్యమం దేశంలో పెద్ద ఎత్తున హింసకు దారి తీసింది. అయోధ్య వివాదంలో తన తీర్పును వెలువరిస్తూ సుప్రీం కోర్టు, 1991 నాటి చట్టాన్ని లౌకిక దేశంగా అంతర్గత బాధ్యతలకు సంబంధించిన చట్టంగా సమర్థించింది. "వర్తమానాన్ని, భవిష్యత్తును అణచివేసేందుకు సాధనాలుగా చరిత్రను, అందులోని తప్పులను ఉపయోగించ రాదని పార్లమెంట్ ఎలాంటి సందేహం లేకుండా స్పష్టంగా పేర్కొంది" అని కూడా సుప్రీం కోర్టు తెలిపింది. 2019లోనే సుప్రీంకోర్టు ఆరాధనా స్థలాల చట్టం-1991ని ఇంత గట్టిగా ధృవీకరించినప్పటికీ, తదనంతర కాలంలో వారణాసి కోర్టుల్లో జ్ఞానవాపి మసీదు ఆవరణపై తలెత్తిన వ్యాజ్యానికి స్వస్తి పలికేందుకు కోర్టు నిర్ణయాత్మకంగా ఎందుకు జోక్యం చేసుకోవడం లేదనేది ప్రశ్నార్థకంగా ఉంది.

వారణాసి సివిల్ జడ్జి ఆదేశించిన విధంగా మసీదు ఆవరణ సర్వే, వీడియోగ్రఫీపై స్టే విధించాలని కోరుతూ మసీదు కమిటీ 2022 మేలో సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పుడే ఉన్నత న్యాయస్థానానికి ఒక అవకాశం లభించింది. ఆరాధనా స్థలాల చట్టం ప్రాతిపదికన కోర్టు, ఈ జ్యుడీషియల్ కార్యకలాపా లకు ముగింపు పలికి ఉండాల్సింది. కాని దానికి బదులుగా (ఐదుగురు మహిళలు వేసిన పిటిషన్ విచారణకు అర్హమైనదని పేర్కొనడాన్ని సవాలు చేస్తూ) మసీదు కమిటీ వేసిన పిటిషన్‌ను వారణాసి జిల్లా న్యాయమూర్తికి బదిలీ చేసింది. ఆయన సీనియర్ న్యాయమూర్తి అయినందున ఈ పిటిషన్ విచారణకు అర్హుడనే ప్రాతిపదికన ఈ బదిలీ జరిగింది. ఎఎస్ఐ సర్వేకు సంబంధించి మసీదు కమిటీ తిరిగి జులైలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అప్పుడైనా అన్ని జ్యుడీషియల్ కార్యకలాపాలకు ముగింపు పలికి ఉండాల్సింది. అప్పటి నుండి, ఈ కేసులో మరిన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. జ్ఞానవాపి మసీదును తొలగించి, అక్కడ ఆలయాన్ని నిర్మించాలని కోరుతూ కూడా ఒక పిటిషన్ దాఖలైంది. ఇదంతా కూడా ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరుగుతోందన్నది ఇక్కడ గమనించాల్సిన అంశం.

జ్యుడీషియల్ విభాగం ఉన్నత స్థాయిలో ప్రదర్శించిన ఈ పిరికితనం జ్ఞానవాపి మసీదు స్వభావాన్ని ప్రశ్నిస్తూ దిగువ కోర్టుల్లో అనేక చర్యలు తీసుకోవడానికి దారితీసింది. వీడియోగ్రఫీ సర్వే ద్వారా ఇప్పుడు ఎఎస్ఐ సర్వే ద్వారా వాస్తవాన్ని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించేందుకు కారణమైంది. ఈ క్రమంలో, మసీదు ఆవరణలో ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించాలంటూ మహిళలు వేసిన పిటిషన్ విచారణకు అర్హమైనదని జిల్లా కోర్టు సమర్థించింది. మసీదు ఆవరణలోని కొలనులో గల ఫౌంటెన్ రూపంలో శివలింగం ఉందని వీడియోగ్రఫీ సర్వే వెల్లడించింది. ఇక తాజా తీర్పులో అలహాబాద్ హైకోర్టు మసీదు ఆవరణను ఎఎస్ఐ సర్వే చేయడానికి అనుమతించింది. ఈద్గా-కృష్ణ జన్మభూమి వివాదానికి సంబంధించి మధుర కోర్టుల్లో ఇదే తరహాలో న్యాయ క్రమం నడుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో దిగువ న్యాయ వ్యవస్థ సహకరిస్తున్నట్లు కనిపిస్తున్నందున తమ ప్రయోజనాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చట్టబద్ధతను ఉపయోగించు కోవాలన్నది హిందూత్వ శక్తుల వ్యూహంగా కనిపిస్తోంది. న్యాయపరమైన అనుకూలతను సాధించిన తర్వాత, న్యాయ విరుద్ధమైన పద్ధతుల ద్వారా వాస్తవ పరిస్థితులను మార్చే ప్రయత్నాలు జరగవచ్చు. మొగ్గ దశలో ఉండగానే ఈ దుశ్చర్య ను తుంచివేయడం, అయోధ్య తీర్పు సమయంలో విస్పష్టంగా తేల్చి చెప్పిన 1991 చట్టాన్ని వర్తింపచేయడం సుప్రీం కోర్టు చేయాల్సిన పని.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

రాజీనామాలు చేస్తాం...

కాళేశ్వరానికి ఒక్క పైసా ఇచ్చినట్టు నిరూపిస్తే...

- బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబేపై బీఆర్ఎస్ ఎంపీల సభా హక్కుల ఉల్లంఘన నోటీసు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా ఇచ్చినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తామని బీఆర్ఎస్ ఎంపీలు స్పష్టం చేశారు. కాళేశ్వరానికి రూ.86 వేల కోట్లు ఇచ్చామని పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే తప్పుడు ప్రకటన చేశారని విమర్శించారు. గురువారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎంపీలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కాళేశ్వరానికి కోట్లు కాదు, ఒక్క రూపాయి, కనీసం ఒక్క పైసా ఇచ్చినట్టు నిరూపించినా తామంతా తమ పదవులకు రాజీనామా చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు మాట్లాడుతూ ప్రపంచంలోని పెద్ద ప్రాజెక్టు కాళేశ్వరానికి రూపాయి సహాయం చేయని కేంద్ర ప్రభుత్వం తామే నిధులు ఇచ్చామని అబద్దాలు చెబుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం చర్చలో రాష్ట్ర విభజన చట్టంలోని హామీలు అమలు చేయకపోవడం, వైద్య కళాశాలలు, నవోదయ, విద్యాలయాల మంజూరు విషయంలో మొండిచేయి చూపడాన్ని దేశం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షను, కక్షసాధింపును వివరిస్తుంటే స్పీకర్ తన మైక్ కట్ చేసి పాయింట్ అఫ్ ఆర్డర్ కింద నిషికాంత్ దూబేకు అవకాశం ఇచ్చారన్నారు. దూబే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.86 వేల కోట్లు ఇచ్చామని పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. సభను తప్పుదోవ పట్టించినందున ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చామని తెలిపారు. రూపాయి నిధులు ఇవ్వకపోగా తామే కట్టి ఇచ్చామన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు డీపీఆర్ ప్రకారం రూ. 80 వేల కోట్లు ఖర్చు చేస్తే, రూ.86 వేల కోట్లు ఇచ్చామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తామెన్నిసార్లు అడిగినా కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష ఉపనేత కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలు తీసుకుందని, కేంద్రానికి చిత్తశుద్ధి, దమ్ము ఉంటే ఆ రుణాలు మాఫీ చేయాలని కోరారు. అలా చేస్తే తామే ప్రధాని మోడీకి సన్మానం చేస్తామన్నారు. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లిక్కర్, నిక్కర్ అంటూ పిచ్చి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి రాజకీయంగా పోరాడాలే తప్ప దూషణలు చేయడం తగదన్నారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశానికి ఏం చేసిందో చెప్పలేక చెబుతూ సభను పక్కదోవ పట్టిస్తోందన్నారు. కేసీఆర్ నిజామాబాద్‌లో పోటీ చేయాలని ధర్మపురి అరవింద్ అంటున్నారని, ఆయనపై పోటీకి కేసీఆర్ అవసరం లేదని, తాము నిలబెట్టే వాళ్లపై అరవింద్ గెలిస్తే చాలన్నారు. రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదన్నారు. సమావేశంలో ఎంపీలు మన్నె శ్రీనివాసరెడ్డి, వెంకటేష్ నేత, పి. రాములు, ఎం. కవిత, బిబి పాటిల్, పసునూరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంకల్పానికి నిదర్శనం : మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు రావడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనుమతులు రావడానికి సీఎం కేసీఆర్ సంకల్ప బలమే కారణమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రమైనా, నేడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమైనా... సీఎం సంకల్ప బలానికి తార్కాణమని పేర్కొన్నారు.

వరద సహాయ చర్యల్లో సమర్థవంతంగా సేవలు

- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి గవర్నర్ అభినందనలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వరద సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను గవర్నర్ డాక్టర్ తమిళిసై అభినందించారు. ఆమె ఆదేశాల మేరకు వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు, ఆరోగ్య పరిశుభ్రత కిట్లు, కిరాణా సామాగ్రి, టార్పాలిన్లు, దుప్పట్లు, బెడ్‌షీట్లు తదితరాలను సొసైటీ తరుపున పంపిణీ చేసినట్టు వివరించారు. తద్వారా వరద బాధితులకు తక్షణ సహాయక చర్యలు చేపట్టామంటూ ఈ సందర్భంగా ఐఆర్‌సీఎస్ అధికారులు గవర్నర్‌కు వివరించారు. గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జయ శంకర్- భూపాలపల్లి, వరంగల్ జిల్లాలకు చెందిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి చెందిన జేఆర్‌సీ, వైఆర్‌సీ వాలంటీర్లతో వరద సహాయక చర్యలపై గవర్నర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన గ్రామాల్లో చేపట్టిన సహాయక చర్యలపై తీసుకున్న చర్యలను సొసైటీ జిల్లాబృందాలు గవర్నర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ జెడ్‌పీహెచ్ఎస్ స్కూల్‌కు చెందిన జేఆర్‌సీ సభ్యుల 'కొత్త కోడ్ లాంగ్వేజ్' ప్రదర్శనను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఎస్. దేవిక, మల్లిక, మాస్టర్ ఎం శివ నవదీప్, ఏ.రాజ శేఖర్‌ను గవర్నర్ అభినందించారు.మరొక కొత్త బ్లడ్ బ్యాంక్, జన్‌ఔషధి సెంటర్, తల్లి పాల బ్యాంకు, న్యూట్రిషన్ ఎడ్యుకేషన్ సెంటర్, కంప్యూటర్ సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్, సీపీఆర్, ఫిజియోథెరపీ యూనిట్లను ప్రారంభించేందుకు కొత్త భవనానికి శంకుస్థాపన చేయాలని గవర్నర్ ఆదేశించారు. ఐఆర్‌సీఎస్ తెలంగాణ రాష్ట్ర శాఖ గౌరవాధ్యక్షులు అజయ్ మిశ్రా, ఐఏఎస్ (రిటైర్డ్.) కె. సురేంద్రమోహన్, ఐఏఎస్, గవర్నర్ కార్యదర్శి, గవర్నర్ జాయింట్ సెక్రటరీలు, ఐఆర్‌సీఎస్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

SURANA TELECOM AND POWER LIMITED

(CIN: L23209TG1989PLC010336)
Regd Office: Plot No. 214, 215/A, Phase II, IDA, Cherlapally, Hyderabad - 500 051,
Ph:+9140 27845119, e-mail: cs@surana.com, Website: www.suranatele.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	402.87	461.22	491.79	1,710.93	700.44	733.05	858.40	2,791.33
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	98.91	(158.45)	908.16	885.17	174.63	(644.14)	1044.80	588.01
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	98.91	(158.45)	908.16	885.17	174.63	(644.14)	1044.80	588.01
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	84.30	(124.33)	756.56	736.79	160.02	(583.35)	871.87	432.41
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	198.01	(106.24)	772.50	877.27	273.73	(565.26)	887.81	572.89
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	1357.59	1357.59	1357.59	1357.59	1357.59	1357.59	1357.59	1357.59
7.	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)				10708.98				10964.27
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ కొరకు)								
	బేసిక్:	0.06	(0.09)	0.56	0.54	0.12	(0.43)	0.64	0.32
	డైల్యూటెడ్:	0.06	(0.09)	0.56	0.54	0.12	(0.43)	0.64	0.32

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలకు దాఖలుచేయబడిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు మరియు పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా సెగ్మెంట్ ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suranatele.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఆగష్టు, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For SURANA TELECOM AND POWER LIMITED
సం/-
నరేందర్ సురానా
చైర్మన్

తేది: 10-08-2023
ప్రదేశం: సికింద్రాబాద్

SOUTHERN MAGNESIUM AND CHEMICALS LIMITED

CIN: L27109TG1985PLC005303
Regd. Off: Deccan Chambers, 5th Floor, 6-3-666/B, Somajiguda, Hyderabad - 500 082.

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(రూపాయలు లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సం॥నికి
		30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి
I	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	141.93	185.05	293.19	865.71
II	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	65.84	109.48	178.97	488.38
iii.	మినహాయింపుగల ఐటంలు	-	-	-	-
iv.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపుగల ఐటంల తరువాత)	65.84	109.48	178.97	488.38
	ప్రస్తుత పన్ను వ్యయాలు	18.32	38.16	38.22	128.98
	ఇటీవలి సంవత్సరాలకు సంబంధించినది	-	(1.22)	-	(1.22)
	వ్యత్యాస పన్ను	(0.01)	-	8.12	7.63
v.	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	47.53	72.54	132.64	352.99
vi.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	47.53	72.54	132.64	352.99
vii.	ఈక్విటీ వాటా మూలధనం	3,000,000	3,000,000	3,000,000	3,000,000
viii.	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (వార్షికం కానిది)				
	ఎ) బేసిక్:	1.58	2.42	4.42	11.77
	బి) డైల్యూటెడ్:	1.58	2.42	4.42	11.77

గమనికలు:
పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10.08.2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.southernmagnesium.com నందు కూడా అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
Southern Magnesium & Chemicals Ltd
సం/-
ఎన్.రాజేందర్ ప్రసాద్
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-08-2023

యూనియన్ బ్యాంక్ Union Bank of India

PUBLIC NOTICE

The General Public hereby informed that Mrs. Vemula Rashi W/o. Mr. V. Shiva Kumar is intent to go for a loan with Union Bank of India, Langer House Branch, Hyderabad in respect of the House bearing No. 49-190/59, (PTIN No. 1150701962) in Survey No. 334, Admeasuring 63 Sq. yards with a built up area of 530 Sq. feet of RCC, Situated at NTR Nagar of Quthbullapur Village & Mandal, Under GHMC Quthbullapur Circle, Medchal-Malkajgiri District, Telangana State as a Colleteral Security (Acquired the Property by virtue of GIFT SETTLEMENT DEED dated 03.02.2023 under no. 3001/2023 Registered with the office of the Sub Registrar Quthbullapur, executed by Mr. V. Shiva Kumar S/o. Late. V. Mysaiah). If any person(s) having any Objection/ Title over the above said property may approach Union Bank of India, Langer House Branch, Hyderabad within 10 days from the date of this publication with all the original/relevant documents, failing which no claims will be entertained.

Sd- Manager, Union Bank of India, Langer House Branch, Hyderabad.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి నా యొక్క క్లయింట్ గ్రీన్‌పార్క్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్, దీని యొక్క రిజిస్టర్డ్ చిరునామా: 2వ అంతస్తు, హోటల్ మారిగోల్డ్ క్యాంపస్, 7-1-25, గ్రీన్‌ల్యాండ్స్, బేగంపేట్, హైదరాబాద్-500016 సూచన మేరకు నేను ఈ దిగువ బహిరంగ ప్రకటనను ఇస్తున్నాను.

హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్, ఎస్ఆర్ఓ జ్యూరిస్డిక్షన్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ నెం.286 ఆఫ్ 1999, తేది: 26-02-1999న రిజిస్టర్ చేయబడిన ఒరిజినల్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్‌ను నా యొక్క క్లయింట్ పోగొట్టుకున్నారు. దీనికి సంబంధించి 1/6వ అవిభాజ్యమైన హక్కు, టైటిల్, ఆసక్తి మరియు స్థలంతో పాటుగా జీహెచ్ఎంసి డోర్ నెం.7-1-26లోని మొత్తం ఆస్తి, అమీర్‌పేట్, హైదరాబాద్ వద్ద ఉన్నది, 1/6వ భాగం అనగా మొత్తం విస్తీర్ణం 7,518చ.గ. స్థలం నుండి 1253 చ.గ. మరియు సెల్లార్‌లోని భవనంలో 1/6వ భాగం, గ్రౌండ్ ఫ్లోర్, మెజనైన్ ఫ్లోర్ మరియు మూడో అంతస్తుల భవనం మరియు నిర్మాణాలను కలుపుకొని పేర్కొనబడింది.

నా యొక్క క్లయింట్ ఒరిజినల్ డాక్యుమెంట్‌ను పోగొట్టుకున్నారు మరియు ఎంతగా వెతికినా లభ్యంకాలేదు, దీనికి సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు కూడా ఇవ్వడం జరిగింది.

పైన పేర్కొన్న సంబంధిత డాక్యుమెంట్‌కు సంబంధించి ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా అది చెల్లుబాటు కాదని మరియు ఏవిధంగానూ నా యొక్క క్లయింట్‌కు వర్తించదని తెలియజేయనైనది. ఒకవేళ పైన పేర్కొన్న డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినట్లయితే వారు సదరు డాక్యుమెంట్‌ను దిగువ సంతకందారుకు అప్పగించి బహుమానం పొందగలరు.

కె.రామలింగా రెడ్డి,
అడ్వొకేట్
ఇంటి నెం.2-2-1105/39,
తిలక్‌నగర్ కాలనీ, హైదరాబాద్-500044.
ఫోన్: 98495 46650

Orchasp Limited

19 & 20, Moti Valley Trimulgherry, Secunderabad - 500015, Telangana.
Email id: secretarial@orchasp.com website: www.orchasp.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
		30.06.2023	30.06.2022	31.03.2023	31.03.2023
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	305.88	462.29	1,455.70	2,837.67
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)-పన్నుకు ముందు	29.36	59.11	-191.29	47.72
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)-పన్ను తరువాత	25.31	58.93	-166.19	35.05
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-
5	ఈక్విటీ వాటా మూలధనం	2,596.83	1,979.16	2,259.16	2,259.16
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు				
	బేసిక్ ఇపిఎస్ (రూ.) వార్షికం కానిది	0.02	0.06	-0.15	0.03
	డైల్యూటెడ్ (రూ.) వార్షికం కానిది	0.02	0.06	-0.15	0.03

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
		30.06.2023	30.06.2022	31.03.2023	31.03.2023
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	305.88	462.29	1,455.70	2,837.67
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)-పన్నుకు ముందు	29.36	59.11	-191.29	47.72
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)-పన్ను తరువాత	25.31	58.93	-166.19	35.05
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-
5	ఈక్విటీ వాటా మూలధనం	2,596.83	1,979.16	2,259.16	2,259.16
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు				
	బేసిక్ ఇపిఎస్ (రూ.) వార్షికం కానిది	0.02	0.06	-0.15	0.03
	డైల్యూటెడ్ (రూ.) వార్షికం కానిది	0.02	0.06	-0.15	0.03

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేసిన 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి. అవి కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.orchasp.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.

For Orchasp Limited
సం/-
పి. చంద్రశేఖర్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 01647212

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10 ఆగష్టు, 2023

జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

JM FINANCIAL

కార్పొరేట్ ఐడెంటి నెంబర్ : U67190MH2007PLC74287
రిజిస్టర్డ్ కార్యాలయం: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠె మార్గ్, ప్రభాదేవి,ముంబయి-400025, | T: +91 22 6630 3030 F: +911 22 6630 3223 www. Jmfinancialarc.com
సంప్రదించాల్సిన వ్యక్తి: 1) దుర్గా విజయ ప్రసాద్ వనపర్ల-9493330003, 2) ఆర్.రోహన్ సావంత్-9584966653. 3) సింధుజ పిల్లయ్-9768665824

ఇ-వేలం ద్వారా విక్రయం ప్రకటన- తదనంతర విక్రయం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లో ("సర్ఫేసి యాక్ట్")లోని సెక్షన్ 5 (1)(బి) ప్రకారం పిరామల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు దీవాన్ హౌసింగ్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) రుణం యొక్క పూలింగ్‌ను కేటాయిస్తూ దీనితో పాటుగా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించి అన్ని రకాల హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్‌తో పాటుగా కలుపుకొని జెఎంఎఫ్ఏఆర్‌సి (జెఎం)వారితో 29, మార్చి,2023 తేదీన ఒప్పందం కుదుర్చుకున్నారు (ఇప్పటి నుంచి వీరిని అస్సైనీగా పేర్కొనాలి) జెఎంఎఫ్ఏఆర్‌సి-అరణ్య-ట్రస్ట్ వారు ట్రస్టీ సామర్థ్యంలో కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పిసిహెచ్ఎఫ్ఎల్ వారు అధీకృతులు సర్వీస్ ప్రొవైడర్/రికవరీ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ అసైన్‌మెంట్/సర్వీస్ అగ్రిమెంట్ రూపంలో సదుపాయాలను కల్పిస్తూ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

దిగువ పేర్కొన్న విధంగా సెక్యూర్డ్ ఆస్తిని అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న తర్వాత ఇందుమూలంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి సర్ఫేసి యాక్ట్,2002 ప్రకారం రుణగ్రహీత(లు) నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి రాబట్టేందుకు వీలుగా దిగువ పేర్కొన్న సంతకందారు ద్వారా సిరాస్తి కొనుగోలుకు సంబంధించి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. దిగువ పేర్కొన్న విధంగా, భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించనున్నారు.

లోన్ కోడ్/బ్రాంచ్/ రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుడు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	ఆస్తి చిరునామా-ఫైనల్	రిజర్వ్ ధర	ధరావత్తు (ఇఎండి) (రిజర్వ్ ధర నుంచి 10శాతం)	బకాయి ఉన్న మొత్తం (05-08-2023)
లోన్ కోడ్ నెం.11500002396, సంగారెడ్డి (బ్రాంచ్), వెంకట నర్సింహా రెడ్డి యేనుగు (రుణగ్రహీత), జ్ఞానేశ్వరి వై (సహ-రుణగ్రహీత1)	తేది:26-07-2019, రూ.2047164/- (రూపాయలు ఇరవై లక్షల నలభై ఏడు వేల ఒక వంద అరవై నాలుగు మాత్రమే)	ఆస్తికి సంబంధించి దీని యొక్క విస్తీర్ణం : ఫ్లాట్ నెం.720, 721, హరితవనం, భువనగిరి, పర్మిషన్ నెం.01/ఎల్‌టి/హెచ్ఎండిఎ/2013, భువనగిరి గ్రామం, యాదాద్రి, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500068. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.718&719, 717, దక్షిణం: 60'వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.722, పడమర: 30' వెడల్పు రోడ్డు.	రూ.1629000/- (రూపాయలు పదహారు లక్షల ఇరవై తొమ్మిది వేలు మాత్రమే)	రూ.162900/-(రూపాయలు ఒక లక్ష అరవై రెండు వేల తొమ్మిది వందలు మాత్రమే)	రూ.3323710/- (రూపాయలు ముప్పై మూడు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల పది మాత్రమే)

ఇ-వేలం తేది: 30-08-2023, ఉ.గం.11-00 నుంచి మ.గం.2-00 వరకు (అపరిమితమైన ప్రతి 5నిమిషాల పొడిగింపుతో) బిడ్ సమర్పణకు చివరి తేది: 29-08-2023, సాయంత్రం గం.4-00 లోపు

విక్రయానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి https://www.jmfinancialarc.com/Home/Assetsforsale వద్ద ఏర్పాటు చేయబడిన లింక్‌ను లేదా https://www.bankauction.in వద్ద సందర్శించండి.

సర్ఫేసి యాక్ట్ ప్రకారం రుణగ్రహీత/హామీదారుడు/తనఖాపెట్టినవారికి చట్టబద్ధంగా జారీ చేయాల్సిన 15రోజుల విక్రయ ప్రకటన

పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారుడికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన సెక్షన్ 13(2)ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీతో పాటుగా వేలం తేదీ కంటే ముందుగా తిరిగి చెల్లించాలి, ఒకవేళ విఫలం చెందినట్లయితే ఆస్తి మొత్తం వేలం నిర్వహించబడును/విక్రయించబడును మరియు ఒకవేళ బకాయికి సంబంధించిన మొత్తం వేలం ద్వారా రాబట్టలేకపోయినట్లయితే రుణగ్రహీత/హామీదారుడి నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీ మరియు కాస్ట్‌తో పాటుగా రాబట్టబడును.

సం/- (అధీకృత అధికారి)
(అరణ్య- ట్రస్ట్)

ప్రదేశం: హైదరాబాద్
తేది:11-08-2023

సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లిమిటెడ్

SURYALAKSHMI CIN - L17120TG1962PLC000923
రిజిస్టర్డు ఆఫీసు: సూర్యటవర్స్, 6వ అంతస్తు, 105 ఎస్ పి రోడ్, సికింద్రాబాద్-500003.
Ph.:040-27819856 / 27885200 email : slcmltd@suryalakshmi.com; website : www.suryalakshmi.com.

30.06.2023తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఫలితాల యొక్క నివేదిక

(అంకెలు రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-06-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంబంధిత త్రైమాసికం 30-06-2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	17581.84	85729.16	23056.39
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	139.71	2589.66	1225.21
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/ నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	139.71	1870.30	1144.29
4	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	109.41	1272.13	744.47
5	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.00	(232.02)	(28.55)
6	కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	109.41	1040.11	715.92
7	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	102.33	1,016.52	713.78
8	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ- రూ.10/-)	1880.53	1880.53	1880.53
9	రిజర్వులు (గత అకౌంటింగ్ సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రివ్యాల్యువేషన్ రిజర్వులు మినహాయించి)	24245.18		
10	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) రూ.లో			
	(ఎ) కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు	0.58	6.76	3.96
	(బి) నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (బేసిక్)	0.00	(1.23)	(0.15)
	(సి) కొనసాగుతున్న& నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (బేసిక్)	0.58	5.53	3.81

గమనికలు:
1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10.08.2023న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమిత సమీక్షను నిర్వహించారు మరియు పై పేర్కొన్న ఫలితాలపై మార్పులులేని అభిప్రాయాన్ని జారీచేశారు.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలు చేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక సమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్లు: www.nseindia.com, www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalakshmi.com నందు అందుబాటులో ఉన్నాయి.

బోర్డు డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
పారితోష్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది : 10-08-2023

SIGACHI INDUSTRIES LIMITED

CIN: U24110TG1989PLC009497
Regd. Office: 229/1 & 90, Kalyan's Tulsiram Chambers, Madinaguda, Hyderabad-500049, Telangana, India
Telephone:+91 40 40114874, E-mail: cs@sigachi.com Website: www.sigachi.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయబడినది

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్				కంసోలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం		ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం	
		30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,783.88	7,607.95	7,169.74	29,032.37	8,470.33	7,241.95	7,831.13	30,204.51
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1,362.68	1,216.62	1,442.09	5,157.77	1,470.68	1,033.29	1,660.92	5,447.88
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,362.68	1,216.62	1,442.09	5,157.77	1,470.68	1,033.29	1,660.92	5,447.88
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,013.75	942.93	1,088.78	4,156.02	1,087.57	731.57	1,281.59	4,353.62
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	1,011.33	927.30	1,090.59	4,146.35	1,086.31	801.43	1,206.77	4,365.52
6	ఈక్విటీ వాటా మూలధనం	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	23,482.66	-	-	-	23,761.81
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)								
	బేసిక్ (రూ.)	3.30	3.07	3.54	13.52	3.54	2.38	4.17	14.16
	డైల్యూటెడ్ (రూ.)	3.30	3.07	3.54	13.52	3.54	2.38	4.17	14.16

గమనికలు:
1) 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై పేర్కొనట్లు ఉంది. ఇవి ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10.08.2023న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే రికార్డుపై తీసుకోబడినవి. పై పేర్కొన్న ఫలితాలకు పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేయబడిన 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలకు సంబంధించి పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్లు: (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.sigachi.com) పై అందుబాటులో కలవు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున
For SIGACHI INDUSTRIES LIMITED
సం/- అమిత్ రాజ్ సిన్హా
మేనేజింగ్ డైరెక్టర్ & సిఈఓ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-08-2023

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





హైదరాబాద్ భవిష్యత్ కోసమే మెట్రో విస్తరణ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను భారీగా విస్తరిస్తూ, బలోపేతం చేయాలన్న దిశగా ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తున్నదని, ఈ దిశగా మెట్రో రైల్ విస్తరణ పనులను కూడా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి కేటీఆర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అంతకంతకు విస్తరిస్తున్న నగరంలోని ట్రాఫిక్ రద్దీని, కాలుష్యాన్ని తగ్గిస్తూ విశ్వ నగరంగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంతో నగరానికి మరిన్ని భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం కూడా ఉంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

'మెట్రో రైల్ మాస్టర్ ప్లాన్, ఎయిర్‌పోర్ట్ మెట్రో వ్యవస్థ'పై గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు మెట్రో రైల్‌ను విస్తరించే కార్యక్రమాల తాలూకు ప్రణాళికలను సిద్ధం చేస్తూనే ప్రస్తుత మెట్రో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కారిడార్లలో మరిన్ని అదనపు కోచ్‌లని పెంచాలని సూచించారు. మెట్రో లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దష్టి సారించి మరిన్ని ఫీడర్ సర్వీస్‌లను ప్రారంభిస్తే ప్రస్తుతం ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్న సామర్థ్యాన్ని రెట్టింపు చేసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షాసమావేశంలో మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ వేతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మెట్రో రైల్ మాస్టర్ ప్లాన్‌పై తమ వద్ద ఉన్న ప్రణాళికల గురించి సవివరమైన ప్రజెంటేషన్‌ను అందించారు. అనేక సవాళ్లను అధిగమించి హైదరాబాద్ మెట్రోరైల్ మొదటి దశను విజయవంతంగా పూర్తిచేశామని తెలిపారు. తమ అనుభవాల వల్ల భవిష్యత్‌లో మెట్రో ప్రాజెక్టులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా సామర్థ్యాలను మెరుగుపర్చుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మెట్రో రైల్ మొదటి దశ నిర్మాణంలో ఎదురైన సవాళ్లను, సమస్యలను వివరించి అదేవిధమైన సమస్యలు తదుపరి మెట్రో నిర్మాణ దశల్లో ఎదురైతే అధిగమించేందుకు అందుబాటులో ఉన్న పరిష్కారాలను కూడా తన ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి కేటీఆర్ పలు ఆదేశాలను జారీ చేశారు. జీఎంఆర్ ఆధ్వర్యంలోని ఎయిర్‌పోర్ట్ అథారిటీ వర్గాలు, వెంటనే 48 ఎకరాల స్థలాన్ని మెట్రో డిపో కోసం కేటాయించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన భూమిని వెంటనే అందించాలన్నారు. మెట్రో విస్తరణ ప్రణాళికలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని మంత్రి కేటీఆర్ కోరారు. లక్డికాపూల్ నుంచి బీహెచ్ఇఎల్, ఎల్బీనగర్ నుంచి నాగోల్ వరకు విస్తరించాలనుకుంటున్న మార్గానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.9100 కోట్ల అంచనా వ్యయంలో కొంత ఆర్థిక సాయాన్నిఇప్పటికే అడిగామని, దీనికి సంబంధించిన అంశాన్ని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

తాజాగా మెట్రోలైన్‌ని భారీగా విస్తరించాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆయా మార్గాల్లో వెంటనే అవసరమైన సర్వేలను చేపట్టి ప్రాథమిక రిపోర్టులను, తర్వాత డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మెట్రో విస్తరణ కోసం అవసరమైన నిధుల సేకరణకు ఉన్న అవకాశాలను వేగంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ఆర్థిక, పురపాలక శాఖ అధికారులకు ఆయన సూచించారు. స్టేషన్లతో పాటు కారు పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం కోసం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాళీ జాగాలను గుర్తించాలని హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, జిల్లాల కలెక్టరను కేటీఆర్ ఆదేశించారు. అనంతరం ఎంఐఎం శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ కేటీఆర్‌తో సమావేశమయ్యారు. పాతబస్తీ మెట్రో కారిడార్ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ప్రక్రియను చేపట్టామని, త్వరలోనే కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని కేటీఆర్ తెలిపారు. మహాత్మా గాంధీ బస్ స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు ఉన్న ప్రస్తుత ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్‌ను శంషాబాద్ విమానాశ్రయం వరకు పొడిగించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

ఆత్మస్తుతి... పరనింద

(మొదటిపేజీ తరువాయి)

వచ్చింది. ఇది మోడీపై ప్రతిపక్షాలు సాధించిన నైతిక విజయమేనని చెప్పాలి. ప్రధాని పెదవి విప్పేలా చేసేందుకే తాము అవిశ్వాసాన్ని ప్రతిపాదించామని ఇండియా కూటమి మొదటి నుండీ చెబుతూనే ఉంది. ఆ విషయంలో ప్రతిపక్షాలు సఫలీకృతమయ్యాయి.

అవిశ్వాసం ఎందుకు పెట్టారో ప్రతిపక్షాలకే స్పష్టత లేదని మోడీ సెలవిచ్చారు. మోడీతో మాట్లాడించేందుకే అవిశ్వాసం పెట్టామని ప్రతిపక్షాలు చెబుతూనే ఉన్నాయి కదా. ఇంకా ఇందులో ఏం స్పష్టత కావాలి? చట్టసభ ప్రజల సొమ్ముతో నడుస్తోందని, సభా సమయాన్ని దుర్వినియోగం చేయకూడదని కూడా ఆయన సుద్దులు చెప్పారు. ఆ పని చేస్తున్నది ప్రభుత్వమే కదా. మణిపూర్‌పై ప్రధాని ముందే ప్రకటన చేసి ఉంటే ఈ రాద్ధాంతం జరిగి ఉండేదే కాదు. దేశ అభివృద్ధి, సమగ్రత కోసం అర్థవంతమైన చర్చ జరగాలని ప్రధాని చెప్పారు. కానీ చర్చకు అధికార పక్షం ఎక్కడ అవకాశం ఇచ్చింది? సభలో జరుగుతున్న గందరగోళాన్ని సాకుగా చూపి వాయిదాలు వేయడానికే సభాపతులు పరిమితమయ్యారు తప్పించి సామరస్యపూర్వక వాతావరణాన్ని కల్పించడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఇక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని మోడీ చెప్పుకొచ్చారు. కళ్లు తెరిచి చూస్తే అభివృద్ధి కనిపిస్తుందని కూడా అన్నారు. కానీ జాతులు, కులాల మధ్య ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రాలు అట్టుడు కుతున్న విషయం ప్రధానికి తెలియదా? అభివృద్ధిలో ఇప్పటికీ ఈశాన్య రాష్ట్రాలు వెనుకబడే ఉన్నాయని ఆయన గ్రహించడం లేదా? పైగా ఎప్పుడో తొమ్మిది సంవత్సరాల క్రితం వరకూ దేశాన్ని పాలించిన యూపీఏ ప్రభుత్వంపై నిందలు వేయడం ఏమిటి? మోడీ తన ప్రసంగం యావత్తూ ప్రతిపక్షాలను దుమ్మెత్తి పోయడానికే పరిమితం చేశారు తప్పించి అసలు మణిపూర్ హింసపై మాట్లాడింది చాలా తక్కువ. ఆ రాష్ట్రంలోని పరిస్థితులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండు గంటల పాటు వివరించారంటూ ముక్తసరిగా చెప్పి, దాటవేశారు. మొత్తంగా చూస్తే మోడీ ప్రసంగం చప్పగా సాగింది. ప్రతిపక్షాలను నిందించడం తప్పించి తమ ప్రభుత్వం ఏం చేసిందో వివరించడంలో విఫలమయ్యారు. అవిశ్వాసం వీగిపోయినా నైతిక విజయం మాత్రం ఇండియా కూటమిదేననడంలో సందేహం లేదు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పుతాం

(మొదటిపేజీ తరువాయి)

చిత్రపటాన్ని అనుమతించనప్పుడు ఎవరి ప్రభుత్వం ఉంది, పాఠశాలల్లో జాతీయ గీతాన్ని అనుమతించకూడదని నిర్ణయం తీసుకున్నప్పుడు మణిపూర్‌లో ఎవరి ప్రభుత్వం ఉంది?.... వారి (ప్రతిపక్ష) బాధ సెలెక్టివ్. వారు రాజకీయాలకు అతీతంగా ఆలోచించలేరు" అని అన్నారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు ప్రతిజ్ఞ చేశారు. "నిందితులను శిక్షించి రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పగలు రాత్రి శ్రమిస్తున్నాయి. మణిపూర్ ప్రజలకు దేశం మొత్తం అండగా ఉంటుందని నేను వారికి భరోసా ఇవ్వాలనుకుంటున్నానుసస అని ప్రధాని మోడీ అన్నారు. నిందితులను శిక్షించడానికి ప్రభుత్వం సాధ్యమైనదంతా చేస్తుందని, త్వరలో శాంతి నెలకొంటుందని మణిపూర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. "ఈశాన్య రాష్ట్రాల సమస్యలన్నింటికీ మూల కారణం కాంగ్రెస్ మునుపటి విధానాలే" అని విమర్శించారు. "ప్రపంచం భారతదేశాన్ని గౌరవిస్తుంది. ఎందుకంటే దేశంలోని ప్రజలు తమపై, దేశంపై నమ్మకం ఉంచడం ప్రారంభించారు. ప్రజల విశ్వాసాన్ని విచ్ఛిన్నం చేయవద్దు" అని అన్నారు.

ప్రతిపక్షాలు కేంద్రంపై పదేపదే అవిశ్వాసం పెట్టి అభాసుపాలవుతున్నాయని, వారి అవిశ్వాస తీర్మానాల వల్ల ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతోందని



అన్నారు. బహుశా ఆ భగవంతుడే దిగొచ్చి.. ప్రతిపక్షాలకు అవిశ్వాసం పెట్టమని చెప్పి ఉంటాడంటూ అన్నారు. ప్రతిపక్షం ప్రవేశపెట్టిన ఈ అవిశ్వాసం తమకు అదృష్టమేనన్న మోడీ, తాము మరోసారి అఖండ మెజార్టీతో అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయని, అందుకే ఈ అవిశ్వాసం తీసుకొచ్చాయని అన్నారు. ఇదే సమయంలో.. 2018లో ప్రవేశపెట్టిన అవిశ్వాసాన్ని మోడీ గుర్తు చేసుకున్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు అనేకసార్లు విశ్వాసం చూపించారని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాలు వరుసగా నోబాల్స్ వేస్తుంటే, అధికార పక్షం ప్రతీసారి ఫోర్లు, సిక్సులు కొడుతోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ.. అన్ని రికార్డులు బద్దలుకొట్టి ఎన్డీఏ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అవిశ్వాసం శక్తివంతమైనది

కాంగ్రెస్ ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి

(మొదటిపేజీ తరువాయి)

ఇండియా అని స్పష్టంచేశారు. కాషాయీకరణ, పోలరైజేషన్, మతతత్వం భారత దేశం నుంచి వెళ్లిపోవాలన్నారు. అవిశ్వాస తీర్మానం చాలా శక్తిమంతమైనదని, ప్రధాన మంత్రిని పార్లమెంట్‌కు తీసుకొచ్చింది వ్యాఖ్యానించారు. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని తాము అనుకోలేదన్నారు. ప్రధాని మోడీ పార్లమెంట్‌కు రావాలని, మణిపూర్ సమస్యపై మాట్లాడాలని మాత్రమే తాము డిమాండ్ చేశామన్నారు. ధృతరాష్ట్రుడు అంధుడు కాబట్టి ఆయన పాలనలో నిండు సభలో ద్రౌపదికి వస్త్రాపహరణం జరిగిందని, నేడు కూడా రాజు గుడ్డివాడిగా కూర్చున్నారని, మణిపూర్, హస్తినాపూర్ మధ్య తేడా ఏమీ లేదని మోడీని దుయ్యబట్టారు. దీంతో అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీపై నిరాధార ఆరోపణలు ఆమోదయోగ్యం కాదన్నారు. అధిర్ రంజన్ క్షమాపణ చెప్పాలని, ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ, మోడీని ఉద్దేశించి అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించినట్టు తెలిపారు. అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ, మణిపూర్ సమస్య కేవలం ఓ రాష్ట్రానికి పరిమితం కాదని, ఇది ఇప్పటికే అంతర్జాతీయ కోణాన్ని సంతరించుకుందని చెప్పారు. అందుకే ప్రధాన మంత్రి జోక్యం తప్పనిసరి అని అన్నారు.

ప్రజలకు చేరువైన అభివృద్ధి ఫలాలు
నిర్మల సీతారామన్

అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 1:14 గంటల పాటు మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో 'వస్తాయి, అందుతాయి' అని ప్రజలు ఎదురు చూసేవారని, ప్రస్తుతం 'వచ్చాయి. అందాయి' అని ప్రజలు అంటున్నారని తెలిపారు.

రుణాలపై స్థిర వడ్డీ రేట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆకర్షణీయ వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తూ.. ఆ తర్వాత ఇబ్బడిముబ్బడిగా పెంచడం, అసంబద్ధ చార్జీలను వసూలు చేయడం లాంటివి చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. గృహ, వాహన, రిటైల్ ఇతర రుణాలపై స్థిర వడ్డీ రేటు విధానాన్ని అమలు చేయడానికి త్వరలోనే విధివిధానాలు రూపొందిస్తామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. మూడు రోజుల పాటు సాగిన ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమీక్షా నిర్ణయాలను గురువారం దాస్ మీడియాకు వెల్లడించారు.

ఫ్లోటింగ్ వడ్డీ రేటు నుంచి స్థిర వడ్డీ రేటుకు మారడానికి రుణగ్రహీతలను అనుమతించనున్నామన్నారు. ఈ విధివిధానాలు త్వరలోనే అమలులోకి రానున్నందున రుణ కాలపరిమితి, ఈఎంఐల గురించి రుణగ్రహీతలకు స్పష్టంగా తెలియజేయాలని బ్యాంకులకు సూచించారు. రుణగ్రహీతలకు సమాచారం అందించకుండానే, వారి సమ్మతి లేకుండానే బ్యాంకులు ఫ్లోటింగ్ రేట్ రుణాల కాల పరిమితులను అసమంజసంగా పొడిగించిన అనేక ఉదంతాలు తాము చేపట్టిన పర్యవేక్షక సమీక్షలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ద్వారా తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆర్బీఐ రెపో రేటులో మార్పుల ఆధారంగా బ్యాంక్‌లు అనుసరించే వడ్డీ రేటునే ఫ్లోటింగ్ రేటు అంటారు.

ఫిక్స్‌డ్ రేట్ రుణాలకు మారడం లేదా రుణాలను ముందే చెల్లించి ఖాతా మూసుకోవడానికి సంబంధించిన ఆప్షన్ల గురించి సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. అలాగే వివిధ చార్జీలను పారదర్శకంగా వెల్లడించేలా.. సవివరమైన మార్గదర్శకాలను త్వరలో విడుదల చేస్తామని శక్తికాంత దాస్ తెలిపారు. రుణగ్రహీతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి బ్యాంకులు, ఇతర రుణ సంస్థలు అనుసరించేలా నూతన విధానాన్ని ప్రతిపాదించనున్నామన్నారు.

మూడో సారి యథాతథం..

కీలక వడ్డీ రేట్లను యథాతథంగానే కొనసాగించాలని ఆర్బీఐ మోనిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) నిర్ణయించింది. రెపోరేటును 6.5 శాతంగానే ఉంచినట్టు శక్తికాంత దాస్ తెలిపారు. వడ్డీ రేట్లను మార్చకపోవడం వరుసగా ఇది మూడవసారి. ఆర్థిక, మార్కెట్ నిపుణుల అంచనాల మేరకు ఆర్బీఐ నిర్ణయం వెలుపడటం విశేషం. ఆర్థిక సంవత్సరం 2023-24 ఏప్రిల్, జూన్‌లో నిర్వహించిన ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షలోనూ వడ్డీ రేట్లలో మార్పులు చేయలేదు. హెచ్చు ద్రవ్యోల్బణ కట్టడికి 2022 మే నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి కాలంలో రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచడంతో 4 శాతం నుంచి 6.5 శాతానికి చేరింది.

ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం : శక్తికాంత దాస్

ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు సవాళ్లను ఎదుర్కొంటుంటే.. భారత్ మాత్రం ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయగలిగిందన్నారు. రానున్న రోజుల్లో కూరగాయల ధరలు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తం ద్రవ్యోల్బణం 6.5 శాతంగా ఉండొచ్చన్నారు.

పిన్ లేకుండా రూ.500 బదిలీ

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెల్లింపుల వ్యాలెట్ల నుంచి ఎలాంటి పాస్‌వర్డ్, పిన్ లేకుండానే రూ.500 వరకు నగదు బదిలీ చేయడానికి అనుమతించింది. యుపిఐ లైట్‌లో పేమెంట్ కోసం ప్రస్తుతం ఉన్న రూ.200 పరిమితిని రూ.500కు పెంచుతున్నామని శక్తికాంత దాస్ తెలిపారు. యుపిఐ లైట్ చెల్లింపుల పరిమితిని పెంచాలన్న డిమాండ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా.. లైట్ వ్యాలెట్‌లో లోడ్ చేసుకునేందుకు ఉన్న మొత్తాన్ని రూ.2,000కే పరిమితం చేశారు. చెల్లింపుల పరిమితికి సంబం ధించిన సూచనలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

అదే విధంగా డిజిటల్ చెల్లింపులకు టెక్నాలజీని జోడించే ఉద్దేశంతో కొత్తగా కన్వర్షేషనల్ పేమెంట్స్ ను తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం యుపిఐకి కృత్రిమ మేధా (ఏఐ)ని జోడించను న్నామని తెలిపారు. దీంతో ఏఐ ఆధారిత సిస్టమ్స్‌తో మాట్లాడుతూ సురక్షితంగా లావాదేవీలు పూర్తి చేయొచ్చన్నారు. దీనికి సంబంధించి ఎన్‌పీసీఐకి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని దాస్ తెలిపారు.

అధిర్ రంజన్ చౌదరి సస్పెండ్

- ప్రివిలేజ్ కమిటీకి సిఫారసు
- లోక్‌సభ ప్రతిపక్షనేతను సస్పెండ్ చేయడం తొలిసారి

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ లోక్‌సభ పక్షనేత అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేశారు. ప్రధాని మోడీ, ఇతర కేంద్ర మంత్రుల ప్రసంగానికి భంగం కలిగించారని సభ నుంచి కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేయాలని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. ప్రివిలేజ్ కమిటీ రిపోర్టు వచ్చేంత వరకు ఆయనను సభకు రానీయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంది. లోక్‌సభ ప్రతిపక్షనేతను సస్పెండ్ చేయడం చరిత్రలో ఇదే తొలిసారి.అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ "వాకౌట్ చేయాల్సి వచ్చింది. ఎందుకంటే మణిపూర్ సమస్యపై ప్రధాని 'నీరవ్'గానే ఉన్నారు. కాబట్టి, కొత్త 'నీరవ్ మోడీ'ని చూసి ఏం లాభం అనుకున్నాను. దేశం మొత్తం తన వెంటే ఉందని చెబుతున్న ప్రధాని కాంగ్రెస్‌కు ఎందుకు భయపడుతున్నారు" అని ప్రశ్నించారు.

ప్రశంసలందుకుంటున్న "ఆపరేషన్ మేరీ సహేలి"

- దక్షిణ మధ్య రైల్వే

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రైలు ప్రయాణ సమయంలో మహిళా ప్రయాణికుల రక్షణ, భద్రత కోసం దక్షిణ మధ్య రైల్వేలోని రైల్వే రక్షక దళం ఆపరేషన్ మేరీ సహేలీ అనే కార్యక్రమాన్ని తలపెట్టింది. ఇందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌లో 5 స్టేషన్లు, హైదరాబాద్ డివిజన్‌లో 2 స్టేషన్లు, విజయవాడలో 4 స్టేషన్లు, గుంతకల్‌లో 4 స్టేషన్లు, గుంటూరులో ఒకటి, నాందేడ్‌లో 4 స్టేషన్లు సహేలీ జట్లను కలిగి ఉన్నాయి. ఒక్కో టీమ్‌కి 2 నుంచి 24 మంది సభ్యులతో పాటు అంకితమైన మహిళా సబ్ ఇన్స్పెక్టర్ నాయకత్వం వహిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే నుంచి బయలుదేరే 15 రైళ్లలో, ఈ జోన్ గుండా వెళ్ళే 35 రైళ్లలో మేరి సహేలీ జట్లు సహాయాన్ని అందిస్తున్నాయి.

సర్కారు ప్లాట్ల వ్యాపారంతో మధ్యతరగతికి అన్యాయం

- కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిజాముద్దీన్

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వ ప్లాట్ల వ్యాపారంతో మధ్యతరగతి వర్గాలకు అన్యాయం జరుగుతున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో సొంతిల్లు కొనాలనుకునే వారికి ఈ నిర్ణయంతో కలగా మారిందని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భూముల ధరలను కృత్రిమంగా పెంచడం ద్వారా సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు సొంత ఇల్లు,ప్లాట్‌ను కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.కోకాపేటలో ఎకరం భూమిని రూ. 100 కోట్లకు పెంచడంతో నగరమంతటా భూముల ధరలు పెరిగి సామాన్యులకు ఇబ్బంది కరంగా మారిందన్నారు. పెరి గిన భూముల ధరలు అశాస్త్రీ యంగా ఉన్నాయని చెప్పారు. మధ్యతరగతి ప్రజలకు మేలు జరిగేలా భూముల ధరల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన విధానాలను పున: పరిశీ లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్

ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్

నవతెలంగాణ –సుల్తాన్ బజార్

నేషనల్ హెల్త్ మిషన్ అండ్ హెచ్ఎం స్కీములో 20ఏండ్లుగా పనిచేస్తున్న సుమారు 15 వేల మంది కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, యూనియన్ ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. గురువారం ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ కోఠిలోని కమిషనరేట్ ఎదుట వందలాదిమంది కార్మికులతో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ యూసుఫ్ మాట్లాడుతూ.. అర్బన్ హెల్త్ సెంటర్‌లో పీ.హెచ్.ఎం. స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టులు, అకౌంటెంట్స్, సపోర్టింగ్ స్టాఫ్, ముగ్గురు మెడికల్ అసిస్టెంట్ / ఎం.ఎన్.ఓ. వాచ్‌మెన్, స్వీపర్, బస్తీ దవఖానా స్టాఫ్‌నర్స్, సపోర్టింగ్ స్టాఫ్, బ్లడ్ బ్యాంకు డి.ఈ.ఓ, ల్యాబ్ అటెండర్, ఎస్.ఎన్.సి.యూ.డి.ఈ.ఓ, సెక్యూరిటీ గార్డ్స్, టీ–హబ్ మేనేజర్, అవుట్‌సోర్సింగ్ స్టాఫ్ నర్సులు, ఎఎన్ఎమ్‌లు లాంటి అనేక క్యాడర్ల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు విడుదల చేసిన 510 జీవోతో వీరికి నష్టం జరుగుతుందని, చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం ఈ సిబ్బందికి అమలు చేయాల్సినప్పటికీ అధికారులు పట్టించుకోవట్లేదని విమర్శించారు. ఎన్‌హెచ్ఎం స్కీములో పనిచేస్తున్న డాక్టర్లను ఏ విధంగా రెగ్యులరైజ్ చేశారో అదే పద్ధతిలో మిగతా క్యాడర్‌నూ క్రమబద్ధీకరించాలని, లేనిపక్షంలో సమ్మెకు వెళతా మని హెచ్చరించారు. కార్యక్రమంలో బాల సుబ్ర మణ్యం, బాపు యాదవ్, సుమన్, మురళి. హరీష్, నరసింహ, చిరంజీవి, రేవతి, నీలం, మీనాక్షి, రజిత, జయలక్ష్మి, భవాని, బాలకృష్ణమ్మ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తే అరెస్టులు చేస్తారా?

బీఆర్ఎస్ సర్కారుపై రేవంత్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టుల పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతు పలికితే, ప్రజల పక్షాన ఆలోచించాల్సిన పాలకులు...నియంతల్లా ప్రవర్తిస్తున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్‌ను మఫ్టీ పోలీసులు తన కోచింగ్ సెంటర్‌లో అరెస్ట్ చేసి ఎక్కడికి తీసుకెళ్లారో తెలియదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్‌ను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని తెలిపారు. విద్యార్థుల సమస్యల కోసం ప్రజాస్వామిక పోరాటం చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని అభిప్రాయపడ్డారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వ్యాపారులకు పరిహారం ఇవ్వాలి

- నూహ్‌లో దుకాణాలు కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ఇంటర్‌నెట్‌ను పునరుద్ధరించాలి
- హర్యానాలోని నూహ్‌ను సందర్శించిన సీపీఐ(ఎం) బృందం
- బాధితులు కన్నీరు మున్నీరు

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవలి మతోన్మాద హింసకు బలైన హర్యానాలోని నూహ్‌లో అధికారులు అన్యాయంగా కూల్చివేసిన వ్యాపారాల యజమానులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. గురువారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించింది. దుకాణాలను కూల్చివేసేందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నూహ్‌లో ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలని, ప్రార్థనా స్వేచ్ఛను కూడా ఈ బృందం డిమాండ్ చేసింది. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, సీపీఐ(ఎం) ఎంపీలు వి.



శివదాసన్, ఎఎ రహీం, సీపీఐ(ఎం) హర్యానా రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు ఇందర్‌జిత్ సింగ్‌లతో కూడిన బృందం నూహ్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించింది. బృంద సభ్యుల వద్ద బాధితులు కన్నీరు మున్నీరు అయ్యారు. అల్లర్లు, మైనార్టీలను ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన తరువాత నూహ్‌ను సందర్శించిన మొదటి ప్రతిపక్ష పార్టీ సీపీఐ(ఎం). నూహ్‌లో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపీలు తెలిపారు.

వ్యాపారులకు పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవలి మతోన్మాద హింసకు బలైన హర్యానాలోని నూహ్‌లో అధికారులు అన్యాయంగా కూల్చివేసిన వ్యాపారాల యజమానులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. గురువారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించింది. దుకాణాలను కూల్చివేసేందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నూహ్‌లో ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలని, ప్రార్థనా స్వేచ్ఛను కూడా ఈ బృందం డిమాండ్ చేసింది. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, సీపీఐ(ఎం) ఎంపీలు వి. శివదాసన్, ఎఎ రహీం, సీపీఐ(ఎం) హర్యానా రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు ఇందర్‌జిత్ సింగ్‌లతో కూడిన బృందం నూహ్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించింది. బృంద సభ్యుల వద్ద



బాధితులు కన్నీరు మున్నీరు అయ్యారు. అల్లర్లు, మైనార్టీలను ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన తరువాత నూహ్‌ను సందర్శించిన మొదటి ప్రతిపక్ష పార్టీ సీపీఐ(ఎం). నూహ్‌లో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపీలు తెలిపారు.

యుద్ధ ప్రాంతంలా నూహ్

పదుల సంఖ్యలో భవనాలు కూలిపోయాయి

- కాంక్రీట్ దిమ్మలే కనబడుతున్నాయి
- అంతా సంఘ్ పరివార్ స్క్రిప్ట్ ప్రకారమే

నూహ్‌నుంచి జె. జగదీశ్వరరావు ప్రత్యేక కథనం

ఇటీవల హర్యానాలోని నూహ్‌లో జరిగిన అల్లర్ల తరువాత ఆ ప్రాంతంలో యుద్ధమబ్బులు కమ్మేశాయి. హర్యానాలోని మేవాత్ షహీద్ హసన్ ఖాన్ ప్రభుత్వ వైద్య కళాశాలకు వెళ్లే నూహ్ రోడ్డుకు ఇరువైపులా భారీ బాంబు పేలుళ్లతో ధ్వంసమైన యుద్ధ ప్రాంతంలా కనిపిస్తోంది. పదుల సంఖ్యలో భవనాలు కూలిపోయాయి. భవనాల్లో మెడికల్ స్టోర్లు, ల్యాబ్‌లు ఉండేవి. వాటిపై బుల్డోజర్లు, భారీ ఆయుధాలు వారిపై పడ్డాయి. సంఘ్ పరివార్ స్క్రిప్ట్ ప్రకారం బీజేపీ ప్రభుత్వం చేపట్టిన నిర్మూలనకు గుర్తుగా రాళ్లు, చెక్క దిమ్మలు, కాంక్రీట్ దిమ్మలు మాత్రమే మిగిలాయి.

బాధితుడు నవాబ్ షేక్ దుఃఖం పట్టుకోలేక శిథిలాల మధ్య నిలబడి ఉన్నాడు. వీటిలో కొన్ని దుకాణాలు ఆయన భవనంలో ఉన్నాయి. వైద్య కళాశాల సమీపంలోని మసీదు స్థలం కూడా నవాబు ఇచ్చినదే. రోగులు, సమ్మేళనాల కోసం విశ్రాంతి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి భూమిని అందించడానికి ఆయన స్వచ్ఛందంగా ముందుకొచ్చాడు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వచ్చిన వారు, అన్ని పత్రాలతో నిర్మించిన భవనాలను కూడా కూల్చివేశారని నవాబ్ తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారులతో పాటు వచ్చిన పోలీసులు తనను కొట్టి వాహనం ఎక్కించారని నవాబ్ తెలిపారు.

నవాబు, ఇతర వ్యాపారులు ఏం చేయాలో తెలియక రోజులు గడుపుతున్నారు. అధికారులు దాదాపు 60 దుకాణాలను ధ్వంసం చేశారని మసీదు ఇమామ్ ఖాలీద్ తెలిపారు. మసీదుకు విద్యుత్ కనెక్షన్ కూడా తెగిపోయింది. జులై 31న వైద్య కళాశాల ప్రాంగణం నుంచి సంఘ్ పరివార్ సంస్థలు జలాభిషేక యాత్రను ప్రారంభించాయి. యాత్ర తొలిత స్నేహపూర్వకంగా ప్రారంభమైంది. యాత్రలో పాల్గొన్న వారికి వ్యాపారులు నీరు, ఆహారం అందించారు. ఖాలీద్ వద్దకు వచ్చిన తరువాత జరిగిన గొడవల ప్రారంభమైయ్యాయి. దీనివల్ల వ్యాపారులు నష్టపోయారని అన్నారు. మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న 2.6 ఎకరాల స్థలంలో అక్రమ కట్టడాలను కూల్చివేసి ముందస్తు నోటీసు ఇచ్చామని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. తమకు ముందస్తు నోటీసులు అందలేదని, మెడికల్ స్టోర్స్‌తో సహా లైసెన్స్‌తో నిర్వహిస్తున్నామని వ్యాపారులు తెలిపారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- మనువాదుల నుంచి తెలంగాణను కాపాడుకోవాలి : ప్రొఫెసర్ హరగోపాల్
- ప్రజాకవి జయరాజుపై మతోన్మాదుల దాడికి ఖండిస్తూ సదస్సు



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ తలపిస్తున్నదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా కవి జయరాజుకు మద్దతుగా 'మతోన్మాదుల దాడిని ఖండిద్దాం జయరాజుకు మద్దతుగా నిలబడదాం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. జీవితానికి ఎలాంటి లక్ష్యాలు లేకుండా రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేసేందుకు పాల్పడుతున్న మనువాదుల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మనుస్మృతిని వ్యతిరేకించి దాని ప్రతులను తగులబెట్టిన అంబేద్కర్‌ను సైతం నేడు మనువాదులు సొంతం చేసుకునేందుకు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని తెలిపారు. మానవులు ప్రకృతి నుంచే వచ్చారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రకృతిని ప్రేమించిన వాడు కచ్చితంగా మనుషులను ప్రేమిస్తాడన్నారు. మనువాదులు మాట్లాడే మురికి భాషను వింటుంటే నరహంతక ముఠా నాయకుడు నయీం వారసత్వాన్ని మనువాదులు అందిపుచ్చుకున్నట్టుగా ఉందని తెలిపారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జి. రాములు, మాట్లాడుతూ.. తెలంగాణలో భావజాల దాడి పెరిగిపోయిందని, ఈ దాడిని వామపక్షవాదులు ఐక్యంగా సమూహంగా తిప్పికొట్టి ప్రత్యామ్నాయ భావజాలాన్ని ముందుకు తీసుకుపోవాలని సూచించారు. స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ.. చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు జయరాజును కాపాడుకుంటారన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

అలాగే సదస్సులో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ప్రధాన కార్యదర్శి కే హిమబిందు, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ, స్కైలాబ్ బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి నాగరాజు, ప్రముఖ కళాకారులు అంబిక, మచ్చ దేవేందర్, సామాజిక మేధావి డాక్టర్ జిలకర శ్రీనివాస్ తదితరులు పాల్గొని జయరాజుకు సంఘీభావం ప్రకటించారు.

డీసీపీని వెంటనే సస్పెండ్ చేయాలి

- సమస్యలపై పోరాటాలు చేస్తే దాడులు చేస్తారా..
- ఇదేనా ఫ్రెండ్లీ పోలీస్.. ఇదేనా ప్రజాస్వామ్యం?
- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి. నాగరాజు, కోటంరెడ్డి
- వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన

నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెక్రటేరియట్ ముట్టడి నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నాయకులపై భౌతిక దాడికి పాల్పడిన సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.నాగరాజు, కోటంరెడ్డి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడిని ఖండిస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులపై దాడి చేసిన డీసీపీ వెంకటేశ్వర్లుకు కనీస రాజ్యాంగ అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. చట్టాలను కాపాడాల్సిన పోలీసులే.. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే భౌతిక దాడులు చేయడమా అని ప్రశ్నించారు. డీసీపీని సస్పెండ్ చేసే వరకు తమ పోరాటం ఆపబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ కార్యదర్శులు జావిద్, అశోక్‌రెడ్డి, నాయకులు అశోక్, స్టాలిన్, పుట్ట లక్ష్మణ్, నాగరాజు, సయ్యద్ వలీ ఉల్ల ఖాద్రీ, వెంకటేష్, మణికంఠ రెడ్డి, ఇటిక్యాల రామకృష్ణ, రెహమాన్, గ్యార క్రాంతి, రఘురాం, గ్యార నరేష్, బాషాబోయిన సంతోష్, రామరాపు వెంకటేష్, చైతన్య, రంజిత్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సొమ్మును దోచుకుంటున్న కేంద్రం

- కార్మిక వ్యతిరేక విధానాలను క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో తిప్పికొడదాం.. : సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్
- హైదరాబాద్ సెంట్రల్ లేబర్ కార్యాలయం వద్ద మహాపడావ్



నవతెలంగాణ-అంబర్‌పేట

కార్మికుల సొమ్మును కేంద్ర ప్రభుత్వం రాబంధులా దోచుకుంటోందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ అన్నారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా దేశంలోని అన్ని కార్మిక, రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మహాపడావ్ (మహాధర్నా) కార్యక్రమం రెండో రోజు హైదరాబాద్ శివం రోడ్డులోని సెంట్రల్ లేబర్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ అనుకూల బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా, కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తోందన్నారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. 2017లో ప్రధాని మోడీ పార్లమెంట్‌లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదన్నారు. 2023-24లో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి, ఆహార ఉత్పత్తులకు, సబ్సిడీలకు భారీగా కోతలు విధించారని తెలిపారు. జీడీపీలో విద్యారంగానికి ఆరు శాతం, వైద్య రంగానికి రెండు శాతం కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని చెప్పారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణలాంటి ప్రాథమిక సమస్యలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిష్కరించకపోగా పెంచిందన్నారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగ నమ్ముతున్నదన్నారు.

సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో కార్పొరేట్లకు కేంద్రం ధారాదత్తం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ దుర్మార్గంగా చట్టం చేసిందన్నారు. ఇండియన్ లేబర్ కాంగ్రెస్ కార్మిక సంక్షేమం కోసం గతంలో చేసిన తీర్మానాలన్నీ నేడు చిత్తుకాగితాలుగా మారి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జె. కుమారస్వామి, వాణి, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు యాదగిరి, ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్ఎల్ పద్మ, అనురాధ, అరుణ, టీఎస్‌టీయూసీ నాయకులు బోస్, రైతు సంఘాల నాయకులు సాగర్, రైతు కూలీ సంఘం నాయకులు రాయల చంద్రశేఖర్, భాస్కర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ జిల్లా నల్లగొండ పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ముందు సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహాపడావు ధర్నా చేశారు.

మిల్లింగ్ సామర్థ్యం పెంచేందుకు నిర్ణయం

- జీవో జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కోటి ఎకరాల్లో వరి సాగుతో ధాన్యం దిగుబడి 3 కోట్ల టన్నులకు చేరుకుంది. ఈ నేపథ్యంలో మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు (క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు) కమిటీని నియమిస్తూ ప్రభుత్వం గురువారం జీవో జారీ చేసింది. ఈ కమిటీకి ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. మరో నలుగురిని సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.

అదరగొట్టిన ఎల్ఐసీ

- లాభాల్లో 1,299 శాతం వృద్ధి
- క్యూ4లో రూ. 9,544 కోట్లుగా నమోదు
- సగానికి తగ్గిన మొండి బాకీలు



హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) బంఫర్ ఫలితాలను సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 13 రెట్లు లేదా 1,299 శాతం వృద్ధితో రూ.9,544 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.683 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ1లో సంస్థ నికర ప్రీమియం ఆదాయం యథాతథంగా రూ.98,363 కోట్లుగా చోటు చేసుకుందని రెగ్యూలేటరీ సంస్థలకు ఇచ్చిన సమాచారంలో ఎల్ఐసీ తెలిపింది.

2023 జూన్ ముగింపు నాటికి సంస్థ స్థూల నిరర్థక ఆస్తులు 2.48 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే కాలానికి 5.84 శాతం జీఎన్‌పీఏ నమోదయ్యింది. కాగా.. నికర నిరర్థక ఆస్తులు శూన్యంగా ఉన్నాయి. 2023-24 ఏప్రిల్ - జూన్ కాలంలో పెట్టుబడులపై రూ.90,309 కోట్ల ఆదాయాన్ని సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.69,570 కోట్ల ఆదాయం నమోదయ్యింది. క్రితం క్యూ1లో 32,16,301 కొత్త వ్యక్తిగత పాలసీలను విక్రయించింది. 2022 ఇదే జూన్ త్రైమాసికంలో 36,81,764 పాలసీల అమ్మకాలు చేసింది.

యాదగిరిగుట్ట విమానగోపురానికి బంగారు తాపడం

- పనులపై కమిటీ ఏర్పాటు
- సర్కార్ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యాదగిరిగుట్టలోని విమానగోపురానికి బంగారాన్ని తాపడాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. కమిటీ కన్వీనర్‌గా వైటీడీఏ వైస్‌చైర్మెన్, సీఈఓ జి.కిషన్‌రావు, సభ్యులుగా రాష్ట్రప్రభుత్వ కార్యదర్శి కె.శ్రీనివాసరాజు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్.శివశంకర్, దేవాదాయ శాఖ కార్యదర్శి వి.అనిల్‌కుమార్, శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం ఈఓ ఎస్.గీతా వ్యవహరిస్తారు.

జనసేన పార్టీ స్టిక్కర్స్ అందజేత



నవతెలంగాణ-వనస్థలిపురం

జనసేన పార్టీ స్టిక్కర్స్‌ను ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి సాయి శిరీష పొన్నూరు గురువారం ఆ పార్టీ నాయకుడు రుంకు సాయి కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా సాయి శిరీష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీకి సంబంధించిన 5 వేల స్టిక్కర్స్‌ను అందజేసినట్లు తెలిపారు. జనసేన సైన్యం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

సీఈఐఆర్ ద్వారా 11 ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిర్యాదుదారులు తమ ఫోన్లు మిస్సయ్యాయని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి నేతృత్వంలో సిబ్బంది..సీఈఐఆర్ టెక్నాలజీతో మిస్సయిన 11 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు డీసీపీ సాయి శ్రీ, ఏసీబీ భీమ్ రెడ్డిలు గురువారం బాధితులకు ఆ ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రేషన్ డీలర్లు



నవతెలంగాణ- బడంగ్ పేట్

బాలాపూర్ మండలం రేషన్ డీలర్ల సంఘం నాయకులు.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గురువారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, బాలాపూర్ మండల అధ్యక్షులు శశిధర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో రేషన్ డీలర్లకు కమీషన్ పెంచి..క్వింటాల్‌కు రూ.70 నుంచి 140 రూపాయలకు పెంపుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 1727 మంది రేషన్ డీలర్లకు తీపి కబురు అందించారని అన్నారు. రేషన్ డీలర్లందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరారు. కరోనాతో చనిపోయిన డీలర్ల స్థానంలో వారి కుటుంబీకులకు స్థానం కల్పించడం జరుగుతుందని సీఎం ప్రకటించడం హర్ష నీయమన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు, మాజీ కౌన్సిలర్ దండు గణేష్, సురేష్ గుప్త, కృష్ణ, హర్షవర్ధన్ రెడ్డి, జగదీష్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేయొద్దు

- సంక్షేమ పథకాల క్షేత్ర పరిశీలన నివేదికలు వెంటనే సమర్పించాలి
- కోర్టు కేసులు తక్షణమే పరిష్కారమయ్యేలా చూడాలి
- రెవెన్యూ అధికారుల సమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





నవతెలంగాణ-సిటీబ్యూరో

సమస్యల పరిష్కరించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రాముఖ్యతను గుర్తించి పని చేయాలన్నారు. ప్రతి సమాచారాన్ని వాట్సాప్ మెస్సేజ్‌ల ద్వారా తెలియజేయాలన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో డైరెక్టుగా సమాచారాన్ని కలెక్టర్‌కి ఫోన్ ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్లందరూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు కావాలన్నారు. అధికారులు రెవిన్యూ సంబంధించిన పనులే కాకుండా ఇతర శాఖలకు సంబంధించిన పనులు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి 15 రోజులకొకసారి గురువారం రెవెన్యూ అధికారులతో సమావేశం ఉంటుందని తెలిపారు.

ముఖ్యంగా ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలైన డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లు, గృహ లక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు పథకాలపై త్వరగా క్షేత్ర పరిశీలన చేసి నివేదికలు సమర్పించవలసిందిగా కోరారు. అలాగే ల్యాండ్ బ్యాంకు నవీకరణ కోసం ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి శిథిలావస్థలో ఉన్న వాటిని గుర్తించి తెలపాలని కోరారు. ప్రభుత్వ పథకాలైన సీఎంఆర్ఎఫ్, షాదిముబారక్, కల్యాణ లక్ష్మి, ఆపద్బాంధు, పెన్షన్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

పెండింగ్‌లో ఉన్న కోర్ట్ కేసులను తక్షణమే అఫిడవిట్లు దాఖలు చేయాలని జీపీతో మాట్లాడి కేసులు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెవిన్యూ రికవరీలపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. జీవో 58, 59 లను అమలుపర్చడంలో ఎలాంటి ఉపేక్ష వహించవద్దని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, తహసీల్దార్లు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేస్తాం

- టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పునర్వైభవమే ప్రధాన లక్ష్యంగా చేపట్టే బస్సుయాత్రను విజయవంతం చేస్తామని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పీ.సాయిబాబా తెలిపారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ బస్సుయాత్రను నిర్వహిస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశంతో 1982లో చైతన్య యాత్ర నిర్వహించి విజయం సాధించినట్టు గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ, అధికారంలోకి రాగానే వాటిని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. అప్రజాస్వామ్య పాలనకు స్వస్తి చెప్పడానికి ప్రజలు ఆతతతో ఎదురు చూస్తున్నారన్నారని అన్నారు. అదే మాదిరిగా ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను, నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ ముదిరాజ్, సత్యనారాయణ, రవిగౌడ్, నర్సింహా గౌడ్, యాదగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



ఐవీఎఫ్ ఆధ్వర్యంలో నాగోలు డివిజన్‌లోని జైపూర్ కాలనీకి చెందిన తాడి శెట్టి శ్రీవాణి అనే నిరుపేద మహిళలకు గురువారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త కుట్టు మిషన్‌ను అందజేశారు.

నవతెలంగాణ - నాగోల్

గ్రీన్ పార్క్ కాలనీలో తీజ్ పండుగ



నవతెలంగాణ -ఎల్బీనగర్

లింగోజిగూడ డివిజన్‌లోని గ్రీన్ పార్క్ కాలనీలో గురువారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. సేవా లాల్ అసోసియేషన్ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ..గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్ అని చెప్పారు. కాలం మారుతున్నా లంబాడీలు మాత్రం తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడు కుంటూ వస్తున్నారని కొనియాడారు. ఈ పండుగను తొమ్మిది రోజులు జరుపుకుంటారని తెలిపారు. ఈ తీజ్‌ను ప్రభుత్వం అధికారిక పండువగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులపై వివక్ష చూపిస్తుందని ఆరోపించారు. గిరిజనులను పోడు భూముల నుండి తరిమేస్తున్నారని, గిరిజన బంధు పథకం హామీని తుంగలో తొక్కారని మండిపడ్డారు. గిరిజన విశ్వ విద్యాలయం సాధించడంలో, అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడంలో సీఎం కేసీఆర్ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. గిరిజన ద్రోహి కేసీఆర్ అని, గిరిజన వ్యతిరేకి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2014 మార్చి 31 నాటికి అటవీ హక్కు చట్టం, 2006 కింద గిరిజనులకు 8,09,059 ఎకరాలకు పోడు పట్టాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్టీల జనాభా నిష్పత్తికి సమానమైన బడ్జెట్ కేటాయింపులను అందించడానికి 1975లోనే గిరిజన ఉప ప్రణాళికను ప్రారంభించిందని తెలిపారు. ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎస్టీ సెల్ చైర్మన్ రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, నర్సింహా యాదవ్, వేణు యాదవ్, మంజుల రెడ్డి బద్రీనాథ్ గుప్త, సుధీర్ రెడ్డి, నిర్వాహకులు బద్రి నాయక్, కిషన్ నాయక్, దీప్ల నాయక్, గణేష్ నాయక్, రాజు నాయక్, రాంబాబు నాయక్, వెంకట్రామ్, కుమార్, బిచ్చా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు ఐవీఎఫ్ అండ

- ఉప్పల శ్రీనివాస గుప్త





నవతెలంగాణ-నాగోల్

నిరుపేద విద్యార్థులకు ఫీజులు, నోటు పుస్తకాలు తదితర రూపాలలో సహాయ సహకారాలను అందిస్తూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధి రామంతాపూర్ లక్ష్మీనారాయణ నగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో ఐవీఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస గుప్త మాట్లాడుతూ 130 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. చదువుకోవాలని ఆసక్తి ఉన్నప్పటికీ.. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వలన చాలా మంది పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే అలాంటి వారికి ఫీజులు, ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలను అందజేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు పాండయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేష్, ఐవీఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక చైర్మన్ జొన్నగిరి శ్రీనివాస్ గుప్తా, ఐవీఎఫ్ నాయకులు, సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా యాదవ మహాసభ
ఉపాధ్యక్షులుగా అనిల్ కుమార్ యాదవ్



నవతెలంగాణ - మీర్ పేట్

అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా యాదవ మహాసభ కార్యవర్గ సమావేశంలో గురువారం రాష్ట్ర అధ్యక్షుడు మరిపల్లి అంజయ్య నియామక పత్రాన్ని అనిల్ కుమార్ యాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరి సహకారంతోనే యాదవుల అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కసారమోని మల్లేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు బర్ల జగదీశ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నడికుడి రఘునాథ్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్, కమిటీ సభ్యులు దేవన మొని శ్రీనివాస్ యాదవ్, గుమ్మా రామకృష్ణ యాదవ్, చందు యాదవ్, ఏనుగుల శివా యాదవ్, గనేశ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, జక్కుల గోపాల్ యాదవ్, సుధాకర్ యాదవ్ సూదీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి'

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దీర్ఘకాలికంగా ఉన్న విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం గురువారం తపస్ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లక్డీకాపూల్‌లోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర సన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి తపస్ జిల్లా అధ్య క్షుడు బి.తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు దామోదర్, ఉషారాణి, జిల్లా నాయ కులు వీరకుమార్, లక్ష్మణ్‌నాయక్, రజనీదేవి కలిసి వినతిపత్రం అందించారు.

స్వతంత్ర్య సమరయోధులను స్మరించుకుందాం..

- సింగిల్ విండో మాజీ చైర్మెన్ కొలను శంకర్ రెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

స్వతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని బాలాపూర్ మాజీ సింగిల్ విండో ఛైర్మెన్, అమృత్ మహోత్సవాల మహేశ్వరం నియోజకవర్గం కో ఆర్డినేటర్ కొలను శంకర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మీర్‌పేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా.. కేంద్ర ప్రభుత్వం 'అజాదిక అమృత్ మహోత్సవం' లో 'మన దేశం-మన మట్టి' కార్యక్రమంలో భాగంగా దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరిస్తూ మట్టిని పూజించాలన్నారు. ఈ నెల 11,12వ తేదీలలో అమరవీరుల కుటుంబాలను గుర్తించి.. సమున్నతంగా సత్కరించాలని చెప్పారు. 13 నుంచి15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు. 16 నుండి 20వ తేదీ వరకు ప్రతి గ్రామంలో మట్టిని తీసుకొని దేవాలయాల్లో పూజించాలని పిలుపునిచ్చారు.

అనంతరం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహా మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, సూల ప్రభాకర్, యాదగిరి యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిషేధిత ఆక్సిటోసిన్ల ఇంజక్షన్ అమ్మకాలు



నవతెలంగాణ - సంతోష్‌నగర్

అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్ద అంబర్ పేటలో పశువుల దాణా కుట్టి అమ్మకపు దాణా, జిల్లాలోని పశువుల దాణా దుకాణాలలో బర్లు, ఆవుల నుండి అధికంగా పాలు పితకడం కోసం అక్రమంగా నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజక్షన్ అమ్ముతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న జిల్లా ఔషద నియంత్రణ డిపార్టిమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజుమ్ అబీదా ఆధ్వర్యంలో గురువారం ముగ్గురు డ్రగ్స్ ఇన్స్పెక్టర్స్ లైనశ్రీ రవికుమార్, ఎల్.రాజు, నాగరాజుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజక్షన్‌లను వారు స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజక్షన్లను హయత్ నగర్ కోర్టులో అందజేశారు. ఈ నిషేధిత ఆక్సిటోసిన్ శాంపిల్స్‌లను డ్రగ్స్ కంట్రోల్ లేబోరెటరికి పంపించినట్టు పోలీసులు తెలిపారు. అక్రమ నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజక్షన్ల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

నాలుగేండ్ల తర్వాత కుటుంబం చెంతకు నాగేశ్వరరావు



నవతెలంగాణ - బడంగ్ పేట్

హైదరాబాద్ నేరేడ్‌మేట్‌లోని భగత్ సింగ్ నగర్ కాలనీకి చెందిన నాగేశ్వర రావు మతిస్థిమితం సరిగ్గా లేక నాలుగేండ్ల కిందట తప్పిపోయాడు. అతని కోసం కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఫలితం లేదు. అయితే మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో ఉన్న నాగేశ్వరరావు గురించిన సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా అతని అన్నయ్య బత్తిని శ్రీనివాస్, కుటుంబ సభ్యులు తెలుసుకున్నారు. దీంతో గురువారం వారు నాదర్ గుల్ మాతృదేవోభవ అనాథ ఆశ్రమం వ్యవస్థాపకుడు గట్టు గిరిని సంప్రదించారు. ఈ సందర్భంగా గట్టు గిరి మాట్లాడుతూ 2020 ఫిబ్రవరి నెలలో మాసిన బట్టలు,పెరిగిన జుట్టు, గడ్డంతో బడంగ్ పేట్ ప్రాంతంలో నాగేశ్వరరావును చూశామని తెలిపారు. అతనిని మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి తీసుకొచ్చి ఆశ్రయం కల్పించినట్లు చెప్పారు. పెరిగిన జుట్టు, గడ్డాన్ని తొలగించి అన్నిరకాల వసతులు అందిస్తూ.. మానసిక వైద్యాన్ని అందించామని చెప్పారు. నాగేశ్వరరావును ఆదిబట్ల పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ డి. కృష్ణయ్య సమక్షంలో అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. తర్వాత నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు గట్టు గిరికి కృతజ్ఞతలు తెలిపారు.

వృత్తి నైపుణ్యతను పెంచుకోవాలి

- రాచకొండ డీసీపీ సాయిశ్రీ



నవతెలంగాణ -వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యతను పెంచుకోవాలని రాచకొండ డీసీపీ సాయి శ్రీ సూచించారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ కానిస్టేబుల్స్ విశ్రాంతి గదిని గురువారం ఏసీపీ భీం రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా విశ్రాంతి గదిని కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విశ్రాంతి గది ఏర్పాటుకు నాంది పలికిన వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డికి, సహకరించిన దాత రవి కాంత్‌లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డిటెక్టివ్ సీఐ వెంకట్, అడ్మిన్ ఎస్ఐ రవి, ఎస్ఐలు ఏడుకొండలు, మాధవరెడ్డి, జగన్, నర్సింగ్ రాథోడ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - నాగోల్

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నాగోల్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. నాగోల్ డివిజన్‌లోని జైపూర్ కాలనీలో కాలనీ పెద్దలు, యువత, స్వయం సహాయక సంఘాలతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, 100 డయల్స్‌లో ముఖ్యమైనవి, సీసీ కెమెరాలు తదితర అంశాలపై వారికి సీఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ టి.శ్రీనివాస్, జైపూర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్యామల యాదగిరి, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దావుద్ ఖాన్ గూడ దళితులకు కాంగ్రెస్ మద్దతు : ప్రభాకర్ రెడ్డి

ఫొటో 2



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని దావుద్ ఖాన్ గూడలోని దళితుల భూములు వారికి దక్కేవరకూ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధి మల్లాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బాల్ లింగని జంగయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. పది రోజులుగా బడంగ్ పేట్ దళితులు మా భూమి మాకే ఇవ్వాలని కోరుతూ దీక్ష చేస్తున్న వారికి మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలపై బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆరోపణలు చేయడం అర్థరహితమన్నారు. దావత్ ఖాన్ గూడ సర్వే నెం.2లో ఆనాడు సుమారు 5 ఎకరాల భూమిని పేదలకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అని గుర్తుచేశారు. మేయర్ పారిజాత నర్సింహారెడ్డి స్కెచ్ తోనే భూమి సమస్య పరిష్కారం కావడం లేదని మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు.

కౌన్సిల్ ఒక నిర్ణయం చేసే ముందు ఒక్క మేయర్ మాత్రమే తీసుకోరని..మేయర్ ప్రతిపాదన చేస్తే కౌన్సిల్ తీర్మానం చేస్తుందని, అందులో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలకు చెందిన కార్పొరేటర్లు ఉన్నారన్న విషయం కూడా తెలుసుకోవాలన్నారు. అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బడంగ్‌పేట్, నాదర్ గుల్ ప్రాంతాలు ఎంత అభివృద్ధి చెందాయో చూడాలన్నారు. అప్పుడు అన్ని పార్టీల అనుమతితో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రెడ్డి గ్రంథాలయం ఎదురుగా ఉన్న స్థలంలో పట్టాలు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎందుకు మరిచారో బాధితులకు వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, నాయకులు గట్టు బాలక్రిష్ణ, టేకుల సుధాకర్ రెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్ : దేప భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎలక్షన్స్ వస్తున్నాయని ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టడానికి దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి అని వివిధ రకాల పేర్ల దరఖాస్తులతో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్‌లో గురువారం గృహలక్ష్మి పథకం దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుకొని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళితే..మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్ళాలని అధికారులు సైతం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అర్హులైన వారందరికీ సకాలంలో తొలి విడతలోనే నిధులను అందజేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని.. పేదలకు అండగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుళ్ళ శివ ప్రసాద్, రాష్ట్ర యువజన నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్, జనరల్ సెక్రటరి ఇమ్రాన్ అలీ, తాండ్ర భాస్కర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి

- కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్



నవతెలంగాణ-జవహర్ నగర్

పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని 3వ డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా. శ్రీనివాస్ అన్నారు 3వ డివిజన్‌లో మహిళలకు మొక్కలు అందజేసిన కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 5 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని చెప్పారు 9వ విడత హరితహారం కార్యక్రమంలో 3వ డివిజన్ అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, హసీనా, శారదా, బాలమణి, మంగ, పద్మ, డివిజన్ మహిళాలు పాల్గొన్నారు.

గుండె చికిత్సకు ఎల్ఓసీ లెటర్ అందజేసిన చైర్మెన్



నవతెలంగాణ-శామీర్‌పేట

ఆపదలో ఉన్న వారికి తెలంగాణ ప్రభుత్వం అపన్నాహస్తం అందించి అక్కున చేర్చుకుని ఆదుకుంటుందని తూంకుంట మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హాకింపేట్‌కు చెందిన రాజేందర్ యాదవ్ 6 ఏండ్ల కుమార్తె గత కొంతకాలంగా గుండె సమస్యతో బాధపడుతోంది. చికిత్స నిమిత్తం పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్‌లో చేర్పించారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని కారంగుల రాజేశ్వర్ రావు దష్టికి తీసుకురావడంతో వారు మంత్రి ద్వారా ప్రభుత్వ సహకారంతో లక్ష రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించి గురువారం వారికి అందజేశారు.

సంక్షేమంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- మూఢుచింతలపల్లి మండలంలో మంత్రి పర్యటన
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

అభివృద్ధి సంక్షేమంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మూఢుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ కొల్తూరు, ఉద్దేమర్రి, నారాయణపూర్, పోతారం గ్రామాలలో గురువారం మంత్రి పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా జగంగూడ గ్రామంలో రూ. 70 లక్షల 75వేల రూపాయలతో డ్రయినేజ్ పనులు, కొల్తూరు గ్రామంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ఉద్దేమర్రి గ్రామంలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంజూరు అయినా షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి (17) చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నానని అదేవిధంగా గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న ఆలయాలు, రోడ్డులేని చోట సొంత నిధులతో సీసీ రోడ్డులు నిర్మాణం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు పనులను రేపటి నుండి ప్రారంభిస్తామని తెలిపారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు...

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివద్ధిని చూసి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మూఢుచింతలపల్లి మండలంలోని కొల్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో వార్డు సభ్యులు నర్సమ్మ , నాయకులు నర్సింలు, రవి, సురేష్, కష్ణ దండు యాదగిరి, సురేష్,బాబు, ఉద్దెమర్రి మధు, ఉద్దెమర్రి బాలమురళి, గడం పురుషోత్తం, హిల్సన్ తోపాటు 20మంది ఉన్నారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, ఎంపీపీ హారిక మురళి గౌడ్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీలు, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, హరి మోహన్ రెడ్డి, రామచంద్రయ్య, అనురాధ రవీందర్ రెడ్డి ఉపసర్పంచులు బుద్ధి శ్రీనివాస్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి ఆశా వర్కర్ల వినతి

సిటీబ్యూరో/మేడ్చల్ : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.21 వేలు చెల్లించాలని బీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ కోరారు. గురువారం ఆశావర్కర్లతో కలిసి కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసి ఆశాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కొన్నేండ్లుగా వేతనమెంతనో తెలియకుండానే విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోవాలని కోరుతున్నట్టు తెలిపారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అధిక పనిభారం తగ్గించాలని, ఫిక్స్‌డ్ వేతనం, ఆరోగ్య బీమా అమలు చేయానే పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం మంత్రితోపాటు మేడ్చల్-మల్కాజిగిరి డీఎంహెచ్ఓ అందజేసినట్టు తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల మారయ్య, ఆశా వర్కర్లు మహాలక్ష్మీ, ఎస్.పద్మ, లక్ష్మీ, దుర్గా బాయ్, మాధవి, సబిత, రజిత, పుష్ప, ప్రేమలత, ఎన్.పద్మ, అనూష, వసంత, సుభాషిని, విమల, రాణి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికే పాదయాత్ర

- ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మీకోసం పాదయాత్రగా వస్తున్నానని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. గురువారం 22వ రోజు పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా హబ్సిగూడా డివిజన్ పరిధిలోని విశాల్ మార్ట్, గణేష్ నగర్, పీఎస్ కాలనీ, గుప్తా గార్డెన్, గోఖలే నగర్, మధురానగర్, శ్రీనివాసపురం, కామాక్షిపురం నవరంగ్ గుడా, కాలనీ, బస్తీలలో మాజీ కార్పొరేటర్‌తో కలిసి ఆయన పర్యటించారు. నేరుగా ప్రజలతో మమేకం అవుతూ ప్రజలు సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులతో పరిష్కారానికి బాటలు వేశారు. గణేష్ నగర్‌లో డ్రయినేజీ వ్యవస్థను ఆధునికరించాలని, పారిశుధ్య నిర్వహణ చేయించాలని, రోడ్లపై వర్షపు నీరు నిలువ లేకుండా చేయాలని, గుప్త గార్డెన్ సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్, నవరంగూడ, డ్రయినేజీ మ్యాన్ హెూల్ కవర్స్ మార్చాలని, రోడ్లపై వేసిన చెత్త చెదారం తొలగించాలని, విద్యుత్ స్తంభాలు పక్కకు జరపాలని, శ్రీనివాస పురంలో బీటీ రోడ్డు ప్యాచ్ వర్క్‌లు చెయ్యాలని, సీసీ రోడ్లు వేయాలని, శ్రీనివాసపురంలోని సాయిరాం కాన్వెంట్ స్కూల్ పరిధిలో చెట్టు కొమ్మలను తొలగించాలని, విద్యుత్ దీపాలు వేయించాలని, ఎమ్మెల్యేకు పలువురు వినతి పత్రాలు అందజేశారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సాయిరాం స్కూల్లో హరితహారంలో భాగంగా విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు, అదేవిధంగా వెంకట్ రెడ్డి నగర్‌లో రూ. 33 లక్షల వ్యయంతో 300 ఎం.ఎం.డయ సివరేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. శ్రీనివాస్ రెడ్డి, జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, దప్పు గిరిబాబు , మేకల ముత్యంరెడ్డి, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

రోడ్డు పక్కనే దహన సంస్కారాలు

- గుండ్లపోచంపల్లిలోని సుతారిగూడెంలో ఘటన



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సుతారిగూడెం గ్రామంలో రోడ్డు పక్కన దహన సంస్కారాలు నిర్వహించిన ఘటన చర్చనీయాంశమైంది. ఇది సిగ్గుచేటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళ్తే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గురువారం మరణించడంతో వైకుంఠ దామం లేకపోవడంతో రోడ్డు పక్కనే దహన సంస్కారాలు గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూకొన్ని సంవత్సరాలుగా తమ గ్రామంలో వైకుంఠదామం ఏర్పాటు చేయాలని అధికారులకు,ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఎలాంటి ఫలితం లేకపోయిందన్నారు. రోడ్డు పక్కన అంత్యక్రియలు నిర్వహించడం పట్ల పలువురు వాహనదారులు విస్మయానికి గురయ్యారు. అయితే పల్లెల్లో, పట్టణాల్లో వైకుంఠదామాలను గొప్పగా ఏర్పాటు చేశామని చెబుతున్న ప్రభుత్వ పెద్దలు మంత్రి మల్లారెడ్డి తన సొంత ఇలాకాలో వైకుంఠ ధామం ఏర్పాటు చేయకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి మల్లారెడ్డి ఈ విషయంలో జోక్యం చేసుకొని రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో మాట్లాడి సుతారి గూడ గ్రామంలో వైకుంఠ దామన్ని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

సర్వేలో 'పీర్జాదిగూడ' అగ్ర స్థానంలో నిలవాలి

- పీర్జాదిగూడ మేయర్ జక్కవెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

స్వచ్ఛ సర్వేక్షణ్ -2023 పోటీల కోసం జరుగుతున్న సర్వేలో నగర ప్రజలు పాల్గొనేలా అవగాహన కల్పించి కార్పొరేషన్‌ను అగ్రస్థానంలో నిలిచేలా చూడాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్-2023 సిటిజన్ ఫీడ్ బ్యాక్ సర్వే పై మేయర్ అధ్యక్షతన అధికారులు, వార్డ్ అధికారులు,కార్పొరేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో ఇప్పటి వరకు ఎంతమంది ఈ ఫీడ్ బ్యాక్ సర్వేలో పాల్గొన్నారు? ఏ ఏ అంశాల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు? మౌలిక సదుపాయాల కల్పన ఆవశ్యకత? మొదలైన అంశాలను ఆరా తీశారు. కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన స్వచ్ఛ పబ్లిక్ టాయిలెట్స్, అర్‌అర్‌అర్ సెంటర్ల వినియోగం, తడి,పొడి,హాని కారక చెత్త వేరుగా సేకరించడం, నిర్వహణ, కాలువలు, నాలాలు, పరిసరాల పరిశుభ్రత మొదలైన అంశాలపై ప్రజలకు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, వార్డ్ ఆఫీసర్లకు వివరిస్తూ ప్రజలతో మమేకమై సర్వే పట్ల వారికి అవగాహన కల్పిస్తుండటంతో ప్రజలు స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో స్వచ్ఛందంగా పాల్గొంటూ దేశంలోనే స్వచ్ఛ నగరాల జాబితాలో పీర్జాదిగూడ నగరాన్ని అగ్రస్థానంలో నిలపడానికి కషి చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్వే ముగింపునకు కొద్ది రోజులే మిగిలి ఉండటంతో నగరంలోని ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో పాల్గొనే విధంగా కార్యాచరణ రూపొందించి దిశానిర్దేశం చేయడంతో పాటు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు, సవరణ చేసుకోవడం, ఆధార్ అనుసంధానం మొదలైన అంశాల పట్ల ప్రజలకు అవ గాహన కల్పించడం వంటివి యుద్ధప్రాతిపదకన చేపట్ట వలసి ఉందని బూత్ లెవల్ ఆఫీసర్లకు, అధికారులకు సూచించారు. డీఈఈ శ్రీనివాస్, అర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి, ఏఈ బిక్షపతి,వార్డ్, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు,అర్పీ లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

నవతెలంగాణ-జవహర్ నగర్



సర్కారు భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ హెచ్చరించారు. గురువారం కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన ఇండ్లను జేసీబీ సాయంతో కూల్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదన్నారు. అమాయక ప్రజలకు ప్లాట్లు కట్టబెడుతూ మోసాలకు పాల్పడుతున్న వారిని వదిలేది లేదని అన్నారు. ఇకపై అక్రమ నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనపై సమీక్ష

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ జీ.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం నగర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగనవాడీ కేంద్రాల ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అక్కడ అందుతున్న మౌలిక సదుపాయాల కల్పన, స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి సెంటర్లలో అవసరమైన సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,డీఈఈ శారదా పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో సీడీఎంఏ కమిషనర్ పర్యటన



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పరిధిలో జరుగుతున్న సమీకత మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీడీఏంఏ కమిషనర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం బోడుప్పల్ నగర పరిధిలో పర్యటించిన ఆమె మాట్లాడుతూ నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని హంగులతో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సమీకత మార్కెట్ నిర్మాణంలో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా నిర్మాణం పూర్తి చెయ్యాలని గుత్తేదారుకు సూచించారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలోని తల్లిదండ్రులను కోల్పోయి సంరక్షకుల ఆధీనంలో ఉంటున్న వారి వివరాలను గుర్తించేందుకు చేపట్టిన అన్ లైన్ సర్వేను నగర పరిధిలోని 24 వ డివిజన్ లో పరిశీలించారు. ఈ సర్వే పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చెయ్యాలని సూచిం చారు. అంతకు ముందు నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి,కమిషనర్ జీ.వేణుగోపాల్ రెడ్డి లు సీడీఏం కమిషనర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీఈఈ బాల మురళి,కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జాన్ పాల్, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఎస్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కాప్రా

లెక్చరర్లకు వేతనాలు ఇవ్వకుండా వేధిస్తున్న సీఎంఎస్ కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ప్రయివేటు టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి డీఐఈఓ కిషన్‌కు మెమొరాండం అందజేశారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఈసీఐఎల్ లో గల సీఎంఎస్ జూనియర్ కాలేజ్ యాజమాన్యం లెక్చరర్లకు వేతనాలు ఇవ్వకుండా వేధించడం అన్యాయం అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లెక్చరర్లను పనిచేయించుకొని అడ్మిషన్స్ వచ్చాక ఇక అవసరం లేదని 2 లేదా 3 నెలలు వేతనాలు ఇవ్వకుండా బయటికి బలవంతంగా గెంటి వేస్తున్నారని తెలిపారు. 2021 , 2022లో కొంత మందికి ఇవ్వకుండా అలా చేశారని... 2023 లో కూడా ముగ్గురికి వేతనాలు ఇవ్వకుండా బయటికి పంపారన్నారు. రవి, నరేష్ అనే ఇద్దరు లెక్చరర్లకు 2 నెలల వేతనం ఆపి వారిని వేధిస్తున్నారని... అలాగే లేడీ లెక్చరర్లను కూడా అలాగే చేశారని తెలిపారు. అలాగే నరహరి అనే లెక్చరర్‌ను రెండు సంవత్సరాలుగా సర్టిఫికెట్స్ కోసం ఆఫీస్ ల చుట్టూ తిప్పుకొని ఇంతవరకు ఇవ్వలేదని.. ఆ లెక్చరర్ బాధ వర్ణనాతీతంగా ఉందన్నారు. అంతే కాదు క్లాస్ లు చెప్పకుండా ఫీజులు వసూలు చేసి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వక వేధించడం మరీ మూర్ఖపు చర్య అని ఆయన అన్నారు. అందుకే వెంటనే ఈ కాలేజ్ పై చర్యలు తీసుకొని ఆ లెక్చరర్స్ వేతనాలు ఇప్పించాలని, లెక్చరర్‌లు, విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇప్పించాలని ఇంటర్ బోర్డు అధికారులను కోరారు. మెమొరాండం ఇచ్చిన వారిలో రాష్ట్ర కన్వీనర్‌తో పాటు రాష్ట్ర నాయకులు కె. విజయ్ కుమార్, జిల్లా నాయకులు నరేష్ లు ఉన్నారు.

జవహర్‌నగర్ అభివృద్ధికి అత్యధిక నిధులు

- మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ అభివద్ధికి అత్యధిక నిధులని కేటాయించడంతో సీఎం కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని, జవహర్ నగర్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం కార్పొరేషన్ లోని 22వ డివిజన్ కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నవరస గార్డెన్ కాలనీలో రూ. 5లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను మేయర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి కార్పొరేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి అత్యధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రతి కాలనీ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రగతి చెందుతున్నదని అన్నారు. గహలక్ష్మి పథకంతో పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాంచందర్, నాయకులు సాధిక్, సత్తయ్య, అశోక్, మధుస్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

డబిల్‌పూర్‌లో 'మేరా మట్టి మేరా దేశ్'

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో సర్పంచ్ గీత భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మట్టిక నమాన్ వీరోన్ క వందన్ కార్యక్రమంలో భాగంగా డబిల్‌పూర్ గ్రామంలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సంయుక్తంగా నిర్వహించే మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. చెట్లు ఉంటేనే పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని అన్నారు. చెట్లు ఎక్కువగా ఉండడం వల్ల వాయు కాలుష్యం పెరగకుండా మానవ జీవకోటికి మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనారాయణ,నాయకులు భాగ్యరెడ్డి,తలారి అశోక్, వార్డు సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన కృషి

- సీజీఆర్ఎఫ్ చైర్మెన్ ఎం జయరాజ



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన కృషిని అందించనున్నట్టు సీజీఆర్ఎఫ్ చైర్మెన్ ఎం జయరాజ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సమస్యల పరిష్కారాల కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 28 ఫిర్యాదులు అందజేశారు అనంతరం జయరాజ్ మాట్లాడుతూ వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. మున్సిపల్‌లో పలు గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఎన్నో ఉన్నాయని.. అధికారుల నిర్లక్ష్యంతో ఏ ఒక్క సమస్య పరిష్కారం కావడం లేదని పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ వాయిస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి రెడ్యా నాయక్, చింతల రాజశేఖర్, బీజేపీ నాయకులు కుమ్మిడి మైపాల్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఇచ్చిన ఫిర్యాదుల మేరకు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించినట్టు తెలిపారు. సీజీఆర్ఎఫ్ టెక్నికల్ మెంబర్ లలిత, ఫైనా న్స్ మెంబర్ శోభారాణి, జీ గజేందర్, డీఈ భాస్కర్ రావు, ఏడీ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

- తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-కీసర

పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కీసర మండలం లోని పంచాయతీ కార్మికులకు బియ్యం, నిత్యావసర సరుకులను తీన్మార్ మల్లన్న పంపిణీ చేశారు. మండలంలోని 10 గ్రామాలకు చెందిన సుమారు 150 మందికి 25 కిలోల బియ్యం, బ్యాగులు, తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు తీన్మార్ మల్లన్న అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి పంచాయతీరాజ్ శాఖకు అవార్డులు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటున్నదని.. దానికి పంచాయతీ కార్మికుల శ్రమ, కష్టార్జిత ఫలితమేనన్నాను. మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి కి కనీసం పంచాయతీ కార్మికుల కష్టాలు తెలవకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పంచాయతీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా నెరవేర్చాల్సిందేనన్నారు. కార్మికుల కష్టాలు తెలిసిన వాడిగా సమ్మెకు సంఘీభావం తెలిపానని, నేడు మీ కుటుంబాలకు సహాయం చేయాలని తీన్మార్ మల్లన్న టీం సభ్యుల సూచనల మేరకు బియ్యం నిత్య సరుకుల పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి కష్టం తెలిసిన వాడిగా వాటి పరిష్కారం కోసం ఇంటి బిడ్డగా పోరాడుతానని విశ్వసించాలన్నారు. అంగూటి పాలనలో మేడ్చల్ ప్రజలు అగమైపోయారని త్వరలోనే విముక్తి కల్పిస్తానని హామీ ఇస్తున్నానన్నారు. తీన్మార్ మల్లన్న పంచాయతీ కార్మికులకు అందించిన బియ్యం, నిత్యావసర సరుకులకు కార్మికులు, కార్మిక యూనియన్ నాయకులు సంతప్తి వ్యక్తం చేస్తూ మల్లన్న మేడ్చల్ ప్రజల ఆశాజ్యోతిగా వెలుగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీం సభ్యులు వెంకట్ రెడ్డి, గణేష్(కీసర), గంగాధరి భానుచందర్, సుంకరి సందీప్, మొరుగు నవీన్, మైలారం మహేష్, పోచబోయిన మోహన్ ఉపేందర్, బీజేపీ కీసర గ్రామ శాఖ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ రెడ్డి, ఏఐఎఫ్‌టియూ నాయకులు శివబాబు, సుధాకర్ లతో పాటు మల్లన్న అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్టీయూ నుంచి సీఐటీయూలో చేరిన మేడ్చల్ ఆర్పీలు

నవతెలంగాణ- మేడ్చల్

బీఆర్టీయూ యూనియన్ నుంచి సీఐటీయూలో మేడ్చల్ మండలనికి చెందిన ఆర్పీలు గురువారం సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ సేవలు అందిస్తున్న మున్సి పాలిటీలలో పనిచేసే రిసోర్స్ పర్సన్‌లకు కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.4 వేలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి యూనిఫామ్,ఈఎస్ఐ,పీ ఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.మున్సిపాలిటీలలో పారిశుధ్య పనులతో పాటు అనేక సేవలకు వీరిని వాడుకుంటునట్లు తెలిపారు.కార్యక్రమంలో మేడ్చల్ మండల ఆర్పిలు మంగమ్మా, లోలాక్షి,బాలమణి స్వప్న, నిర్మల, జయమ్మ, లావణ్య ,సుకన్య తదితరులు పాల్గొన్నారు.

తీజ్ ఉత్సావాల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కైలాసగిరి బంజారా అసోసియేషన్ మీర్ పేట్ హెచ్‌బీ కాలనీ సోదరుల ఆహ్వానం మేరకు తీజ్ పండుగ ఉత్సావాల్లో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొనగా బంజారా సోదర సోదరీ మణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సేవాలాల్ మహా రాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్,రాందాస్,కాలనీ మాజీ ప్రెసిడెంట్ బాల రాజు,రామ కష్ణ, విరవాత్ విద్యా నాయక్,తుక నాయక్,హేమ నాయక్, లింగా నాయక్, పవన్ కళ్యాణ్ నాయక్, శ్రీను నాయక్,గణేశ్ నాయక్,నవీన్ బంజారా సోదర సోదరీ మణులు పాల్గొన్నారు.



డా. ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ పర్యటనకు వచ్చిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేయర్‌తో పాటు డివిజన్ లో పర్యటించి స్థానికంగా ఉన్న నాలాలు, రోడ్లు, పలు సమస్యలను మేయర్‌కు వివరించి త్వరితగతిన తమ డివిజన్ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరగా.. సానుకూ లంగా స్పందించిన మేయర్ త్వరలో డివిజన్ సమస్యలన్నింటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి కి డివిజన్ వాసుల తరపున కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేశారు. నవతెలంగాణ-కాప్రా

నేడు మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి పర్యటన

నవతెలంగాణ - మేడ్చల్

మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మంత్రి మల్లారెడ్డి పర్యటించనున్నారని బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మునీరాబాద్, పూడూరు, రాజబొల్లారం, రాజబొల్లారం తండా గ్రామాలలో మంత్రి పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకోనున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ- కూకట్‌పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ మహిళ మోర్చ అధ్యక్షురాలు వీరంగంటి జ్యోతి, జగదీష్, ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. క్యాంప్ కార్యాలయంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే, కోఆర్డినేటర్ సతీష్ అరోరా స్వాగతించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే చేసిన అభివృధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరామని జ్యోతి తెలిపారు.

ఎమ్మెల్యే గాంధీని కలిసిన అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



1 క్వింటాల్‌కు రూ.140లు రేషన్ డీలర్లకు కమిషన్ పెంచిన సందర్భంగా గురువారం బాలానగర్ సర్కిల్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం, కేసీఆర్ మంత్రి కేటీఆర్ లకు పత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన గుప్తా, మధు సూదన్ యాదవ్, బాబు,శ్రీనివాస్ రెడ్డి, అశోక్, వీరంజనేయ చారీ, కుమారి, సోమయ్య పూర్ణ, సునీల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వరాల జల్లులు కురిపిస్తున్న సీఎం కేసీఆర్

- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
- వీఆర్ఏలకు ప్రభుత ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారికి వరాల జల్లులు కురిపిస్తున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉండటం ప్రభుత్వ ఉద్యోగులు చేసుకున్న అదృష్టం అన్నారు. గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో "నిన్నటి గ్రామ రెవెన్యూ సహాయకులు-నేటి ప్రభుత్వ ఉద్యోగులు" అనే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 131 మంది వీఆర్ఏలకు మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ ప్రజలు, ఉద్యోగుల శ్రేయస్సు కోసం పరితపిస్తుంటారనీ, అలాంటి సీఎం ఉండటం ప్రభుత్వ ఉద్యోగుల అదృష్టమన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులను సీఎం కేసీఆర్ ఎంతో పెద్ద మనస్సుతో వీఆర్ఏలుగా నియామకాలు చేస్తూ ప్రభుత్వంలో విలీనం చేసినట్టు తెలిపారు. గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహించిన సమయంలో రూ.11,500 వేతనం ఉండగా ప్రస్తుతం వీఆర్ఏలుగా ప్రభుత్వంలో విలీనం చేసినందున ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనం, ఇతర సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్నట్టు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇలాంటి గొప్ప నిర్ణయాలు తీసుకోలేదన్నారు. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర రోడ్డు



రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ)ని ప్రభుత్వంలో కలిపారని ప్రస్తుతం గ్రామ రెవెన్యూ సహాయకులను వీఆర్ఏలుగా నియమిస్తూ వారికి ప్రభుత్వంలో విలీనం చేయడం సీఎం కేసీఆర్ పెద్ద మనస్సుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ప్రస్తుతం వీఆర్ఏల జీవన ప్రమాణాలు ఎంతో మారుతాయన్నారు. నూతనంగా నియామకమైన వీఆర్ఏలు వారి విధులను సక్రమంగా నిర్వహించి జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 81 ద్వారా వారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేట్, హెల్పర్‌లు, వార్డు మెంబర్లుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 225 మంది వీఆర్ఏలకు గాను జిల్లాలో 61 ఏండ్లు పూర్తి చేసుకున్న 56 మందికి వీఆర్ఏల కోసం త్వరలోనే ఆదేశాలు రానున్నాయని వారికి కూడా విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాల నియామకం చేపడుతామని చెప్పారు. ఈ నియామకంలో ప్రస్తుతం రెవెన్యూ శాఖకు చెందిన 72 మంది, ఎంఏయూడీకి 6, ఇరిగేషన్‌లో 22 మంది, మిషన్ భగీరథలో 30 మంది, స్టేట్ టాక్సెస్ డిపార్ట్మెంట్‌లో ఒకరు ఉన్నట్టు చెప్పారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన వారిలో ఒకరు యాదాద్రి-భువనగిరి జిల్లాకు వెళ్ళగా 37 మంది హైదరాబాద్ వెళ్లినట్టు తెలిపారు. ఇతర జిల్లాల నుంచి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు 173 మంది వచ్చారని, వారిలో జనగామ జిల్లాకు చెందిన వారు 10, కామారెడ్డి జిల్లాకు చెందిన వారు 146 మంది, నల్గొండ జిల్లా నుంచి 14 మంది, కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, కలెక్టరేట్ ఏవో రాంమోహన్జిల్లా, స్థాయి అధికారులు, తహశీల్దార్లు, వీఆర్ఏలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

98వ రోజు ఎమ్మెల్యే కె. పి. వివేకానంద్ పర్యటన...



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ పరిధిలో 98వ రోజు సూరారం విశ్వకర్మ కాలనీలో "ప్రగతి యాత్ర"లో భాగంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీలో పాద యాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే అక్కడి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా గడిచిన ఏండ్లలో రూ.3కోట్ల 88 లక్షలతో బస్తీల్లో భూగర్భ డ్రయినేజీ, మంచినీటి సరఫరా, సీసీ రోడ్ల అభివృద్ధికి కృషి చేసినందుకు ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రూ.48లక్షల వ్యయంతో చేపడుతున్న అంతర్గత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకోకరావాలి అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి ఎలాంటి నిధుల కొరత లేకుండా అభివృద్ధి కొనసాగిస్తున్నం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ. గోవర్ధన్ గౌడ్, డిఈఈ శిరీష, ఏఈ సంపత్, స్థానిక డివిజన్ ఫిషరీస్ కో- ఆపరేటివ్ సొసైటీ ఛైర్మెన్ మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా మన్నే రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జనరల్ సెక్రెటారీ సిద్దిక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి : కార్పొరేటర్

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ పురంలోని ముస్లిం స్మశాన వాటిక, మదర్సాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడమే కాక, డివిజన్ పరిధిలో మృతి చెందిన పార్థివదేహాలకు దహన సంస్కారాలు చేసేందుకు, కనీస మౌలిక సౌకర్యాలకు నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నరనే విషయాన్ని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి రూ.1 కోటి రూపాయల నిధులు మంజూరు చేసినట్టు కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గురువారం స్థానిక ముస్లిం పెద్దలు, మదర్సా ప్రతినిధులతో కలిసి పనులను పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడు తూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి



త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జరుగుతున్న అభివృద్ధి పనుల దృష్ట్యా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్ కార్పొరేటర్ సతీష్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ. దేవి, ఏఈ. పవన్ రెడ్డి, ప్రెసిడెంట్ సయద్ ఇమ్రాన్, సయద్ షౌకతుల్లా_ఖాన్, సయద్ జీలాని, అయూమ్, సయద్ అన్వర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం



- సీఐటీయూ, ఏఐటీయూసీ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందామని సీఐటీయూ, ఏఐటీయూసీ పిలుపునిచ్చాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ఆగస్టు బుధ,గురువారంలో దేశవ్యాప్తంగా " మహాపడావ్ " లో భాగంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో సీఐటీయూ , ఏఐటీయూసీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హెూటల్ చౌరస్తా వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కీలుకాని లక్ష్మణ్, ఉమామహేష్ పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం 9 సంవత్సరాల నుండి దేశ సంపదను బడా కార్పొరేట్ దారులకు అప్పజెప్తూ దేశాన్ని అప్పుల పాలు చేసి, కార్మిక కర్షక చట్టాలను కార్పోరేట్లకు బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ దేశ సంపద అప్పచెప్పే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇంకొకపక్క దేశంలో ప్రజలందరికీ ఉమ్మడి పౌర స్మృతి ఉండాలని అంటున్న పాలకులు అదే తరుణంలో దేశ సంపదపై ప్రజలందరికీ సమాన హ క్కు కూడా కల్పించాలని అన్నారు. ఇంకోపక్క నిత్యవసర స రుకుల ధరలు పెంచుతూ పన్నుల పేరుతో పేదల బతుకులు ప్రశ్నార్థకం చేస్తున్నారని, మోడీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు క్విట్ ఇండియా ఉద్యమ వారసులుగా పోరాడాలని పేదల వ్యతిరేకమైన ప్రభుత్వాలను వెనక్కు పంపాలని, ఎన్నికల సమయంలో హడా వుడిగా స్కీముల పేరుతో లక్షల స్కాములు చేస్తున్న ప్రభు త్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. సీఐటీయూ నాయకులు దేవదానం, అంజ య్య, దుర్గా నాయక్, ఏఐటీయూసీ నాయకులు స్వామి, హరినాథ్, శ్రీనివాస్, సింగిరెడ్డి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్ల ప్రజలు విశ్వాసం చుపుతున్నారు

- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి



కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు విశ్వాసాన్ని కనపరుస్తున్నారని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని సరస్వతి టెంపుల్ కమాన్ నుండి 23వ రోజు కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం పాదయాత్రలో గురువారం రోజు గడప గడపకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సమస్యలు తెలుసుకు న్నారు. నంది కంటి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజీ ల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు పేద మధ్యతరగతి వాళ్లకు అందుబాటులో లేకుండా చేస్తున్నాయి అన్నారు. అటు కేంద్రం ఇటు రాష్ట్రం ఈ రెండు ప్రభుత్వాల ను వెంటనే గద్దె దించాలని ఆయన డిమాండ్ చేశారు. మరో మూడు నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే సామాన్యులకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటే ష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఉమేష్ సింగ్, బుచ్చిబాబు, సూర్య ప్రకాష్, మజీద్, ఆరిఫ్, మోయిన్, యాదగిరి, వేణు ముక్తర్, వాయిద్ వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం

- కార్పొరేటర్ జగన్
- ఘనంగా ఆంజనేయులు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్, భగత్ సింగ్ నగర్‌లో గల శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్, మేడ్చల్ జిల్లా ట్రస్మ ఉపాధ్యక్షులు, బిర్రు ఆంజనేయులు జన్మదిన వేడుకలు గురువారం ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు, పలు పాఠశాలల కరస్పాండెంట్లు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు పలువురు హాజరై కేకును కట్ చేయించి, శాలువాతో సన్మానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (నార్త్) జోన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, డిస్ట్రిక్ట్ గవర్నర్ రేస్ మల్లారెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మెన్ విద్యాసాగర్ రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకల సందర్భంగా పేదలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన పాఠశాల కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులును ప్రశంసించారు. అనంతరం పలు విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు చేయించుకున్న 300 మందికి వారు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు కే. రామేశ్వర్ రెడ్డి, ఫస్ట్ వైస్ గవర్నర్ లయన్ టీ.రాజేంద్రప్రసాద్, లయన్ డిసిఎస్ భూషణ్ రెడ్డి, లయన్ గూడూరు అరుణ్ కుమార్, లయన్ హరబిండ్ సింగ్, లయన్ కోనేరు కిషోర్, లయన్ వినోద్ జాదవ్, లయన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ ప్రెసిడెంట్ లయన్ భవనం శ్రీనివాస్ రెడ్డి, లయన్ కే.రమేష్ బాబు, లయన్ పాలడుగు కృష్ణ, క్యాన్సర్ అవేర్నెస్ డాక్టర్ సుఖేందర్, వైద్య బృందం డాక్టర్ ప్రవీణ, డాక్టర్ కే. కావ్యశ్రీ డాక్టర్ అంకి యమున, డాక్టర్ బత్తుల స్నేహపూజిత, డాక్టర్ ఆది చందన, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ ప్రవీణ్ రెడ్డి, కోల వెంకటేష్, బాలరాజ్ గౌడ్, ఇమ్రాన్,పాఠశాల ప్రిన్సిపాల్ బిర్రు శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగదు, నగల బ్యాగ్ లభ్యం



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

ఓ వ్యక్తి తన ప్రయాణంలో పోగొట్టుకున్న రూ.3000, 20 తులాల బంగా రాన్ని అల్వాల్ పోలీసులు రికవరీ చేసి బాధితుడికి అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి అల్వాల్‌కు చెందిన నారాయణరావు రిటైర్డ్ ఉద్యోగి. ఈ నెల 6వ తేది రాత్రి 7.55 గంటలకు తన కుటుంబ సభ్యులతో కలిసి లయోలా కళాశాల సమీపంలోని మీనాక్షి కాలనీ నుండి హెచ్ఎంటీ కాలనీలోని తన కుమార్తె ఇంటికి వెళుతుండగా, తన బ్యాగ్ పోగొట్టుకున్నాడు. దానిలో ఆరున్నర తులాల బంగారం చంద్రహారం, 3 జతల బ్యాంగిల్స్ 9 తులాలు,మరో 5 తులాల డైమండ్ రింగ్స్‌తో పాటు నికర నగదు రూ.3000ఉన్నాయి. మొత్తం 11 లక్షలు సొమ్ము పోయిందని బాధితుడు అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన అల్వాల్ ఎస్ హెచ్ఓ ఉపేందర్, డీఐ. ప్రమోద్ కుమార్ విచారణ చేపట్టారు. సీసీటీవి ఫుటేజ్, ఇతర మాన్యువల్ సమాచారం సహాయంతో పోయిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. గురువారం బాధితుడిని స్టేషన్ కు పిలిపించి ఆయనకు మొత్తం 20 తులాల బంగారు ఆభరణాలు, 3000 నగదును అందజేశారు. అల్వాల్ పోలీసులకు, సైబరాబాద్ పోలీసులకు బాధితు డు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అల్వాల్ ఎస్ హెచ్ఓ ఉపేందర్ మాట్లాడుతూ... ప్రయాణ సమయంలో ప్రయాణికులు తమ వస్తువులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జీహెచ్ఎంసీ కార్యాలయంలో లోపించిన పారిశుధ్యం



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

నగరం పరిశుభ్రంగా ఉండాలంటే, జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది, సంబంధిత అధికారులు తెల్లవారుజాము నుండి తమ విధులను నిర్వహించి నగరంలోని ఆయా ప్రాంతాలలో చెత్త, చెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా ఉంచుతారు. అయితే కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ కార్యాలయంలో చూస్తే చెత్త, చెదారంతో దుర్గంధంతో నిండి ఉంది. ప్రతీరోజు అన్ని శాఖల అధికారులు సిబ్బంది కార్యాలయానికి వచ్చి తమ విధుల్లో నిమగ్నమై ఉంటారు. కానీ తమ కార్యాలయంలో పడి ఉన్న చెత్త, చెదారాన్ని అపరిశుభ్రతను మాత్రం ఎవరు పట్టించుకోవట్లేదని తెలుస్తోంది. కార్యాలయంలో అప్పుడప్పుడు శునకాలు సైతం సంచరిస్తూ ఉంటాయని, కార్యాలయం బయట అయితే సరే, కనీసం ఆఫీసు లోపలైన పరిశుభ్రంగా ఉంచుకోవాలి కదా అని కార్యాలయానికి వచ్చిన పలువురు అంటున్నారు. ఇకనైనా సంబంధి.త అధికారులు స్పందిస్తే బాగుంటుందని పలువులు కోరుతున్నారు.

గృహ లక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగనుంది

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం పై ప్రజల్లో కొందరు అసత్య ప్రచారాలు చేస్తూండడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంటున్నాయని ప్రజలు అధైర్యం చెందవద్దని.. పథకం నిరంతరంగా కొనసాగనుందని నిజాంపేట్ మేయర్ నీల గోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మేయర్ అధ్యక్షతన, కమిషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్లతో కలిసి కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో గృహలక్ష్మి పథకం యొక్క వివరాల పై ప్రత్యేక సమావేశం జరిగింది. అనంతరం మేయర్ మాట్లాడుతూ దరఖాస్తుల విషయంలో ఆందోళ అవసరం లేదని, ఇండ్లులేని నిరుపేదల కోసం ఖాళీ స్థలం ఉండి సొంత ఇల్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం అందించే గృహలక్ష్మి కోసం దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న పాత ఇండ్లు కాని, స్థలాలకు కానీ దస్తావేజు పేపర్లు ఉండవు, కాబట్టి ఇంటి నంబర్ అయినా సరే, లేకుంటే ఖాళీ స్థలం ఉన్నా సరే, దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దీనికి నిర్దిష్ట గడువు లేదని జిల్లా కలెక్టర్‌కి సైతం దరఖాస్తులు పంపించవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ప్రతీ నియోజకవర్గానికి ప్రస్తుతం మొదటి దశలో 3వేల ఇండ్లు పూర్తి అయిన, తర్వాత రెండో దశలో ఇచ్చే గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కాబట్టి ఇండ్లు లేని పేదలు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదని దశల జిల్లా అర్హులైన పేదల ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి అమలు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, గాజుల సుజాత, కాసాని సుధాకర్ ముదిరాజ్, బాలాజీ నాయక్, ఎన్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీసీ వికాస్ సమితి ముఖ్య నాయకుల సమావేశం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



తెలంగాణ బీసీ వికాస సమితి అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తేళ్ల హరికృష్ణ, కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షులు సి.పండిత్ రావు ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి బీసీ కార్యాలయంలో నిర్వహించారు. బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో, నియో జకవర్గ స్థాయిలో కొందరికి బాధ్యతలు అప్పగించారు. వారు మాట్లాడుతూ ఎప్పుడు సమావేశం ఏర్పాటు చేసిన ప్రతి సమావేశానికి తప్పకుండా హాజరై తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ,బీసీ వాదాన్ని బలపరుస్తూ ముందుకు దూసుకు వెళుతున్న యంగ్ అండ్ డైనమిక్ బీసీ సోదరులకు కొన్ని ముఖ్య బాధ్యతలు అప్పగించడం జరిగింది. వారిలో సురేష్ కుమార్‌కి కూకట్‌పల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా, పి.శివకుమార్‌కి కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ వింగ్ సంయుక్త కార్యదర్శిగా, కూకట్‌పల్లి మూసాపేట్ డివిజన్ అధ్యక్షులుగా ఎం.రాజునీ నియమించి వారికి నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ ఫోర్స్ అధ్యక్షులు బింగి రాము, పి.యాదయ్య, ఎం.రాము, కరీం బాషా, శ్రీనివాస్, చిన్న నాయుడు పాల్గొన్నారు.

డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్‌లోని కోమటిబస్తీ, చిత్తారమ్మబస్తీ, పాత మీన హెూటల్ బస్తీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి గురువారం తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ మంచి నీరు, నిరంతర విద్యుత్, రోడ్లు, వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయని, ఇందులో ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. అయితే కొంతమంది లబ్ధిదారులకు పింఛన్లు రావడంలేదని ఫిర్యాదు చేయగా, వెంటనే సంబంధిత అధికారులకు లబ్ధిదారులకు పింఛన్లు అందేటట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే చిత్తరమ్మ బస్తీలోని మహిళలు దాదాపు రూ. 50 లక్షలు విలువ చేసే డబుల్ బెడ్ రూమ్‌లు ఈ ప్రాంతంలో కట్టించి ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ సంక్షేమ పథకాల విషయంలో కూడా లబ్ధిదారులందరికీ పథకాలను సక్రమంగా అందేటట్లు ఏర్పాట్లు చేస్తున్నారని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. కొంతమంది అసత్య ప్రచారాలు చేసి వారి పబ్బం గడుపుకుంటున్నారని అటువంటి వారి మాటలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మ వద్దని ప్రజలకు సూచించారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



- నారాయణ పాఠశాల ఏజీఎం. వైజయంతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే నాయకత్వ లక్షణా లు అలవర్చుకోవాలని అప్పుడే భవిష్యత్తులో సమాజంలో ఉన్నతులుగా ఎదుగుతారని చింతల్ బ్రాంచ్ నారాయణ పాఠశాల ఏజీఎం.వైజయంతి అన్నారు. గురువారం కుత్బు ల్లాపూర్ సర్కిల్ పరిధి చింతల్‌లోని (చింతల్ బ్రాంచ్) నారా యణ పాఠశాలలో విద్యార్థుల క్యాబినేట్ సంస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జీడిమెట్ల పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ విద్యార్థులు చదు వుతోపాటు క్రీడలు, శాస్త్ర, సాంకేతిక, రంగాలలో రాణించి నప్పుడే ఉన్నత శిఖరాలధిరోహిస్తారని ఆకాంక్షించారు. సం స్కృతి ,సాంప్రదాయాలు, సామాజిక విలువలు విద్యార్థులకు ఎంతో ముఖ్యమని నాయకత్వ లక్షణాలు వారిలోని సృజనా త్మకతను పెంపొందిస్తాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీ పడకుండా పనులు పూర్తి: కార్పొరేటర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని శాతవాహన నగర్‌లో, 36 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. వర్షపు నీరు నిలిచిపోవడం, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పెండింగ్ వర్క్స్ లేకుండా పనులన్నీ పూర్తి చేసి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, అందే నరసింహ, కృష్ణమూర్తి, మదన్మోహన్, పోశెట్టిగౌడ్, హనుమంతు రాజు, కెవిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.




పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి చేయూత

నవతెలంగాణ- నేరేడ్‌మెట్



పేద విద్యార్థుల విద్యకు అవసరమైన డబ్బులు రూ. 6,500 మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ అందచేశారు. డివిజన్‌కు చెందిన కలీం కూతురు సనా, కుమారుడు హాసన్‌ల విద్యాభ్యాసం కోసం ఒక్కొక్కరికి ప్రతి నెల రూ.900ల చొప్పున సంవత్సరం చెల్లిస్తానని చెప్పి, చెప్పిన మాట ప్రకారం తులసి సురేష్, ఫరీద్ భాయ్, బాలకృష్ణ గుప్తల ద్వారా బుక్స్ కోసం 6.500లను పంపించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా జగదీశ్ గౌడ్ హామీనిచ్చారు.



కూకట్‌పల్లి సర్కిల్ , ఆల్విన్ కాలని సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నేటి (శుక్రవారం) ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ .శరత్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. 11 కే వి ఫీడర్ నిర్వహణ చెట్ల కొమ్మలు కట్ చేసేందుకు గాను, ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, విజయ నగర్ కాలని, నవోదయ కాలని, శుభోదయ కాలని, మాధవి నగర్‌లలో అంతరాయం ఏర్పడుతుందని ,సబ్ స్టేషన్ ఏఈ .శరత్ బాబు తెలిపారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

డివిజన్ పరిధిలోని పీవిఎన్ కాలని సెయింట్ అనూస్ స్కూల్ దగ్గర నాలా స్లాబ్ పనులను కార్పొరేటర్ వైప్రేమ్ కుమార్ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్ కాలని వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనులు చేయనున్నట్లు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఎమ్మెల్యే ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్నతన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు, బ్లాంకెట్లు అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో



దుండిగల్‌లోని అరుంధతి హాస్పిటల్‌లోని రోగులకు జాతీయ సేవా పథకం ద్వారా మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు, బ్లాంకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ గ్రూప్ విద్యా సంస్థల కోశాధికారి మమతారెడ్డి పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సంధర్భంగా మర్రి మామతారెడ్డి మాట్లాడుతూ తమ అరుంధతీ హాస్పిటల్‌లో హాస్పిటల్ ఫౌండర్ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 450 బెడ్స్ కలిగి ఉండి, అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. సుమారు ఐదు వేలకు పైచిలుకు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేశామని తెలిపారు. జాతీయ సేవ పథకంలో భాగంగా తమ ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు రోగుల సౌకర్యార్థం వీల్ చైర్స్ కూడా అందించడం గొప్ప విషయం అని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఫార్మసీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ అరునాబ్ మాలిక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పవళ్లిక, అంజన సరస్వతి, అరుందతి హాస్పిటల్ డీన్ డాక్టర్ ఉదయ్ కుమార్, అరుంధతి హాస్పిటల్ ప్రతినిధులు, బాలాజీ గోగినేని, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం



నవతెలంగాణ-కీసర

కాలనీలల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాల్టీ పరిధిలోని వార్డ్ నెం.03 సిలికాన్ కాలనీలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో మాట్లాడి తాగు నీటి సమస్య తీర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ జి.రాజేందర్ కుమార్, వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్ ,కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ , పి.రవి కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ యం.సురమి, చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.అమరేందర్ రెడ్డి, జనరల్ మేనేజర్ పి.శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటి మేనేజర్ ఆర్. నాగరాజు , నాగారం డీఈఈ సుధర్శనం రఘు, మేనేజర్ ఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌ను హరిత వనంగా తీర్చిదిద్దుతా



నవతెలంగాణ-జవహర్‌నగర్

హరితహారంతో డివిజన్‌ను హరిత వనంగా తీర్చిదిద్దుతున్నానని, కాలనీ అంతటా చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం కలుగుతుందని కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. హరితహారంలో భాగంగా గురువారం కార్పొ రేషన్‌లోని 21వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే డివిజన్‌లో మౌలిక వసతులు కల్పిస్తూ సమస్యలులేని డివిజన్‌గా మార్చుతున్నామని అన్నారు. ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జక్కుల భాస్కర్, ఉపాధ్యక్షుడు నాగేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గణేష్, యూత్ అధ్యక్షుడు రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌తో మానవ సంబంధాలు కోల్పోతున్నాం



నవతెలంగాణ-ఓయూ

ప్రస్తుత కాలంలో అన్ని రంగాలు డిజిటలైజ్ అవుతున్నాయని, దీంతో లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. డిజిటలైజేషన్‌తో అన్ని రంగాల్లోనూ విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 'పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ డిజిటల్ ఎరా – ఇష్యూస్, చాలెంజెస్ అండ్ ప్రాస్పెక్ట్స్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును పీజీఆర్ఆర్డీసీడీఈ లోని సెంటెనరీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) చైర్మెన్, కేంద్రహోంశాఖ మాజీ కార్యదర్శి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కే పద్మనాభయ్య, ప్రత్యేక గౌరవ అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి, కీలకోపన్యాసకుడిగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రత్యేక ఆహ్వానితుడిగా తెలంగాణ హైకోర్టులో యూజీసీ స్టాండింగ్ కౌన్సిల్ రమేష్ బాబు విశ్వనాథుల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కోవిడ్ అనంతర కాలంలో డిజిటల్ యుగం హవా ప్రారంభమైందని చెప్పారు. మీ సేవ, ఈ సేవ, స్మార్ట్ గవర్నెన్స్, ఈ గవర్నెన్స్ వంటి వాటితో పరిపాలన సులువైనప్పటికీ నూతన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొ న్నారు. సామాజిక సంబంధాలు, మానవ సంబంధాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన సాంకే తికతతో ఎక్కడున్నప్పటికీ ఏదైనా సమాచారాన్ని పొంద వచ్చని గుర్తు చేశారు. కానీ సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాలని అభిలషించారు. సుదీర్ఘకాలం తరువాత విభాగంలో జాతీయ సదస్సు నిర్వహిస్తు న్నందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రొఫెసర్ అరుణజ్యోతి, కో కన్వీనర్ ప్రొ. బాలబ్రహ్మచారి, స్టూడెంట్ కోఆర్డినేటర్లు కిరణ్ కుమార్, హర్షవర్ధన్ రాజు పీహెచ్డీ,పిజి,డిగ్రీ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు.

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో పునరుద్ధరించాలి

- దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ఏ ఇజ్రాయేల్



నవతెలంగాణ-ముషీరాబాద్

క్రైస్తవ మతంలోకి మారిన దళితులను ఎస్సీ జాబితాలో పునరుద్ధరించాలని దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ఎ ఇజ్రాయేల్ డిమాండ్ చేశారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ, వైద్య రంగాలలో దళిత క్రైస్తవులు 70 ఏండ్లుగా దగా పడుతున్న అంశంపై బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో క్రైస్తవ బిషప్లు, పాస్టర్లు, మేధావులు, రచయితల సమాలోచన సదస్సు గురువారం జరిగింది. దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు ఎన్ని ఇజ్రాయేల్, బిషప్ ఎం. సామ్యూల్, మేడ్చల్ ఇన్‌చార్జ్ అశోక్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ ముఖేష్, బరియల్ గ్రౌండ్స్ కమిటీ చైర్మెన్ కూనదొడ్డి హిర్మియా, రచయిత సురేష్ బాబు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాయల్ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి. మోజస్, ఎలీషా తదితరులు పాల్గొని ప్రసంగించారు. సదస్సులో ఎన్ని ఇజ్రాయేల్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 1950 వరకూ క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీ సామాజిక వర్గాల ప్రజలు ఎస్సీలుగా కొనసాగారనే విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత అకారణంగా కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగానే దళిత క్రైస్తవులను బీసీ సీ కేటగిరీలో చేర్చినట్టు తెలిపారు. ఇదిలా ఉండగా, 1956 లో సిక్కు మతంలోకి మారిన ఎస్సీలకు, 1990లో బౌద్ధంలోకి మారిన ఎస్సీలకు తిరిగి ఎస్సీ హోదా కల్పించినట్టు వివరించారు. సిక్కులకు, బౌద్ధు లకు తిరిగి ఎస్సీ హోదా కల్పించినట్టుగానే దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రభుత్వాలు స్పష్టమైన ఆచరణాత్మక విధానం అవలంభించాలని, లేదంటే.. తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించారు.



ఓ గుర్తు తెలియని మహిళా మృతి చెందిన సంఘటన నాంపల్లి హైదరాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గుర్తు తెలియని మహిళా స్పృహ కోల్పోయి హైటెక్ సిటీ, బోరబండ మధ్యలో రైల్వే ట్రాక్ సమీపంలో పడి ఉంది. దీన్ని గమనించిన ఉస్మానియా ఆస్పత్రి డాక్టర్ మస్తాన్ రెడ్డి స్థానిక రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రైల్వే పోలీస్ ఫోర్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఆ మహిళను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పరిశీలించి అప్పటికే మరణించారని తెలిపారు. ఆమె వయసు సుమారు 38 ఏండ్లు ఉంటాయి. తదుపరి విచారణ నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. నవతెలంగాణ-సుల్తాన్ బజార్



కాలనీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఎల్ఆర్

నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలో గల కాలనీల అసోసియేషన్ వారితో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అనేక సేవా,సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా తమ దృష్టికి వచ్చిన కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో ఎలాంటి సమస్య ఉన్నా తన వద్దకు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని, తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వికలాంగుల విద్యార్థులకు ప్రతిభ అవార్డులు

నవతెలంగాణ-కల్చరల్



వికలాంగుల పిలుపు మాసపత్రిక ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నిర్వహించు వికలాంగుల ప్రతిభ అవార్డులు 2022- 23 సంవత్సరాలుగాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. టెన్త్ క్లాసు, ఇంటర్మీడియట్ ,డిగ్రీ ,పీజీలలో మొదటి ర్యాంకు పొందిన దివ్యాంగులు (అంధులు, బదిరులు, శారీరక వికలాంగులు) ఆగస్టు 20వ తారీఖు లోపు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల పిలుపు మాసపత్రిక ఎడిటర్ కొల్లి నాగేశ్వరరావు తెలిపారు. గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ప్రతిభ అవార్డుల కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించాలని , ప్రతిభ కనబర్చిన వికలాంగుల విద్యార్థులను వెలికి తీసి వాళ్లకి ప్రత్యేక గుర్తింపును ఇవ్వాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు 9346636516 లేదా vikalangulapilupu@gmail.com కు పంపగలరని చెప్పారు.



ఆప్ పార్టీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గా బొట్ల సాయిలును నియమిస్తూ నిజామాబాద్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాల కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాములు గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ కన్వీనర్ డిడ్డి సుధాకర్ ఆదేశాల మేరకు సాయిలును మేడ్చల్ జిల్లా పార్టీ కన్వీనర్ గా నియమించినట్లు తెలిపారు.
నవతెలంగాణ-కాప్రా

ఫ్లై ఓవర్‌ల నిర్మాణానికి స్థలం అప్పగించేందుకు గ్రీన్ సిగ్నల్

నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ వెల్లడి



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న నిర్మాణం చేపట్టనున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిల్లా కోసం డిఫెన్స్‌కు సంబంధించిన 33 ఎకరాల స్థలాన్ని ఇచ్చేందుకు కంటోన్మెంట్ బోర్డ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని, ఈ మేరకు కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు జే.రామకృష్ణ గురువారం సాయంత్రం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. రెండు ఫ్లై ఓవర్‌ల, రహదారుల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడానికి బోర్డ్ ఆమోదం తెలిపిందని, జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు, ప్యారడైస్ నుండి నాగపూర్ హైవే సుచిత్ర వరకు ఫ్లైఓవర్‌లు నిర్మించనున్నట్లు తెలిపారు. చిత్తశుద్ధితో ఆ స్థలాన్ని ఉపయోగిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలలో ముస్లిం, మైనారిటీలకు పెద్దపీట

నవతెలంగాణ-ముషీరాబాద్



సంక్షేమ పథకాల అమలులో ముస్లిం మైనారిటీలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ పేర్కొన్నారు. గురువారం రాంనగర్ డివిజన్ పరిధి లోని దయారా మార్కెట్ బంధన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మైనా రిటీ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ అల్లందార్ హుస్సేన్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్ అధ్యక్షతన వివిధ పార్టీలకు చెందిన పలువురు మైనారిటీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం షాదీ ముబారక్ ముస్లిం యువత ఉపాధి కోసం లక్ష రూపాయల ఉచిత ఆర్థిక రుణ సహాయం, కెసిఆర్ కిడ్స్ విద్యా వైద్య గృహ నిర్మాణం వంటి ఎన్నో ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నారు. మైనారిటీ విభా గం నగర నాయకులు సయ్యద్ ముక్తార్ హుస్సేన్ సయ్యద్ హుస్సేన్ మహమ్మద్ మోయిాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావు హామీతో రవాణా రంగ బంద్ వాయిదా

- కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) కన్వీనర్ ఎస్.దయనంద్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కారిస్తామని మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రవాణా రంగ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి నుండి తలపెట్టిన బంద్ ను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జేఏసీ కన్వీనర్ ఎస్.దయనంద్, కో-కన్వీనర్ రుద్రక్ష మల్లేష్ తెలిపారు.గురువారం జేఏసీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 5న అసెంబ్లీ ముట్టడి, 8న రవాణా కార్యాలయం ముట్టడి లాంటి ధర్నాలు చేసినప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలపై చర్చలకు పిలవకపోవడంతో 10వ తేదీ అర్ధరాత్రి నుండి ఆటో, క్యాబ్, లారీ రవాణా రంగం బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి పలు దఫా లుగా విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. జేఏసీ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగుతుందని జేఏసీ నాయ కులను రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలిపి ంచి తమ సమస్యల మీద సీఎం కేసీఆర్‌తో చర్చించి 15 రోజులల్లో పరిష్కారం అయ్యేలా చూస్తానని, ప్రస్తుతానికి బంద్ కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాలని మంత్రి కోరడంతో బంద్ విరమించినట్లు తెలిపారు. ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తే తిరిగి బంద్ నిర్వహించి తీరుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కో-కన్వీనర్లు టి.రాజశేఖర్ రెడ్డి, బిజ్జులా రామకృష్ణారెడ్డి, పింగళి సంపత్ రెడ్డి, రాంపల్లి మల్లేష్ గౌడ్, శివకుమార్, ఎన్.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- తురబ్‌నగర్‌లో సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ ప్రారంభం
- రూ.4 లక్షల వ్యయంతో సొంత నిధులతో ప్రారంభించిన ఎమ్మెల్యే
- గతంలో విధులకు హాజరు కావాలంటే ఇబ్బంది పడ్డ అధికారులు
- నేడు ఎమ్మెల్యే చొరవతో ముందుకు వస్తున్న ఆశావర్కర్లు, ప్రభుత్వ సిబ్బంది







నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక ప్రజల అవసరాల కోసం బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు పాత కమ్యూనిటీ హాలు స్థానంలో నూతన కమ్యూనిటీ హాలును పూర్తి వసతులతో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నిర్మించారు. గతంలో ఉన్న కమ్యూనిటీ హాల్లో వాష్‌రూమ్, నీళ్ల లేక ప్రభుత్వ అధికారులు, ఆయాలు, ఎలక్షన్స్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇబ్బందులను చూసి ఎమ్మెల్యే స్పందించి సుమారుగా రూ.4 లక్షల వ్యయంతో సొంత నిధులు కేటాయించి అన్ని రకాల ఏర్పాట్లతో ఈ నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ గతంలో ఎలక్షన్ పోలింగ్ బూతు ఉండడంతో ఎలక్షన్ సిబ్బంది గానీ కరోనా సమయంలో వ్యాక్సినేషన్ సెంటర్ చిన్నపిల్లలకు టీకాలు వేయించడానికి వచ్చిన సిబ్బంది మౌలిక సదుపాయాలు లేక చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల సహకారంతో వారి అవసరాలను తీర్చినట్లు తెలిపారు. కొంతమంది తురబ్‌నగర్ కమ్యూనిటీ హాల్ అంటేనే చాలా ఇబ్బంది పడేవారని, నేడు అలాంటి సమస్య లేకుండా వారి అవసరాలను తీర్చినందుకు చుట్టు పక్కల ప్రజలు ప్రభుత్వ అధికారులు సిబ్బంది ఆశా వర్కర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ ప్రజల అవస రాలు తీర్చి దిద్దడమే ప్రజాప్రతినిధుల పని అని ఆయన అన్నారు. సొంత నిధులు కేటాయించి కమ్యూనిటీ హాల్‌ను రినివేషన్ చేసినట్లు, భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాల కోసం నియోజకవర్గంలో వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వారి సౌకర్యాల కోసం తన సొంత నిధులతో పూర్తి స్థాయి అభివృద్ధి చేస్తానని తెలిపారు.



కమ్యూనిటీ హాల్ ఎంతో అవసరం

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

మొర శ్రీరాములు ముదిరాజ్ మాట్లాడుతూ బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని తురబ్‌నగర్ ఇక్కడ అందరూ నిరుపేద కుటుంబాలు నివా సం ఉంటాయి చిన్నచిన్న ఫంక్షన్ ఏదైనా మీ టింగ్ పెట్టుకోవాలంటే ప్రభుత్వ కార్యక్ర మా లు ఉపయోగించుకోవాలంటే ఈ క మ్యూనిటీ హాల్ ఎంతో అవసరం కానీ కనీసం వసతులు లేక చాలా ఇబ్బంది పడేవాళ్ళం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహ కారంతో పూర్తిగా నూతనంగా వాటర్ బోరు వాష్‌రూమ్ నిర్మించి హాల్‌లో కొత్త ఫ్యాన్లు టేబుళు అన్ని రకాల వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మంచినీటి కనెక్షన్లు పునరుద్ధరించాలి: కార్పొరేటర్

నవతెలంగాణ-ముషీరాబాద్



రాంనగర్ డివిజన్ పరిధిలోని దయారా మార్కెట్లో నూతన వాటర్ పైప్ లైన్ పనులు పూర్తయ్యాయని, కానీ ఇంత వరకు మంచినీటి కనెక్షన్లు పునరుద్ధరించడంలో జాప్యం జరుగుతుందని స్థానికులు కార్పొరేటర్‌కి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం దయారా మార్కెట్‌లో కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే మంచినీటి కనెక్షన్లు పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

ఆత్మవిశ్వాసమే విజయానికి తొలి మెట్టు



- ప్రముఖ నటులు పద్మశ్రీ బ్రహ్మానందం

నవతెలంగాణ-అంబర్‌పేట

ఏ రంగంలోనైనా విజయాన్ని అంది పుచ్చుకోవాలంటే, ఆత్మవిశ్వాసమే తొలిమెట్టు అని ప్రముఖ నటులు పద్మశ్రీ బ్రహ్మానందం అన్నారు. గురువారం వీబీజీ సంస్థ వ్యవస్థాపకులు మడిపడిగె రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మీటింగ్ మిలియనీర్స్ నెట్వర్క్' (ఎంఎంఎన్)లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ విశ్వాసంతో ఏ రంగంలో అడుగులు వేసినా, విజ యాలు వరిస్తాయని, 'సంకల్ప బలం ఉంటే దేనినైనా సాధి ంచవచ్చని, వ్యాపారి ఒక సరైన నెట్‌వర్క్‌తో వెళ్తే ఎంతో సులువుగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించగలడని, అలాంటి నెట్వర్క్ మిలియన్స్ మీ ముందుకు వచ్చిందే ఈ 'మీటింగ్ మిలియనీర్స్ నెట్వర్క్' అని అన్నారు. నమ్మకమే అసలైన వ్యాపార సూత్రమని, వ్యాపార రంగంలో అడుగుపెట్టే ప్రతి ఒక్కరికి మార్కెటింగ్ నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. యువతరం వ్యాపార రంగంలోకి రావాలని, యువత ఇలాంటి వాటి ఏర్పాటుపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్ర మంలో ప్రముఖ నవల రచయిత యండమూరి వీరేంద్రనాథ్, మడిపడిగ రాము, ఇమ్మడి రమేష్. పబ్బతి రవికుమార్, మద్దుల ప్రకాష్, సినీ నిర్మాత తుమ్మలపల్లి సత్యనారాయణ, సంపంగి రమేష్, బిగ్బాస్ ఫేం ఆషురెడ్డి పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేయాలి

- ఓయూ వీసీకి సీఐటీయూ వినతి

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్శిటీలో అవుట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి, కార్మికులందరిని రెగ్యులరైజ్ చెయ్యాలని కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఓయూ వీసీ ప్రొ.రవీందర్‌కి మెమొరాండం అందజేశారు. వారు మాట్లాడుతూ ఓయూలో పని చేస్తున్న అవుట్ సోర్సి ంగ్, కాంట్రాక్ట్ కార్మికులకు ఈపీఎఫ్ నగదు సరిగా జమకావట్లేద తెలుపగా, సానుకూలంగా స్పందించిను వీసీ కాంట్రాక్టర్స్‌తో మాట్లాడి ఈపీఎఫ్ నగదు కార్మికులందరికీ వచ్చే విధంగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఓయూ కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఓయూలో కార్మికులు దాదాపుగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనా లు అమలు చెయ్యక పోవడం బాధాకరమని, వెంటనే కనీస వేతనాలు అమలు చెయ్యాలని, అవుట్ సోర్సింగ్ విధా నాన్ని ఎత్తివేసి టైం స్కేల్,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులరైజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీసం వేతనాలు పెంచాలని పలుమార్లు కోరామని, కొంత మందికి పెంచా రని మరికొంతమందికి పెంచలేద న్నారు. దాదాపు 4 సంవత్సరాలనుండి జీతాలు పెంచకపోవటం దుర్మార్గమన్నారు. రోజురోజుకి నిత్యా వసర సరకుల ధరలు పెరుగుతుంటే ,దానికి అనుగు ణంగా జీతాలు పెరగాలన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు, శ్రీను శ్యామల, అనసూయ, నాయకులు,లక్ష్మి,యాదమ్మ,పద్మ, మక్సూద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేసిన అభివృద్ధినే బీఆర్ఎస్ చెప్పుకుంటోంది




- టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్యరెడ్డి

నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని టీపీసీసీ సభ్యులు, ఎంసీఆర్ఎఫ్ ఛైర్మన్ మర్రి ఆదిత్యరెడ్డి కోరారు. బేగంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధే ఇప్పటికీ కనిపిస్తుందని, తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై సూటిగా పలు ప్రశ్నలు సంధించారు. హైదరాబాద్‌కు జీవనది లాంటి మూసీ నదిని నాలాగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని, స్థానికంగా ముస్లిం శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తామని బీఆర్ఎస్ ఇచ్చిన హామీకి ఏళ్లు గడుస్తున్నా అడుగు ముందుకు పడటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిన గచ్చిబౌలి, హైటెక్‌సిటీ వంటివి తమ ఘనతగా బీఆర్ఎస్ చెప్పుకుంటుందని, కొత్తగా మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెప్పాలన్నారు. ఓవైపు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయకుండా.. మరోవైపు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. వర్షం కారణంగా తన ఇంటి పైకప్పు దెబ్బతిన్నదని, ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందడం లేదని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో, ఆ మహిళ ఇంటి పైకప్పు నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం అందజేస్తానని మర్రి ఆదిత్యరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నసీర్ అడ్డు, సలీం, మోనిర్‌ఖాన్, పాషా భాయ్, అయుబ్ ఖాన్, యాకుబ్?, సిద్దిఖి, రఘు యాదవ్, విఠల్, డాక్టర్ శివ కుమార్, శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫా 'ఏ' అండ్ 'ఐ' ఇ-బైక్‌లను విడుదల చేసిన వర్చున్ మోటర్స్

- అత్యాధునిక మోడల్స్‌తో మార్కెట్‌లోకి ఎలక్ట్రికల్ సైకిల్ విడుదల



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ వర్చున్ మోటర్స్ , ప్రత్యేకమైన ఆల్ఫా 'ఏ' ఆల్ఫా 'ఐ'లక్ట్రిక్ సైకిళ్లను ఆ సంస్థ 7వ తేదీన విడు దల చేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరం జూబ్లీహిల్స్‌లో వర్చున్ మోటర్స్ 7వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వ హించారు. అనంతరం మీడియా సమావేశంలో సంస్థ సిబ్బంది పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధు నిక మోడల్స్ మార్కెట్‌లోకి లక్ట్రికల్ సైకిల్ విడుదల చేయటంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సైతం సూచిస్తుందని, సాంప్రదాయక సైకిల్స్ ఎలక్ట్రిక్ సైకిళ్ల మధ్య వ్యయ అంతర సమస్యను పరిష్క రిస్తూ, ఈ రెండు కొత్త మోడల్‌స్‌ను వినూత్న ఫీచర్లు, స్థోమత, ఎదురులేని కస్టమర్ సంతృప్తిని మిళితం చేస్తూ ఎలక్ట్రిక్ సైకిళ్ల రంగంలో గణనీయమైన పురోగతిని సూచిస్తున్నాయన్నారు. కస్టమర్‌కు అత్యంత అందుబాటు ధరలతో కూడుకున్న ఎలక్ట్రిక్ సైకిళ్ల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు తెలిపారు. ఆల్ఫా 'ఏ' ఆల్ఫా 'ఐ'లక్ట్రిక్ సైకిళ్లను పరిశ్రమలో తమదైన రీతిలో అద్భుతమైన ముద్ర వేయడానికి సిద్ధంగా వున్నాయన్నారు. రైడర్‌లు తమ అవసరాలు ప్రాధాన్యతలను బట్టి మోడ్‌ల మధ్య మారడాన్ని సులభతరం చేస్తూ ఈ సైకిళ్లు ఒకే స్థాయి పెడల్ అసిస్ట్, థ్రోటల్‌ని కలిగి ఉంటాయన్నారు. వర్చున్ మోటర్స్ సహ వ్యవస్థాపకుడు డైరెక్టర్ శ్రీతు షార్ బజాజ్ మాట్లాడుతూ మోటార్స్ వద్ద మేము, వినియోగదారుల డిమాండ్‌లు ప్రమాణాలకు అనుగుణంగా మా ప్రతిష్టాత్మకమైన ఉత్పత్తులను రూపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

పెట్టుబడులకు తెలంగాణ పుట్టినిల్లు

- జార్జ్ జాన్ వాలెట్



నవతెలంగాణ-బంజారాహిల్స్

పెట్టుబడులకు తెలంగాణ పుట్టినిల్లని, తెలంగాణ అంతటా అనేక కొత్త శాఖలను ప్రారంభిం చబోతునట్లు రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ ఫిన్‌వెస్ట్ కంపెనీ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అడ్వ కేట్ జార్జ్ జాన్ వాలెట్ తెలిపారు.మొదటి దశలో దాదాపు 25 శాఖలను ప్రా రంభించి, రెండో దశలో మరో 15 శాఖలు,ఏడాదిలోపు 100 బ్రాంచ్‌ల లక్ష్యాన్ని పెట్టుకున్నామ న్నారు. తెలంగాణలో 400 శాఖలను ప్రారంభించే ప్రణాళికను కలిగి ఉన్నాము. ఉత్తమ ఆర్థిక సేవలతో ప్రజలకు సేవ చేయాలనే ప్రణాళికతో, కంపెనీ వినియోగదారులకు సమగ్ర ఆర్థిక పరిష్కారాలను అందించడా నికి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలతో స్థానికంగా ఉండే యువతకు 2వేల పై చిలు కు ఉద్యోగ అవకాశాలను సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామనీ వివరించారు. ఈ సమావేశంలో రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ డైరెక్టర్ జాలీసి ఎం,సేల్స్ హెడ్ ప్రవీణ్ బాబు,జోనల్ మేనేజర్ మిస్టర్.అలెక్స్ జోసెఫ్,తెలంగాణ రీజినల్ మేనేజర్ ఉపేందర్,రిచ్‌మాక్స్ తెలంగాణ కో-ఆర్డినేటర్ సి.హెచ్ భద్ర,రాష్ట్రంలోని వివిధ శాఖల మేనేజర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యపై దృష్టి సారించండి

- కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



కలుషిత నీటి సమస్యపై అధికారులు దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కూడా చూడాలని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మ వెంకట్‌రెడ్డి అన్నారు. బాగ్ అంబర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ వెంకట్ రెడ్డి, డీడీకాలనీ వాటర్ వర్క్స్ కార్యాలయంలో డీజీఎం విష్ణు వర్ధన్‌రావు, మేనేజర్ మాజీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణని కలిసి డివిజన్‌లో నెలకొన్న కలుషిత మంచినీటి సరఫరాను, డ్రయినేజీ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని వివిధ బస్తీలోని ఎరుకల బస్తీలో డ్రయినేజీ , కలుషిత మంచినీటి సమస్యలను ప్రజలు నిత్యం ఇబ్బం దులు పడుతున్నారని డీజీఎంకి వివరించి వీటిని సత్వరమే పరిష్కారం చేయా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి , రాష్ట్ర నా యకులు గోవర్ధన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చుక్కజగన్, నాయకులు మిరి యాల శ్రీనివాస్, సాయన్న, గోవింద అర్జున్, రామ్ రెడ్డి, షరీఫ్, యాదగిరి, నర్సింగ్ రావు ముదిరాజ్, సురేష్ గౌడ్, రమేష్ డివిజన్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ కృష్ణయ్య
- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని భారీ ధర్నా

నవతెలంగాణ-అడిక్‌మెట్



కేంద్రం - రాష్ట్ర ప్రభు త్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యో గాలు భర్తీ చేయాలని పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ల సాధనకై గురువారం పార్లమెంట్ వద్ద అల్ ఇండియా ఓ.బి.సి ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘం ప్రధాన కార్యదర్శి కరుణానిధి, తెలంగాణకు చెం దిన దానకర్ణ చారి తదితరులు పాల్గొన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు వి. హనుమంత రావు, ఆనంద భాస్కర్ మద్దతుగా పాల్గొన్నారు. ధర్నాను ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించ డానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టప రమైన, రాజ్యంగా పరమైన, న్యా యపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవన్నారు. అన్ని వైపుల నుంచి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. అయిన ప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ మహా ధర్నాకు లాల్ కృష్ణ ప్రసాద్, మల్లేశం, కర్రీ వేణుమాధవ్ అనంతయ్య భూమన్న యాదవ్ పాండు శ్రీనివాస్ గౌడ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో సిగ్నల్ రహిత వ్యవస్థకు కృషి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- మల్లాపూర్‌లో రూ.2.43కోట్ల పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో సిగ్నల్ రహిత రవాణా వ్యవస్థ మెరుగు పరిచేందుకు సుమారు రూ. 8 వేల కోట్ల అంచనా వ్యయంతో 48 పనులను చేపట్టి ఇప్పటి వరకు 35 పనులను పూర్తి చేసినట్లు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. కాప్రా సర్కిల్ మల్లాపూర్‌లో మొత్తం రూ.2 కోట్ల 43 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిలతో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ ఎస్.ఆర్.డీ.పీ ద్వారా చేపట్టిన పనులలో ఇప్పటి వరకు 35 పనులు పూర్తి కాగా అందులో 19 ఫ్లైఓవర్లు, 5అండర్‌పాస్, 7 ఆర్.ఓ.బీలు పూర్త య్యాయని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు నివారణకు ఎస్.ఎన్.డీ.పీ ద్వారా రూ.733 కోట్ల వ్యయంతో నగరంలో 35 పనులు చేపట్టగా ఇప్పటి వరకు 30 పనులు పూర్తి అయ్యాయి మిగతా పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో రూ. 122 కోట్ల వ్యయంతో ఎస్.ఎన్.డీ.పీ పనుల వలన లోతట్టు ప్రాంతాల్లో వరద ఇబ్బందులు లేకుండా పోయిందన్నారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియో జకవర్గ పరిధిలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. 9ఏండ్ల కాలంలో ఉప్పల్ నియోజకవర్గంలో గణనీయంగా అభివృద్ధి జరిగిందని ఈ విషయం ప్రజలు గమనించాలన్నారు. మల్లాపూర్ ప్రజలు గతంలో తాగునీరు, డ్రయినేజీ, వరద సమస్యలతో ఇబ్బంది పడేవారని, మంత్రి కేటీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల వ్యయంతో అనేక మౌలిక వసతుల అభివృద్ధి కృషి జరిగిందన్నారు. వైకుంఠదామాలు, పార్కు అభివృద్ధి తదితర పనులు చేపట్టినట్లు చెప్పారు. పలు కాలనీలో వరద నివారణకు 17 కల్వర్టులు చేపట్టినట్లు తెలిపారు. మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందు మేయర్, ఎమ్మెల్యే కలిసి వార్డు కార్యాలయాన్ని తనిఖీ చేసి, వార్డు కార్యాలయాల్లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. అనంతరం ఏ.ఓ.ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.రావు నగర్ కార్పొరేటర్ శిరీష రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, ఎస్.సీ. అశోక్ రెడ్డి, డీ.సీ. ముకుంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ వ్యవస్థ పై ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సౌకర్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని కురుమ బస్తీల్లో మంచినీటి పైపులైన్‌ల పనులను ఎమ్మెల్యే, కార్పొరేటర్ బీ.పద్మవెంకట్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని చోట్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, కొత్త మంచినీటి పైపులైన్ పనులతో పాటు డ్రయినేజీ వ్యవస్థ ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పార్కుల సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా విరివిగా చేపడుతున్నామ న్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు తీసుకువచ్చి నియోజకవ ర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడిం చారు. కలుషిత మంచినీటి సమస్య నుంచి ప్రజలను పూర్తిగా విముక్తి చేసేందుకు అన్నిచోట్ల కొత్త పైపులైన్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అనంతరం బస్తీలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే దాని పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్‌రావు, మేనేజర్ మాజిద్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీని యర్ నాయకులు మోర శ్రీరాములుముదిరాజ్ , పులి జాల. గెల్వయ్య, కని వేట నర్సింగ్ రావు, మిరియాల శ్రీనివాస్, అచ్చినీ మహేష్ ప్రధాన కార్యదర్శి కెంచె మహేశ్, శివాజీ యాదవ్, రమేశ్‌నాయక్, ఈఎస్ ధనుంజయ, రాజేశ్, బాబు, బొట్టు శ్రీను, బంగారు శ్రీను, కిషోర్ కుమార్, చంద్రమౌళి, స్వామి, కిశోర్ కుమార్, సాయిరాం , నవీన్ యాదవ్,జమ్మిశెట్టి బాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ హెూం మంత్రి మహమ్మద్ అలీ



నవతెలంగాణ-బేగంపేట్

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి సద్వినియోగం చేసుకొనే విధంగా చూడాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం హెూంమంత్రి మహమూద్ అలీతో కలిసి నాంపల్లి, గోషామహల్, కార్వాన్,, చాంద్రాయణ గుట్ట, చార్మినార్, మలక్ పేట, బహదూర్‌పురా, యాకత్ పురా కంటోన్మెంట్ తదితర నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, దళితు బంధు పథకం క్రింద అర్హులైన ఒక్కో దళితుడి కుటుంబానికి రూ.10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, లబ్దిదారుడు కోరుకున్న యూనిట్‌ను ఈ నిధులతో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం క్రింద మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గ పరిధిలో 100 మందికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, రెండో విడతలో ఒక్కో నియోజకవర్గ పరిధిలో 1500 మంది చొప్పున అర్హులను గుర్తించి ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేకపోతున్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించేలా గృహలక్ష్మి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఒక్కో నియోజకవర్గ పరిధిలో 3 వేల మంది లబ్దిదారులకు ఈ పథకం వర్తింపచేయ నున్నట్లు వివరించారు. కుల వృత్తుల పై ఆధారపడిన వివిధ బీసీ కులాలకు చెందిన అర్హులైన వారికి ఒక లక్ష రూపాయలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, కార్పొరేషన్ చైర్మెన్ లు ఎర్రోళ్ళ శ్రీనివాస్, గజ్జెల నగేష్, నియోజకవర్గ ఇంచార్జి లు ఆనంద్ గౌడ్, నందు బిలాల్, బాక్రి, ఆజం అలీ, రాంరెడ్డి, సలా ఉద్దీన్ లోధి, శ్యాంసుందర్ రెడ్డి, జీవన్ సింగ్, మాజీ కార్పొరేటర్ లు ఆకుల రూప, లాస్య నందిత, మమతా సంతోష్ గుప్తా, పరమేశ్వరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నగ్నత అలవాటు కానుందా?!

'ప్రస్తుత మన గుండెలను మండిస్తున్న మణిపూర్ ఘటన చాలా అంశాలను చర్చకి తెచ్చింది. అందులో ముఖ్యమైనది పాలక వర్గాలకి ఉన్న బహుముఖ ప్రయోజనాలను తెలియజేస్తుంది. రాజకీయాల కోసం ఆర్థిక వనరులు, ఆర్థిక ప్రయోజనాల కోసం రాజకీయాలు పెనవేసుకున్నాయి. మతతత్వ ప్రభుత్వం చేతిలో మతమనేది ఎలానూ ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగిన బలమైన ఆయుధం. వీటన్నిటినీ అమలు చేయడానికి యుద్ధభూములు కావాలి. అందుకోసం పితృస్వామిక సమాజం స్త్రీల శరీరాల మీద పురుషులకి ఇచ్చిన హక్కులు పని సులువు చేస్తాయి. స్త్రీ, పురుష సమానత్వం సరే, నైతికత సరే, పాతకాలంలో ప్రజలు పాటించిన పాపభీతి అనేది కూడా లేకుండా స్త్రీల శరీరాల మీదుగా రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆధిపత్య పోరు సాగుతోంది. ఇక ఇపుడు భయమల్లా ఈ నగ్నత అలవాటుగా మారుతుందేమోనని. అందుకే ఇలాంటి ఘటనలను ఐక్యంగా తిప్పికొడదాం' అంటున్న కొందరు రచయిత్రుల మనోభావాలు నేటి మానవిలో...



నిద్ర నటిస్తున్నాడు



మన దేశాధినేత సెక్యులర్ దేశమైన భారత దేశాన్ని హిందూదేశంగా మార్చాలన్న కుతంత్రంతో వర్గాలలో వైషమ్యాలను సృష్టిస్తున్నాడు. స్త్రీలపై పాశవికంగా అ(హ)త్యాచారాలు చేయడానికి కారణ మౌతూ ఏమీ తెలియనట్లు నిద్ర నటిస్తున్నాడు. యూనిఫాం సివిల్ కోడ్‌కు కంకణం కట్టుకుని, బీజేపీ పాలిత రాష్ట్రాలు నేరాలు ఘోరాలు చేస్తూ, పోలీస్ స్టేషన్ల ఆయుధాలను చేజిక్కించుకుంటున్నా నిస్సిగ్గుగా మౌనం వహించడం హేయమైన చర్య. సుప్రీంకోర్టు, ప్రపంచమంతా ఈ చర్యను గర్హిస్తున్నది. ఇప్పటికైనా 'మతములన్నియు మాసిపోవును, జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అని గుర్తించి మణిపూర్లో ముందు ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసి, రాష్ట్రపతి పాలన విధించాలె. నిష్పక్షపాతంగా బాధ్యతను నిర్వర్తిస్తాను అన్న ప్రమాణ స్వీకారం మాటలను గుర్తు తెచ్చుకుని అక్కడి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రధానికి ఉంది. లేదంటే తనైనా రాజీనామా చేయాలి.

- తిరునగరి దేవకీదేవి

ప్రభుత్వాల ఏకతా యజ్ఞంలో భాగం



పచ్చని కొండల కింద ఉన్న ఔషధ, ఖనిజ సంపదలపై ఆధిపత్యానికి యుద్ధభూమిగా మారింది మణిపూర్. కొత్తగా గిరిజన హోదా వచ్చిన మెజారిటీ మెయితీలకు, మైనారిటీ కుకీ తదితర గిరిజనులకు మధ్య ప్రయోజనాలకు, అస్తిత్వానికి మధ్య అగ్గి పుట్టించి, ఊళ్లకు ఊళ్లను కాలబెట్టటం, ఇళ్లను, ప్రార్థనా స్థలాలను, చరిత్ర గుర్తులను ధ్వంసం చేయటం, మనుషులను చంపటం, స్త్రీలను నగ్నంగా మార్చి, పరిగెత్తించి వెంటాడి, వేధించి, హింసించి అత్యాచారం చేసి, చంపటమూ ప్రభుత్వాల ఏకతా యజ్ఞంలో భాగం. ఇలాంటివి వంద జరిగాయని మణిపూర్ ముఖ్యమంత్రి యథాలాపంగా చెప్పటం గుర్తు పెట్టుకోవాలి. ఈ ఘర్షణలలో ఆత్మగౌరవాన్నే కాదు, కుటుంబాలను కోల్పోయిన కుకీ గిరిజన స్త్రీలందరి దుఃఖం మనదే. వాళ్ళకోసం రచన అవుదాం. వనరుల ఆధిపత్యం కోసం మెయితీలను రెచ్చగొట్టి, మెయితీ స్త్రీలను కుకీ స్త్రీలపై అత్యాచారాలకు ప్రోత్సాహకులుగా మార్చిన కార్పొరేట్ ఫాసిజం గురించి కూడా ఆలోచిద్దాం.

- కాత్యాయనీ విద్మహే

ఫాసిజం ఎవ్వరినీ వదలదు



రాజకీయ ఎత్తుగడలలో భాగంగా నాటి ద్రౌపది నుండి నేటివరకూ అందరి ప్రతాపాలు మహిళల మీదనే. జరిగిన ఘోరంలో తక్కిన సమాజం పాత్ర ఏమిటి? 78 మంది మహిళా పార్లమెంట్ సభ్యులు, 11 మంది కేంద్ర మంత్రులు, జాతీయ, రాష్ట్ర మహిళా కమిషన్లు, మానవ హక్కుల కమిషన్లు, రాష్ట్ర అసెంబ్లీ మహిళలు, రాష్ట్రమంత్రులు, 11569 మంది మహిళ ఐఏఎస్‌లు, ఇలా అన్నిరంగాలలో సాధికారత సంధించిన మహిళలున్నారు. వీళ్ళు తక్కిన మహిళల పట్ల ఎంత బాధ్యతగా ఉన్నారు? ఈరోజు మణిపూర్లోని మహిళలు మైనారిటీలు కదాని మిన్నకుంటే రేపు ఫాసిజం ఎవ్వరినీ వదలదన్న విషయం తెలుసుకోవాలి. రైతు సమస్యల పట్ల, నిర్భయ పట్ల వచ్చిన స్వచ్ఛంద ప్రజా విప్లవం నేడు ఎందుకు మౌనంగా ఉంది. అధికార పక్షమే చేస్తున్న దమన కాండకు ఎవ్వరూ పెదవి విప్పలేక పోతున్నామా, భయపడుతున్నామా, మణిపూర్‌తో మనకేమిటి అనుకుంటున్నామా అందరం ప్రశ్నించుకోవాలి.

- పి. రాజ్యలక్ష్మి

ఈ హింస ఏమిటి?



ఎన్ని మతాలవారినైనా, ఎన్ని కులాలవారినైనా, వర్గ, వర్ణ విచక్షణ లేకుండా కలుపుకుని కడుపులో పెట్టుకుని ఆదరిస్తామని చెప్పే భారతదేశంలోనే ఈ ఘోర సంఘటన జరిగిందా? అందరూ సమానమనే కదా ఓట్లడిగే ముందు నాయకులు వాగ్దానం చేసింది. మరి ఈ హింస ఏమిటి? భయానక వాతావరణంలో స్త్రీల ఆర్తనాదాలతో, ఆక్రందనలతో ఆ ఊరేగింపు లేమిటి? పాలించే నాయకులే మయ్యారు? రక్షించే ఖాకీలు భక్షకులయ్యారా? ఆ అభాగ్యులను అవకాశం ఉండీ ఆదుకోనివారూ, పదవులలో సురక్షితంగా కూర్చున్న వారూ, ఈ దారుణ మారణకాండలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్నవాళ్ళందరూ శిక్షార్హులే. ఇలాంటి వికృత సంఘటనలకు అడ్డుకట్ట కట్టాల్సిందే.

- అమరజ్యోతి

కలిసి కట్టుగా ఎదుర్కొందాం



'జాతికి గ్రహణం పట్టిన వేళ, మాతృభూమి మొర పెట్టిన వేళ' అని కవి వాపోయినట్లుగా నేటి అరాచకాల అత్యాచారాల భారతం కల్లోల పరుస్తుండటం పెను విషాదం. రాజకీయాలు, మతం జతకట్టి ఆదివాసీ, దళిత, మైనారిటీ సమూహాలపై చేస్తున్న దాడులు, లౌకిక ప్రజాస్వామ్య వాదులపై బెదిరింపులు, నిర్బంధాలు పతనమైన సాంస్కృతిక విలువల శిథిలావస్థను చూపుతు న్నాయి. భరతమాతకు వారసులైన మహిళలను అవమానించడం, హింసించడమే మతధర్మం, దేశభక్తి, అసలు రాజకీయమని పాలకులు పెద్దలు నిరూపించదల్చుకుంటె అదే పెద్ద సంక్షోభం. కలిసికట్టుగా ఎదుర్కొందాం మనమందరం.

- అనిశెట్టి రజిత

దాడి జరిగేది ముందు స్త్రీపైనే



మనకి మణిపూర్ ఉదంతం కొత్తా కాదు. రేపు జరగదు అన్న నమ్మకమూ లేదు. ఏ సమూహంలో అయినా దాడి జరిగేది ముందు స్త్రీ పైనే. స్త్రీని గౌరవించ మని పదేపదే చెప్పేది ఈ దేశమే, దాడి చేసేదీ ఈ దేశమే. అయితే ఏ స్త్రీని దెబ్బ కొడుతుంది? ఏ స్త్రీ దాడికి గురవుతూనే ఉంది? ఏ స్త్రీ నిరాకరణకి లోనవుతూనే ఉంది? అన్న ప్రశ్నలు వేసుకున్నప్పుడు ఏ స్త్రీలు క్షేమంగా ఉన్నారో తెలుస్తుంది. నిమ్న జాతి స్త్రీలపై హింసను ఆపండి అని ఎవరిని బతిమిలాడితే ఈ ఘోరాలు ఆగుతాయో!

- మానస ఎండ్లూరి

రేపు మన వరకు రావొచ్చు



భారతదేశ ప్రథమ పౌరురాలు ఒక గిరిజన మహిళ. గిరిజన స్త్రీల మాన ప్రాణాల మీద అమానుష కరంగా హత్యాచారాలు నోరు మెదపక పోవడం దుర దృష్టకరం. గిరిజన స్త్రీలపైన సాముహిక అత్యా చారాలు, హత్యలు జరగ డానికి కారణం జాతి, కుల, మత, లింగ, వివ క్షత. వీటి వల్ల హింసకు గురవ్వడం ఒక ఎత్తు అయితే, వనరుల కోసం జరిగే హింస మరొక ఎత్తు. ఇక్కడ వేటాడబడేది, బలయ్యేది, బాధితులుగా మిగిలేది కేవలం స్త్రీలు మాత్రమే. నిన్న గుజరాత్, రాజస్థాన్, చత్తీస్ గడ్‌లలో, ఈ రోజు మణిపూర్లో, రేపు మన వరకు కూడా వ్యాపించే ప్రమాదమున్నది. ఈ మారణ హోమాలను సృష్టించి, మతోన్మాదులను, నర హంతకులను పెంచి పోషిస్తున్నది ఎవరు? పాలకులు కాదా. పైకి మాత్రం 'బేటీ బచావో బేటీ - బేటీ పడావో' వంటి అమలు చేయని నినాదాలు బాగా ఇస్తారు.

- లావుద్య సుజాత



ప్రజలను వంచిస్తూనే ఉన్నారు



మణిపూర్లో మహిళలపై అఘాయిత్యాలు, సామూహిక లైంగికదాడులు చేస్తున్నా అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అయితే ఇది కొత్తగా జరిగినది కాదు. అమృతోత్సవం జరుపుకుంటున్న దేశంలో ఏదో ఒక ఆరని చిచ్చు రగులుకుంటూనే ఉంది. సమాజంలో ఎక్కడ ఏ ఘర్షణ జరిగినా బలయ్యేది ప్రధానంగా మహిళే. ఒక వర్గాన్ని అవమానించాల్సి వచ్చినప్పుడల్లా మరో వర్గం మహిళ వివస్త్ర కావాల్సిందేనా? కులాన్నీ మతాన్నీ తాడుగా పేని మెడకి తగిలించి దేశమంతా ప్రదర్శించి భయభ్రాంతులను చేయాల్సిందేనా? ఇక్కడ స్త్రీలు పూజింపబడతారని భుజాలు చరుచుకుంటునే ఉన్నాం. స్త్రీని పూజించనక్కర్లేదు, ఒక మనిషిగా చూడండి. స్వార్థంతో ఈ తరహా విద్వేషాలను రగిలించి ప్రజల్ని రక్షిస్తామని మోసగించకండి. ఎప్పటికప్పుడు ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. మహిళలకు రక్షణగా ఏ చట్టాలూ, న్యాయాలూ నిలబడడం లేదు.

- శీలా సుభద్రాదేవి

సిగ్గుమాలిన సంఘటన



సమాజంలో నిరంతరం దళితులు, మైనారిటీలు, ఆదివాసీలపై, స్త్రీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వేధింపులు, అవమానాలకు అంతే లేకుండా పోయింది. అట్లాంటి అతి దారుణమైన సంఘటనయే మణిపూర్‌లో జరిగింది. ముగ్గురు మహిళలను నగ్నంగా ప్రదర్శించి, వారిలో ఒక మహిళపై అత్యాచారం చేసి వాళ్ళను, వాళ్ళ కుటుంబాలను శారీరకంగా, మానసికంగా హింస కు గురి చేశారు. స్త్రీలు భరతమాత ప్రతినిధుల నడం ఉట్టి మాటల్లోనే అనడానికి ఈ సిగ్గుమాలిన సంఘటనలే నిదర్శనం. పేరుకేనా లౌకికరాజ్యం, ప్రజాస్వామ్యం, సమాన హక్కులు, దేశభక్తి. మణిపూర్‌తో సహా అంతటా పీడిత వర్గాలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అన్యాయాలను ప్రశ్నించడం, సంఘటితమై ఖండించడం మనందరి కనీస బాధ్యత.

- డా. కొమర్రాజు రామలక్ష్మి

ఒక విరోధాభాస



మండుతున్న మణిపూర్లో మానవ హక్కులు మంట గలిపి మైనారిటీలు, స్త్రీలు, పిల్లల మీద అమానవీయమైన దాడులను ఖండిస్తున్నాను. నిన్న గుజరాత్ నేడు మణిపూర్. మనం ఇలాగే మౌనం వహిస్తే రేపు మరొకరు. వీటికి రాజకీయ నాయకులు, పోలీసుల మౌనం శోచనీయం. మూకుమ్మడిగా మతోన్మాదంతో స్త్రీల మీద దాడులకు, అత్యాచారాలకి దిగుతున్నారు. అటు మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రిగానీ ఇటు రాష్ట్రపతి, ఇతర కేంద్ర ప్రభుత్వం నోరు మెదపక పోవడం బాధాకరం. ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా వున్న దేశంలో గిరిజన స్త్రీలనే ఇలా నగ్నంగా ఊరేగించడం ఒక విరోధాభాస.

- డి. లక్ష్మీ సుహాసిని

సేకరణ: కె. ఎన్. మల్లీశ్వరి
ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక



నెరవేరిన ప్రతిపక్షాల లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అంతరం ప్రారంభమైన సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ కొనసాగింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు అధికార,ప్రతిపక్ష సభ్యులు మాట్లాడిన తరువాత ప్రధాని మోడీ సమాధానం ఇచ్చారు. అనంతరం మూజువాణి ఓటుతో అవిశ్వాస తీర్మానాన్ని తిరస్కరించారు.

ప్రతిపక్ష ఎంపీల వాకౌట్

అవిశ్వాస తీర్మానంపై ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ సమాధానం ఇచ్చినప్పుడు ప్రతిపక్షాలు వాకౌట్ చేసి నిరసన తెలిపాయి.. గురువారం ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ నుంచి రెండు సార్లు వాకౌట్ చేశారు. తొలుత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతుండగా ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేయగా, తరువాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమాధానం ఇచ్చిప్పుడు వాకౌట్ చేసి నిరసన తెలిపారు.

చర్చలో పాల్గొనని టీడీపీ

అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో టీడీపీ మినహా అన్ని పార్టీలు పాల్గొన్నాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రతిపాదించిన ఈ అవిశ్వాస తీర్మానంపై మూడు రోజుల పాటు జరిగిన చర్చలో టీడీపీ నుంచి ఒక్కరూ కూడా మాట్లాడలేదు. ఒక్కొక్క ఎంపీ ఉన్న పార్టీల సభ్యులు కూడా చర్చలో పాల్గొన్నారు. కానీ ముగ్గురు సభ్యులున్న టీడీపీ నుంచి చర్చలో ఎవ్వరూ పాల్గొలేదు. ఇటీవల లోక్‌సభ, రాజ్యసభల్లో కీలకమైన ఢిల్లీ పౌర సేవల బిల్లుపై జరిగిన చర్చలో కూడా టీడీపీ నుంచి ఎవరూ పాల్గొనలేదు.

కాగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ మీడియాతో మాట్లాడుతూ..తాము మణిపూర్ కు న్యాయం చేయాలనే డిమాండ్‌తో పాటు ప్రదాని మోడీని సభ రప్పించటానికే ఈ అవిశ్వాసం తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు.

వీఆర్‌ఏల సర్దుబాటు నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

పలువురు వీఆర్‌ఎలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ల వాదనతో ప్రాథమికంగా ఏకీభవించిన హైకోర్టు జీవోలను సస్పెండ్ చేస్తూ జులై 24కి ముందు స్థితిని కొనసాగించాలని ఆదేశించింది. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎన్నికల కమిషన్‌ను ప్రతివాదుల జాబితా నుంచి తొలగించాలని పిటిషనర్లను హైకోర్టు ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

ఎందుకింత కక్ష?

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దాడులు జరుగుతున్నంత కాలం పుర్కాయస్థ, గీతా హరిహరన్‌లను గృహనిర్బంధంలోనే ఉంచారు. బయటికి వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. కనీసం ఫోన్‌ను ఉపయోగించేందుకు కూడా అనుమతించలేదు.

విదేశీ నిధులు, మనీ లాండరింగ్ ఆరోపణలపై దాడులు జరిగాయంటూ ఈడీ అధికారులను ఉటంకిస్తూ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే తమపై వచ్చిన ఆరోపణలను న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. అవి నిరాధారమైన ఆరోపణలని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని తెలిపింది. ఎడిటర్స్ గిల్డ్, కమిటీ టూ ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే), ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ) తదితర సంస్థలు, ప్రజాస్వామ్య వాదులు ఆ దాడులను తీవ్రంగా ఖండించారు. అయినా కుక్క తోక వంకర అన్న సామెతను నిజం చేస్తూ ఇప్పుడు మరోసారి దాడులకు తెగబడ్డారు.

ఏం చేస్తోంది?

అసలు న్యూస్‌క్లిక్ పోర్టల్ మీద ఎందుకింత కక్ష? ఎందుకంటే వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు జరిపిన ఆందోళనలపై ఆ పోర్టల్ పలు కథనాలు ప్రచురించింది. దాని నివేదికలు, విశ్లేషణాత్మక వీడియోలు లక్షలాది మంది పాఠకులను కదిలించాయి. ఇది సహజంగానే ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. న్యూస్‌క్లిక్ పోర్టల్ భావ ప్రకటనా స్వేచ్ఛకు పెద్దపీట వేస్తోంది. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తోంది. ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు ప్రచురించేందుకు ప్రధాన స్రవంతి మీడియా వెనుకాడుతుంటే న్యూస్‌క్లిక్ వంటి స్వతంత్ర సంస్థలు వాస్తవాలను వెలుగులోకి తెస్తున్నాయి. ప్రభుత్వ దుర్నీతిని ఎండగడుతున్నాయి.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పాఠకులకు చేరవేస్తున్నాయి. అందుకే న్యూస్‌క్లిక్‌పై మోడీ ప్రభుత్వం కన్నెర్ర చేస్తోంది. ఆర్థిక అవకతవకలకు పాల్పడిందంటూ తప్పుడు ఆరోపణలతో వేధింపులకు పాల్పడుతోంది. సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌ను ఎలా వేధించారో, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు ఈడీ, ఇతర సంస్థలను ఎలా ప్రయోగించారో అందరికీ తెలిసిందే. చివరికి అమ్నెస్టీ మన దేశంలో తన దుకాణాన్ని మూసేసింది. ఇప్పుడు న్యూస్‌క్లిక్‌ను కూడా అణగదొక్కాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అకృత్యాలు, అరాచకాలను ప్రధాన మీడియా దాచి పెడుతుంటే న్యూస్‌క్లిక్ మాత్రం నిర్భయంగా సమాజానికి చేరవేస్తోంది.

పింఛన్ నిధులు ప్రచారానికి!

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం, విద్య, కమ్యూనికేషన్ కార్యకలాపాల కోసం కేటాయించిన రూ.2.83 కోట్లను మంత్రిత్వ శాఖలోని ఇతర పథకాలకు మళ్లించడంతో ఆయా కార్యకలాపాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించలేకపోయారు.

ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఒడిశా, జమ్మూకాశ్మీర్, బీహార్, గోవా రాష్ట్రాలకు అదనంగా రూ.57.45 కోట్లను మళ్లించారని కూడా కాగ్ తెలిపింది. ఉదాహరణకు ఐజీఎన్‌ఓఏపీఈఎస్ కింద రూ.42.93 కోట్ల కేంద్ర, రాష్ట్రాల వాటాను 2018-19లో ఐజీఎన్‌డీపీఎస్ కింద పింఛన్ల చెల్లింపుల కోసం బీహార్‌కు మళ్లించారు. అదే విధంగా రాజస్థాన్‌లో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 12,347 లబ్దిదారులకు సంబంధించిన నిధులను దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు, ఆస్థా కార్డుదారుల ఎల్ఐసీ బీమా ప్రీమియంల చెల్లింపుల కోసం వినియోగించారు.

ఆయుష్మాన్ భారత్‌లో...

తమిళనాడులో ఆయుష్మాన్ భారత్-పీఎం జన్ ఆరోగ్య యోజన (ఎబీ-పీఎంజేఏవై) పథకం కింద నమోదైన 1,285 మంది లబ్దిదారులను '000000000000' ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేశారన్న విషయం మీకు తెలుసా? పోనీ ఈ పథకంలో చేర్చిన 43,187 కుటుంబాలలో సభ్యుల సంఖ్య 11 నుండి 200 వరకూ ఉన్న విషయమైనా తెలుసా? పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో కాగ్ ఈ కుటుంబాల సమాచారాన్ని విశ్లేషించగా అసలు విషయం బయటపడింది. 'కుటుంబంలో ఇలా అవాస్తవ సంఖ్యలో సభ్యులు ఉండడాన్ని గమనిస్తే లబ్దిదారుల నమోదు ప్రక్రియలో సరైన పద్ధతులు పాటించలేదని అర్థమవుతుంది. అదీకాక మార్గదర్శకాలలో కుటుంబానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వకపోవడాన్ని కూడా లబ్దిదారులు అవకాశంగా తీసుకున్నారు' అని కాగ్ తెలిపింది. మరీ ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన రోగి, అదే సమయంలో వేర్వేరు ఆస్పత్రులలో చేరాడు. ఇది ఎలా సాధ్యం? పైగా ఓ ఆస్పత్రిలో పడకల సంఖ్య కంటే చేరిన రోగుల సంఖ్యే ఎక్కువగా నమోదైంది.

లబ్దిదారుల నమోదులో పొరబాటు జరిగిన మాట నిజమేనని జాతీయ ఆరోగ్య సంస్థ అంగీకరించింది. సమాచారంలో వ్యత్యాసాలను ఎప్పటికప్పుడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల దృష్టికి తెచ్చామని తెలిపింది. అయితే ప్రజారోగ్యం అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం కాబట్టి అంతిమ నిర్ణయం తీసుకునేది వారేనని స్పష్టం చేసింది. లబ్దిదారుల ఎంపిక కోసం రాష్ట్రాలు తమ సొంత ఐటీ వేదికలను ఉపయోగించుకుంటాయని చెప్పింది.

ఇదిలావుంటే ఏడున్నర లక్షల మంది లబ్దిదారులను ఒకే ఫోన్ నెంబర్ '9999999999'తో అనుసంధానం చేశారు. పైగా దానిలో పది అంకెలు ఉన్నాయి. దీనికి ఆరోగ్య సంస్థ వివరణ ఇస్తూ పథకం ప్రారంభంలో లబ్దిదారులను గుర్తించే సమయంలో మొబైల్ నెంబర్ ఇవ్వడాన్ని తప్పనిసరి చేయలేదని, దీంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపే వారు పది అంకెల నెంబరును నమోదు చేశారని తెలిపింది.

అర్వింద్‌వి దిగజారుడు మాటలు

(మొదటిపేజీ తరువాయి)

చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్‌లతో కలిసి హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. తాను నిజామాబాద్ ఎంపీగానే పోటీ చేసి గెలుస్తానని కవిత ధీమా వ్యక్తంచేశారు. నిజామాబాద్ నుంచి కోరుట్లకు పారిపోతున్నాడనీ, కోరుట్ల ఎమ్మెల్యేగా పోటిచేస్తానని అందుకే అంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరంపై బీజేపీ ఎంపీ తప్పుడు ప్రచారం చేశారని, దీనిపై తమ పార్టీ ఎంపీలు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారని గుర్తుచేశారు. బండి సంజయ్‌కు ఎక్కడ ఏం మాట్లాడాలో తెలియదన్నారు. 24 గంటల కరెంటు లేదంటున్న ఆయన కరీంనగర్ బీజేపీ ఆఫీస్ కరెంటు స్విచ్‌లో వేలు పెట్టి చూడాలని చురకలంటించారు. సీఎంకు సవాల్ విసిరే స్థాయి అర్వింద్‌కు లేదన్నారు. ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్‌బిగాల మాట్లాడుతూ పదేండ్ల కింద నిజామాబాద్ జిల్లా ఎట్లుందో ఇప్పుడు ఎలా ఉందో ప్రజలందరికీ తెలుసన్నారు. అర్వింద్ ఎంపీగా గెలవడంతో నిజామాబాద్ ఇరవై ఏండ్లు వెనక్కి పోయిందన్నారు. ఈ సారి ఆయనకు డిపాజిట్ కూడా దక్కదన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని కోరారు. నోరు అదుపులో పెట్టుకోవాలని ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు.

బుద్వేల్ భూముల వేలంలో ఆదాయం రూ.3625.73 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

వేయగా.. ప్రభుత్వానికి రూ.3,625.73 కోట్ల ఆదాయం చేకూరింది. ఎకరం ధర అత్యధికంగా రూ.41.25 కోట్లు పలకగా, అత్యల్పంగా రూ.33.25 కోట్లు పలికింది.

రాజేంద్రనగర్‌లోని బుద్వేల్‌లో ఔటర్ రింగ్ రోడ్డు పక్కన 100 ఎకరాల్లో 14 భారీ ప్లాట్లను హెచ్‌ఎండీఏ అభివృద్ధి చేసింది. ఎకరం భూమి కనీస నిర్దేశిత ధర రూ.20 కోట్లుగా నిర్ణయించింది. ఈ లెక్కన 100 ఎకరాలకు రూ.2 వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసింది. కానీ ప్రభుత్వ అంచనాలకు మించి ధర పలికింది. భూములపై హైకోర్టులో విచారణ సందర్భంగా హెచ్‌ఎండీఏ అడ్వకేట్స్ పూర్తి రికార్డులను కోర్టుకు అందజేసి వాదనలు వినిపించారు.

దీంతో ఈ భూముల వేలంపై స్టే ఇచ్చే ందుకు హైకోర్టు నిరాకరించింది. పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు వేలం లో పాల్గొని విజయవంతం చేశారని హెచ్‌ఎమ్‌డీఏ అధికారులు తెలిపారు.

గ్రూప్-2 అభ్యర్థులపై లాఠీచార్జీ


- ఎల్లుండి ఉద్యమం ఉధృతం చేస్తాం : అభ్యర్థుల హెచ్చరిక
- ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలి : కోదండరామ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో ఈనెల 29,30 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేశారు. వరుస పరీక్షలు వద్దనీ, సన్నద్ధమయ్యేందుకు తగిన సమయమివ్వాలని కోరుతున్నారు. అయితే వాటిని వాయిదా వేయాలని కోరుతూ వారు చేపట్టిన టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా అభ్యర్థులు తరలొచ్చారు. గ్రూప్-2 వాయిదా వేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించారు. ఈ సమయంలో పోలీసులకు, అభ్యర్థులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దొరికిన వారిని దొరికినట్టుగానే అరెస్టు చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం దిగొచ్చి పరీక్షలను వాయిదా వేసే వరకు నిరసనను విరమించేది లేదని అభ్యర్థులు స్పష్టం చేశారు. అయితే అభ్యర్థులు భారీగా హాజరు కావడంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీచార్జీ చేశారు. కొందరు అభ్యర్థులకు స్వల్పంగా గాయాలయ్యాయి. దీంతో అక్కడ పరిస్థితి ఘర్షణ వాతావరణానికి దారితీసింది. శాంతియుతంగా నిరసన చేపట్టిన అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని పలువురు ఖండించారు. ఈ ఆందోళనకు టీజేఎస్ అధినేత కోదండరామ్, టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. టీఎస్‌పీఎస్సీ వద్ద నిర్వహించిన నిరసనలో వారు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ నిర్ణయమే కీలకం...

టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, సభ్యుడు



లింగారెడ్డిని ఏడుగురు గ్రూప్-2 అభ్యర్థులు కలిసి పలు విషయాలను చర్చించారు. ఈనెల ఒకటి నుంచి 23 వరకు గురుకుల బోర్డు పరీక్షలు, వచ్చేనెల 12 నుంచి అక్టోబర్ మూడో తేదీ వరకు జేఎల్ పరీక్షలతోపాటు, వచ్చేనెల 15న టెట్ రాతపరీక్షలున్నాయని అభ్యర్థులు వివరించారు. ఈ రెండు పరీక్షల వల్ల గ్రూప్-2 రాతపరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షకు పరీక్షకు మధ్య కాలవ్యవధి ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, అభ్యర్థులు అన్ని పరీక్షలకు సన్నద్ధమయ్యేలా వెసులుబాటు కల్పిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 29,30 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలని కోరారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ బి జనార్దన్‌రెడ్డి అందుబాటులో లేరనీ, అభ్యర్థుల ఆందోళనకు సంబంధించిన సమాచారాన్ని ఆయనకు పంపించామని కార్యదర్శి అనితా రామచంద్రన్ అభ్యర్థులతో చెప్పారు. చైర్మెన్ వచ్చాక రెండు రోజుల్లో (48 గంటల్లో) నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో అభ్యర్థులు ఆందోళనను విరమించారు.

ఆందోళనకు అనుమతి ఇచ్చిన డీసీపీ వెంకటేశ్వర్లు

టీఎస్‌పీఎస్సీ వద్ద గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళనకు పోలీసుల అనుమతి లేదు. వారితో సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆందోళన ఆపేయాలనీ, లేదంటే అందరినీ అరెస్ట్ చేస్తామంటూ హెచ్చరించారు. ఉదయం వచ్చిన కొందరు అభ్యర్థులను ముందస్తుగా అరెస్ట్ చేశామనీ, ఈ ఆందోళన విరమించకపోతే మిగతా వారినీ అరెస్ట్ చేస్తామని చెప్పారు. శాంతియుతంగా ధర్నా చేసుకుంటామమంటూ ఈ సందర్భంగా కోదండరాం చేసిన విజ్ఞప్తి మేరకు గంటపాటు అనుమతి ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీపై నమ్మకం లేదని అభ్యర్థులు అన్నారు. మంత్రి కేటీఆర్ వచ్చి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేస్తున్నట్టు లిఖితపూర్వకంగా ప్రకటన ఇవ్వాల్సిందేనని పట్టుపట్టారు. అభ్యర్థులను చెదరగొట్టేందుకు పోలీసులు యత్నించారు. అయినా వెళ్లకపోవడంతో లాఠీచార్జీ చేశారు.

రెండు నెలలు వాయిదా వేయాలి : కోదండరామ్

గ్రూప్-2 రాతపరీక్షలను రెండు నెలలపాటు వాయిదా వేయాలని కోదండరామ్ ఆందోళన సందర్భంగా డిమాండ్ చేశారు. అభ్యర్థుల న్యాయమైన డిమాండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. వరుసగా పరీక్షలను నిర్వహించడం వల్ల అభ్యర్థులు మానసికంగా ఒత్తిడికి లోనవుతారని అన్నారు. అభ్యర్థుల కోరిక మేరకు రెండు నెలల సమయమిచ్చి గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రియాజ్, పిల్లి సుధాకర్, విద్యార్థి జన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి అరుణ్ కుమార్, గోపి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజకీయ నాయకులకు వినతిపత్రాలు

గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలంటూ జిల్లాల్లో రాజకీయ పార్టీల నాయకులను శుక్రవారం కలిసి వినతిపత్రాలను సమర్పించాలని అభ్యర్థులు నిర్ణయించారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను చేపట్టి, కలెక్టర్లకు వినతిపత్రాలను సమర్పించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ నుంచి సానుకూల స్పందన రాకపోతే ఆదివారం నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అభ్యర్థులు భావిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలనూ ఏకం చేసి అఖిలపక్షం ఆధ్వర్యంలో వివిధ దశల్లో ఉద్యమించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.


మహేష్‌బాబు

పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్

మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రూపొందున్న మూడవ చిత్రం 'గుంటూరు కారం'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై నిర్మాత ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ సూపర్ కాంబినేషన్‌లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా స్టైలిష్ మాస్ అవతార్‌లో కనిపిస్తున్న మహేష్ సూపర్ మాస్ పోస్టర్‌లను చిత్ర బృందం విడుదల చేసింది.

ఈ పోస్టర్లలో మహేష్‌బాబు లుక్‌ని చూసి ఆయన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇప్పటికే సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా మాస్ స్ట్రైక్ పేరుతో విడుదల చేసిన గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో వైరల్‌గా మారింది. గ్లింప్స్‌కి తమన్ అందించిన నేపథ్య సంగీతం విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను మరింత పెంచింది. అత్యంత విజయవంతమైన కలయికగా పేరు తెచ్చుకున్న త్రివిక్రమ్-తమన్ కాంబినేషన్ పై ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకుని, తమన్ ఈ చిత్రానికి కూడా అద్భుతమైన సంగీతాన్ని అందించడానికి కృషి చేస్తున్నారు. ఈనెల ద్వితీయార్థంలో ఈ సినిమా షూటింగ్‌ని పునఃప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా, మీనాక్షి చౌదరి మరో కథానాయికగా మహేష్‌బాబు సరసన మెరవబోతున్నారు.

నవచిత్రం

జైలర్.. బ్లాక్‌బస్టర్ హిట్


దిల్‌రాజు, సునీల్ నారంగ్

రజనీకాంత్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్'. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రాన్ని తెలుగులో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ గ్రాండ్‌గా విడుదల చేశాయి. గురువారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఈ చిత్ర సక్సెస్‌మీట్‌లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, 'జైలర్ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీప్లెక్స్ కలసి మేం విడుదల చేశాం. ప్రేక్షకులు, మీడియా, ఇండస్ట్రీ అన్ని వైపుల నుంచి రజనీకాంత్‌కి మళ్ళీ బ్లాక్ బస్టర్ హిట్ దక్కిందని చెబుతున్నారు. థియేటర్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూసి ఆంధ్రలో చాలా సెంటర్స్‌లో మాట్నీ నుంచి అదనంగా థియేటర్స్ యాడ్ అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రానికి యునానిమస్‌గా బ్లాక్‌బస్టర్ టాక్ వచ్చింది. ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేము మొదటిసారి కలిసి విడుదల చేయడం, ఇంత పెద్ద విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

'ఈ చిత్ర రైట్స్‌ని ఇచ్చిన సన్ పిక్చర్స్, కళానిధి మారన్‌కి ధన్యవాదాలు. ఈ సినిమా చాలా పెద్ద సూపర్ హిట్. సన్ పిక్చర్స్‌తో భవిష్యత్తులోనూ కలిసి పని చేయాలని కోరుకుంటున్నాం. ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని మరో నిర్మాత సునీల్ నారంగ్ చెప్పారు.

మంచి సోషల్ మెసేజ్‌తో గాండీవధారి అర్జున



వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ అండ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 25న భారీ రేంజ్‌లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ని మేకర్స్ ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వరుణ్ తేజ్ మాట్లాడుతూ, 'మా సినిమా ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని అనుకుంటున్నాను. ప్రవీణ్ సత్తారు ఈ కథ చెప్పినప్పుడు బాగా నచ్చేసింది. ఓ ప్రాబ్లెమ్ గురించి సినిమా తీస్తున్నప్పుడు ఓ నటుడిగా ఇలాంటి సినిమా చేయటం నా బాధ్యతగా అనిపించింది. ట్రైలర్ చూసి యాక్షన్ మాత్రమే ఉంటుందని అనుకోవద్దు. దానికి మించి సినిమాలో చాలానే ఉన్నాయి. మంచి ఎమోషన్స్ ఉంటాయి. దేశానికి వచ్చే సమస్య ఏంటనేది చూపించాం. థియేటర్స్‌లో మీరు చూస్తే మన చుట్టూ ఇలా జరుగుతుందా అని అనుకుంటారు. అయితే ఇదేమీ స్పై మూవీ కాదు. ఇప్పటి వరకు నేను చేసిన సినిమాలకు పూర్తి భిన్నమైన సినిమా ఇది. ఈ సినిమా షూటింగ్‌ను ఎక్కువ భాగం విదేశాల్లో చేశాం. కథ డిమాండ్ మేరకే అలా చేయాల్సి వచ్చింది. ఫారిన్ కంట్రీస్‌లో షూటింగ్ చేయటం కొత్తేమీ కాదు. ఇందులో నేను బాడీగార్డ్ రోల్ చేశాను. అలాగనీ ఇదేమీ స్పై మూవీ కాదు. ఓ వారంలో జరిగే కథ ఇది. ' అని అన్నారు.

'ఈ సినిమాలో మంచి సోషల్ మెసేజ్ ఉంది. యూరప్, అమెరికాల్లో షూటింగ్ చేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాం. వరుణ్ తేజ్‌తో మేం చేసిన తొలి సినిమా 'తొలి ప్రేమ' మంచి హిట్ అయ్యింది. సాయితేజ్‌తో చేసిన 'విరూపాక్ష' కూడా మంచి హిట్ అయ్యింది. ఇప్పుడు 'గాండీవధారి అర్జున' కూడా మంచి హిట్ అవుతుంది' అని నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ చెప్పారు.

దర్శకుడు ప్రవీణ్ సత్తారు మాట్లాడుతూ, "ట్రైలర్ మాదిరిగానే సినిమా కూడా బావుంటుంది. సినిమాలో మంచి ఎమోషన్స్ ఉంటాయి. భూమిపై ఉన్న వనరులను మన ఇష్టానుసారం వాడేస్తున్నాం. భవిష్యత్ తరాల గురించి మనం ఆలోచించటం లేదు. గ్లోబల్ వార్మింగ్ గురించి జనరలైజ్ చేసి సినిమాను తెరకెక్కించాం' అని తెలిపారు.

'ఇందులో నటించే అవకాశం ఇచ్చిన బాపినీడుకి, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్‌కి, అలాగే డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుకి థ్యాంక్స్. నన్ను అద్భుతంగా సిల్వర్ స్క్రీన్‌పై చూపించారు. వరుణ్ తేజ్ మంచి కోస్టార్. సినిమాను థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి' అని హీరోయిన్ సాక్షి వైద్య చెప్పారు. ఆర్ట్ డైరెక్టర్ కామేష్ మాట్లాడుతూ, 'ఈ 'సినిమాలో వర్క్ చేయటం హ్యాపీగా ఉంది. ఆర్ట్ డైరెక్షన్‌కి మంచి స్కోప్ ఉన్న స్క్రిప్ట్ ఇది' అని అన్నారు.

భిన్న కాంబినేషన్‌లో నయా సినిమా షురూ

'డీజే టిల్లు' వంటి బ్లాక్ బస్టర్‌తో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్‌వీసీసీ బ్యానర్‌పై రూపొందుతున్న 37వ సినిమా గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. బాపినీడు.బి సమర్పణలో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకుడిగా ఈ సినిమాను సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు. హీరోపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, మరో నిర్మాత దిల్ రాజు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమానికి మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, యువీ క్రియేషన్స్ వంశీ, దామోదర్ ప్రసాద్, నందినీ రెడ్డి, రాధా మోహన్, కార్తీక్ వర్మ, సుబ్బు, మిర్యాల రవీందర్ రెడ్డి, కోన వెంకట్, నీరజ కోన తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ, 'భాస్కర్ డైరెక్టర్‌గా సిద్ధు జొన్నలగడ్డతో మా బ్యానర్‌లో సినిమా చేయటం ఎంతో హ్యాపీగా ఉంది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే సినిమా ఇది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తాం' అని చెప్పారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాయి ప్రకాష్, పొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్ల.


సిద్దు జొన్నలగడ్డ, అల్లు అరవింద్

2019 ప్రపంచకప్ మిగిల్చిన గాయాలు ఇంకా తాజాగానే ఉన్నాయి. నం.4 బ్యాటర్ ఎంపికలో సెలక్షన్ కమిటీ, జట్టు మేనేజ్‌మెంట్ చేసిన తప్పిదం అత్యుత్తమ జట్టుకు టైటిల్‌ను దూరం చేసింది. నాలుగేండ్లు గడిచినా.. భారత క్రికెట్‌లో ఎటువంటి మార్పు లేదు. మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్‌లో అత్యంత కీలకమైన నాల్గో స్థానంలో ఎవరు ఆడతారనే ప్రశ్నకు సమాధానమే కరువైంది. శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ గాయాల నుంచి కోలుకుంటున్న క్రమంలో.. ఆసియా సహా వరల్డ్‌కప్‌కు యువ బ్యాటర్ తిలక్ వర్మను నం.4 బ్యాటర్‌గా ఎంచుకోవాలనే డిమాండ్లు ఆసక్తి రేపుతున్నాయి. ఈ సందర్భంలో.. భారత కెప్టెన్ రోహిత్ శర్మ నం.4 బ్యాటర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఏండ్లుగా వేధిస్తున్న సమస్య!

• నం.4 బ్యాటర్‌పై రోహిత్ శర్మ • ఆసక్తికరంగా ఆసియా కప్ సెలక్షన్

నవతెలంగాణ-ముంబయి



యువరాజ్ తర్వాత!

'భారత జట్టులో నం.4 బ్యాటర్ సమస్య ఇప్పటిది కాదు. యువరాజ్ సింగ్ వీడ్కోలు అనంతరం ఆ స్థానంలో సరైన ఆటగాడే కరువయ్యాడు. సుదీర్ఘ కాలంగా ఈ సమస్య భారత్‌ను వేధిస్తుంది. యువీ తర్వాత నాల్గో స్థానంలో కొంతమందికి అవకాశాలు కల్పించినా.. ఎవరూ నిలదొక్కుకోలేదు. కొంతకాలంగా భారత్‌కు నం.4 బ్యాటర్‌గా శ్రేయస్ అయ్యర్ ఆడుతున్నాడు. నిజానికి శ్రేయస్ ఆకర్షణీయ గణాంకాలు నమోదు చేశాడు. దురదృష్టశావత్తు అతడు గాయపడ్డాడు. దీంతో ఈ సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ఈ స్థానంలో కొత్తవారికి అవకాశాలు ఇవ్వటం నిత్యకృత్యంగా మారింది' అని రోహిత్ శర్మ అన్నాడు.

ఊహకందని గాయాలు

'గత నాలుగైదేండ్లలో గాయపడే క్రికెటర్ల సంఖ్య, శాతం విపరీతంగా పెరిగింది. ఇది మరీ ఎక్కువ. కీలక ఆటగాళ్లు గాయాలతో అందుబాటులో లేనప్పుడు.. ఇతర క్రికెటర్లతో ప్రయోగాలు చేయటం మినహా మరో మార్గం లేదు. నం.4 స్థానంలో సైతం జరుగుతున్నది అదే. నేను కెప్టెన్ కాకముందు సైతం ఇదే పరిస్థితి. నేను జట్టులో సీనియర్ సభ్యుడిగా పరిస్థితులు చూస్తూనే ఉన్నాను. గాయాలు, ఫామ్, ఫిట్‌నెస్ వంటి కారణాలతో ఎంతో మంది క్రికెటర్లు జట్టులో వచ్చి వెళ్లారు' అని రోహిత్ తెలిపాడు.

ఎవరికీ గ్యారంటీ లేదు

'భారత జట్టులో ఏ ఆటగాడు ఆటోమెటిక్ సెలక్షన్ కాదు. కెప్టెన్‌గా నా ఎంపిక సైతం అంతే. ఎవరికీ జట్టులో చోటు గ్యారంటీ లేదు. ఏది ఏమైనా.. నీకు జట్టులో చోటు ఖాయమైని మేము ఎవరితోనూ చెప్పము. విండీస్‌తో వన్డే సిరీస్ సహా ఇటీవల బాగా ఆడుతున్న కొంత మంది క్రికెటర్లకు జట్టులో తమ చోటుపై నమ్మకం ఉండొచ్చు. ఆసియా కప్‌కు జట్టును ఎంపిక చేసేందుకు రానున్న రోజుల్లో సెలక్షన్ కమిటీ సమావేశం ఉంటుంది. అక్కడ పలు స్థానాలకు ఆటగాళ్లకు ఎంపికపై ఆసక్తికర చర్చ ఉంటుంది. నిజాయితీగా చెబుతున్నా.. ఏ ఆటగాడు సైతం జట్టులో ఆటోమెటిక్‌గా చోటు సాధించలేదు. ప్రతి ఒక్కరు తమ స్థానం కోసం పోటీపడాల్సిందే' అని రోహిత్ కుండబద్దలు కొట్టాడు.

ఫిట్‌గా ఉంటే హ్యాపీ!

'శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ నాలుగు నెలలుగా ఎటువంటి క్రికెట్ ఆడలేదు. ఎన్‌సీఏలో రిహాబిలిటేషన్‌లో ఉన్నారు. పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు, మ్యాచ్‌కు ఫిట్‌గా ఉండేందుకు ఆ ఇద్దరు ఎంతో శ్రమిస్తున్నారు. ఇప్పుడే జట్టుపై ఏ నిర్ణయానికి రాలేదు. ఏం జరుగుతుందో చూద్దాం. శ్రేయస్, రాహుల్ అనుకున్న సమయానికి ఫిట్‌నెస్ సాధించటమే ప్రధానం, అదే మాకు హ్యాపీ' అని కెప్టెన్ పేర్కొన్నాడు.

కూర్పు కుదరాలి

'2023 వన్డే వరల్డ్‌కప్ ముంగిట ఆసియా కప్ సవాల్ ఉంది. ఆసియా కప్‌లో నాణ్యమైన జట్లను ఎదుర్కొనే అవకాశం లభించింది. ఆసియా కప్‌లో పరీక్షించాల్సిన పేర్లు కొన్ని ఉన్నాయి. ప్రపంచకప్‌లో ఏ కాంబినేషన్లతో వెళ్లటం సరైనదో చూడాలి. ఆసియా కప్, ప్రపంచకప్ నెగ్గటమే మా లక్ష్యం. కానీ ఇదే సమయంలో సమాధానం దొరకాల్సిన ప్రశ్నలు సైతం ఉన్నాయి. ఆసియా కప్‌లో నాణ్యమైన జట్లపై ఒత్తిడిలో ఆడాలని కోరుకుంటున్నాను' అని రోహిత్ శర్మ తెలిపాడు.

హైదరాబాద్ డబుల్ హ్యాట్రిక్



న్యూఢిల్లీ : ప్రొ పంజా లీగ్‌లో కిరాక్ హైదరాబాద్ డబుల్ హ్యాట్రిక్ సాధించింది. గురువారం కోచి కెడి'ఎస్‌పై 12-11తో గెలుపొందిన కిరాక్ హైదరాబాద్ వరుసగా ఆరో విజయం నమోదు చేసింది. ఓవరాల్‌గా సీజన్లో 9 మ్యాచుల్లో ఏడింట గెలుపొందిన కిరాక్ హైదరాబాద్ సెమీఫైనల్ బెర్త్ దాదాపు ఖాయం చేసుకుంది.

ఐస్ స్కేటర్లకు శాట్స్ చైర్మెన్ అభినందన



హైదరాబాద్ : ఐస్ స్కేటింగ్ ఆసియా చాంపియన్‌షిప్స్‌కు ఎంపికైన తెలంగాణ ఐస్ స్కేటర్లను శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అభినందించారు. ఆదిత్య, శివ, విష్ణులు ఆగస్టు 31 నుంచి బ్యాంకాక్‌లో జరగనున్న ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పాల్గొననున్నారు. అంతకుముందు, దక్షిణ కొరియాలో శిక్షణ శిబిరానికి హాజరు కానున్నారు.

ఆటలు

25 నుంచి వరల్డ్‌కప్ టికెట్లు

• ఐదు దశల్లో భారత్ మ్యాచ్‌ల టికెట్లు



న్యూఢిల్లీ : 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లో తొమ్మిది మ్యాచులను రీ షెడ్యూల్ చేసిన ఐసీసీ, బీసీసీఐ.. అభిమానులు ఎదురుచూ స్తున్న టికెట్ల అమ్మకాల షెడ్యూల్‌ను ప్రకటించింది. అక్టోబర్ 5న వరల్డ్‌కప్ ఆరంభ మ్యాచ్ జరుగనుండగా.. సరిగ్గా 41 రోజుల ముందు టికెట్లు అందుబాటులోకి రానున్నాయి. భారత్ మినహా ఇతర జట్ల మ్యాచుల (వార్మప్, మెయిన్) టికెట్లు ఆగస్టు 25 నుంచి అందుబాటులోకి వస్తాయి. ఇక భారత్ మ్యాచుల టికెట్లు ఐదు దశల్లో వెబ్‌సైట్‌లో ఉంచనున్నారు. ఆగస్టు 30న వార్మప్ మ్యాచులు (గువహటి, తిరువనంతపురం), 31న ఆస్ట్రేలియా, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్ మ్యాచుల టికెట్లు.. సెప్టెంబర్ 1న న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంకతో మ్యాచుల టికెట్లు.. 2న దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ మ్యాచ్ టికెట్లు.. 3న పాకిస్థాన్‌తో మ్యాచ్ టికెట్లు అమ్మకానికి పెట్టనున్నారు. ప్రపంచకప్ సెమీఫైనల్, ఫైనల్ టికెట్లు సెప్టెంబర్ 15 నుంచి అభిమానులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ఐసీసీ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.

సింధుకు తొలి రౌండ్లో బై

• ప్రపంచ చాంపియన్‌షిప్స్ డ్రా విడుదల



కౌలాలంపూర్ : బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత్ నుంచి 16 మంది షట్లర్లు పోటీపడుతున్నారు. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు, మెన్స్ సింగిల్స్‌లో ప్రణయ్, శ్రీకాంత్, లక్ష్యసేన్ బరిలో నిలువగా.. మిగతా షట్లర్లు డబుల్స్ విభాగాల్లో ఆడనున్నారు. 2019 చాంపియన్ సింధుకు తొలి రౌండ్లో బై లభించగా.. క్వార్టర్స్ దారిలో ఒకుహర, రచనోక్ సహా వరల్డ్ నం.1 అన్ సెయాంగ్ ఎదురు కానున్నారు. మెన్స్ సింగిల్స్‌లో ప్రణయ్, సేన్, శ్రీకాంత్‌లకు కఠిన డ్రా ఎదురైంది. ఆరంభం నుంచీ నాణ్యమైన షట్లర్లతో పోటీపడనున్నారు. మెన్స్ డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడి.. ఉమెన్స్ డబుల్స్‌లో ట్రెసా, గాయత్రిలకు సైతం తొలి రౌండ్లో బై లభించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి, రోహన్ పోటీపడుతున్నారు. ప్రపంచ చాంపియన్‌షిప్స్ ఆగస్టు 21 నుంచి 27 వరకు డెన్మార్క్‌లోని కోపెన్‌హేగన్‌లో జరుగనున్నాయి. 55 దేశాల నుంచి 375 మంది షట్లర్లు ఐదు విభాగాల్లో మెడల్స్ వేటలో పోటీపడుతున్నారు.

సీఈసీ, ఈసీ నియమాకాల్లో కేంద్రం పెత్తనం

• తీవ్రంగా వ్యతిరేకించిన సీపీఐ(ఎం) ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పునకు భిన్నంగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్ల (సీఈసీ) నియామకాల్లో కేంద్ర పెత్తనాన్ని జొప్పిస్తూ మోడీ సర్కార్ మరో దుర్మార్గమైన బిల్లును ముందుకు తెచ్చింది. సీఈసీల (నియామకం, సర్వీస్ నిబంధనలు, పదవీ కాలం) బిల్లును గురువారం రాజ్యసభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు సిఇసి, ఇసి నియామకాల కమిటీలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్నారు. అయితే సీజేఐ స్థానంలో ప్రధానమంత్రి ప్రతిపాదించే కేంద్ర మంత్రి సభ్యులుగా ఉంటారని తాజా బిల్లులో ప్రతిపాదించారు. ప్రతిపాదిత బిల్లు చట్టంగా మారితే సీజేఐ స్థానంలో కేంద్రమంత్రి సభ్యులుగా ఉంటారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాల్సి వుంటుంది. కేంద్రం ప్రతిపాదించిన బిల్లుతో ఎన్నికల వ్యవస్థ స్వతంత్రత దెబ్బతినే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ బిల్లును సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయనకు ప్రతిపక్ష ఎంపిలంతా మద్దతు తెలిపారు. చైర్మన్ వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు హోరెత్తించారు. దీంతో సభను వెంటనే చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ శుక్రవారానికి వాయిదా వేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నా కూతురు డిగ్రీ వరకు సదవాలే

- గ్రామీణ భారత్‌లోని 78 శాతం మంది తల్లిదండ్రుల్లో ఇదే అభిప్రాయం
- 'డెవలప్‌మెంట్ ఇంటెలిజెన్స్ యూనిట్' సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో బాలికల విద్య పట్ల తల్లిదండ్రుల ఆలోచన మారుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లోని 78 శాతం మంది తల్లిదండ్రులు వారి కూతుర్లను కనీసం డిగ్రీ వరకు చదివించాలని యోచిస్తున్నారు. డెవలప్‌మెంట్ ఇంటెలిజెన్స్ యూనిట్ నిర్వహించిన ఒక సర్వేలో ఈ విషయం వెల్లడైంది. స్టేట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఇన్ రూరల్ ఇండియా-2023 పేరుతో ఈ సర్వేను నిర్వహించారు. 6 నుంచి 16 ఏండ్ల మధ్య వయస్సు గల పిల్లలున్న తల్లిదండ్రుల నుంచి ఈ సర్వేలో అభిప్రాయాలు సేకరించారు. 20 రాష్ట్రాల నుంచి మొత్తం 6,229 మంది తమ అభిప్రాయాలను సర్వేలో వెల్లడించారు.

సర్వేలో వెల్లడైన విషయాల ప్రకారం.. 78 శాతం మంది వారి కూతుర్లను డిగ్రీ వరకు చదివించాలనే అభిప్రాయాన్ని తెలిపారు. కుటుంబాన్ని పోషించటం, ఇంటి పనులను చూసుకోవటం, తోబుట్టువులను చూసుకోవాలనే కారణంగా స్కూళ్లలో బాలికలు డ్రాపౌట్ అవుతున్నారని చెప్పారు. చదువులో అనాసక్తి కారణంగా 71.8 శాతం మంది బాలురు స్కూల్ డ్రాపౌట్లుగా మిగిలారు. కుటుంబం కోసం సంపాదించటానికి కూడా వారు డ్రాపౌట్ అవుతున్నారని 48.7 శాతం మంది చెప్పారు. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో 49.3 శాతం మంది విద్యార్థులు స్మార్ట్‌ఫోన్ యాక్సెస్‌ను కలిగి ఉన్నారు. అయితే, వీరిలో 76.7 శాతం మంది వీడియో గేమ్స్‌ను ఆడుతున్నారు. 56.6 శాతం మంది సినిమాలు చూస్తున్నారు.47.3 శాతం మంది మ్యూజిక్‌ను వింటుంటే...34 శాతం మంది మాత్రమే స్టడీ మెటీరియల్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. 18 శాతం మంది మాత్రం ఆన్‌లైన్ లెర్నింగ్, ట్యూటోరియల్ కోసం స్మార్ట్‌ఫోన్‌లను వాడుతున్నారు. భారత్‌లోని మూడు రాష్ట్రాల్లో 15-16 ఏండ్ల వయస్సు గ్రూపు విద్యార్థుల్లో పదిశాతానికి పైగా స్కూల్‌కు దూరంగా ఉంటున్నారు. ఇందులో యూపీ (15 శాతం), మధ్యప్రదేశ్ (17 శాతం), ఛత్తీస్‌గఢ్ (11.2 శాతం) రాష్ట్రాలు ఉన్నాయి.

కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా 42 శాతానికి పైగా రిజర్వ్‌డ్ టీచింగ్ పోస్టులు

- కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 45 కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులకు 42 శాతానికి పైగా ఉపాధ్యాయ పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపిన వివరాల ప్రకారం.. కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులకు 7,033 పోస్టులు మంజూరు చేశారు. వీటిలో జులై 1 నాటికి 3,007 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెంట్రల్ వర్సిటీల్లో ఖాళీగా ఉన్న రిజర్వ్‌డ్ టీచింగ్ పోస్టుల సంఖ్యపై జేడీయూ సభ్యుడు రామ్ నాథ్ ఠాకూర్ అడిగిన ప్రశ్నకు రాతపూర్వక సమాధానంలో భాగంగా మంత్రి ఈ సమాచారాన్ని లోక్‌సభలో వెల్లడించారు. ఓబీసీలకు సంబంధించి 46శాతం (1,665) పోస్టులు ఖాళీగా ఉండగా, ఎస్సీలకు 37 శాతం (837), ఎస్టీలకు 44 శాతం (505) టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రిజర్వ్‌డ్ కేటగిరీ కింద ఈ ఏడాది 517 మంది అభ్యర్థులను నియమించినట్టు కేంద్ర మంత్రి తెలిపారు. వీరిలో 285 మంది ఓబీసీలు, 150 మంది ఎస్సీలు, 82 మంది ఎస్టీలు ఉన్నారు.

సెంట్రల్ యూనివర్శిటీల్లో మొత్తం ఖాళీలపై సీపీఐ(ఎం) నేత జాన్ బ్రిట్టాస్ అడిగిన మరో ప్రశ్నకు ప్రధాన్ స్పందిస్తూ.. జులై 1 నాటికి 45 కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో 54,512 మంజూరైన పోస్టుల్లో 22,412 పోస్టులు విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలో రెగ్యులర్ మోడ్‌లో నడుస్తున్నాయని చెప్పారు. మిగతా పోస్టులు పూరించకుండానే ఉన్నాయి. "విరమణ, రాజీనామా, అదనపు అవసరాల కారణంగా ఖాళీలు ఏర్పడతాయి. ఖాళీలు వచ్చినప్పుడు వాటిని భర్తీ చేయాలని కేంద్రీయ విశ్వవిద్యాలయాలను ఆదేశించాం" అని కేంద్ర మంత్రి తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెనింగ్ మిషన్ రిక్రూట్‌మెంట్ పోర్టల్ ప్రకారం స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ల ద్వారా ఇప్పటివరకు 6,087 పోస్టులను భర్తీ చేసినట్టు ఆయన చెప్పారు.

నిజర్ గగనతలాన్ని అతిక్రమించిన ఫ్రాన్స్

ప్రపంచ సమకాలీనం


పారిస్ : తమ గగనతలాన్ని ఫ్రాన్స్ అతిక్రమించి, సైనిక జోక్యంతో జైలు నుంచి ప్రమాదకరమైన టెర్రరిస్టులను విడుదల చేసిందని నిజర్ సైనిక ప్రభుత్వం ఆరోపించింది. టెర్రరిస్టుల విడుదలతో తమకు సంబంధం లేదని, చట్టప్రకారమే తమ సైనిక విమానం నిజర్‌లోకి ప్రవేశించిదని ఫ్రాన్స్ ప్రకటించింది. అయితే ఫ్రెంచ్ సైనిక విమానం చట్టవిరుద్ధంగా ఆదివారం నుంచి నో ఫ్లై జోన్ గా ప్రకటించబడిన నిజర్ గగనతలంలోకి ప్రవేశించిందని సైనికాధికారి, అమడౌ అబ్రమానే బుధవారంనాడు జాతీయ టెలివిజన్‌లో మాట్లాడుతూ ఆరోపించాడు. అంతేకాకుండా ఒక మిలిటరీ క్యాంపుపైన దాడి చేయటానికి ఫ్రెంచ్ సైనిక దళాలు జైలు నుంచి 12మంది టెర్రరిస్టులను విడుదల చేశారని కూడా ఆయన అన్నాడు.

పశ్చిమ దేశాలకు అనుకూలుడైన అధ్యక్షుడు, మహమ్మద్ బజౌమ్ నుంచి అధికారాన్ని నిజర్ సైన్యం గత నెలలో తిరుగుబాటుచేసి హస్తగతం చేసుకుంది. జనరల్ అబదౌరాహమానే చియానీ నాయకత్వంలో ఈ తిరుగుబాటు జరిగింది. నూతనంగా ఏర్పడిన సైనిక ప్రభుత్వం ఫ్రాన్స్‌తో అంతకుముందున్న వాణిజ్య, సైనిక ఒప్పందాలను రద్దుచేసుకుంది. ఈ తిరుగుబాటుకు పొరుగుదేశాలైన మాలి, బర్కినా ఫాసోల మద్దతు ఉంది. పశ్చిమ ఆఫ్రికాలో సహేల్‌గా పిలువబడుతున్న ప్రాంతంలోని దేశాలలో భాగమైన నిజర్, మాలి, బర్కినా ఫాసో దేశాల ప్రజలలో ఫ్రెంచ్ పాలకులు అనుసరిస్తున్న నిరంకుశ విధానాల, సహజవనరుల దోపిడీ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉంది. పర్యవసానంగా ఆ దేశాలలోని సైన్యాలు తిరుగుబాటు చేసి ప్రభుత్వాలను స్థాపించాయి. మాలి, బర్కినా ఫాసో దేశాల నుంచి ఫ్రెంచ్ సైన్యం నిష్క్రమించగా, నిజర్ లో 1500మంది ఫ్రెంచ్ సైనికులను ఫ్రాన్స్ ఇప్పటికీ పోషిస్తూవుంది.

నిజర్‌లో నూతనంగా ఏర్పడిన సైనిక ప్రభుత్వాన్ని సైనిక జోక్యంతో కూలదోస్తామని నైజీరియా నాయకత్వంలోని ఎకనామిక్ కమ్యూనిటీ ఆఫ్ వెస్ట్ ఆఫ్రికన్ స్టేట్స్(ఇకోవాస్) బెదిరిస్తోంది. ఆదివారం కల్లా గత ప్రభుత్వాధినేతను తిరిగి అధికార పీఠంపైన కూర్చోబెట్టకపోతే సైనిక చర్య ఉంటుందని నిజర్ ప్రభుత్వానికి ఇకోవాస్ ఇచ్చిన అల్టిమేటమ్ ను సైనిక పాలకులు ఖాతరు చేయలేదు. అయినప్పటికీ ఎటువంటి చర్యనూ ఇప్పటివరకు ఇకోవాస్ తీసుకోలేదు. అమెరికా, యూరోపియన్ యూనియన్ గతంలో నిజర్ కు అందిస్తానని చెప్పిన విదేశీ సహాయాన్ని నిలిపివేయటమే కాకుండా ఆ దేశంపైన ఆంక్షలు విధించటానికి సిద్ధపడుతున్నాయి.

ఇకోవాస్, పశ్చిమ దేశాల నుంచి వచ్చే ఎటువంటి సైనిక జోక్యాన్నైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామని నిజర్ సైనిక పాలకులు ప్రకటించారు. మరోవైపు నిజర్ రష్యా లేక ప్రిగోజిన్ నాయకత్వంలోని వ్యాగ్నర్ గ్రూపు ప్రభావంలోకి పోతుందేమోనని అమెరికా ఆందోళన చెందుతున్నట్టు అమెరికా విదేశాంగ కార్యదర్శి, ఆంటోనీ బ్లింకెన్ ప్రకటించాడు.

ఈక్వెడార్‌లో పోటీలోవున్న అధ్యక్ష అభ్యర్థి హత్య



ఈక్వెడార్‌లో అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికల్లో పోటీచేస్తున్న 59 ఏండ్ల ఫెర్నాండో విల్లావిసెంన్సియో బుధవారంనాడు క్విటోలో ఎన్నికల ప్రచారంలో ఉండగా హత్యకు గురయ్యారు. ఈ హత్య వెనుక 'వ్యవస్థీకృత నేరగాళ్ళు' ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈక్వెడార్ రాజధానిలో జరిగిన ర్యాలీ నుంచి తన ప్రచార సలహాదారైన కార్లోస్‌తో కలిసి బయటకు రాగానే ఫెర్నాండో విల్లావిసెంన్సియోపైన కాల్పులు జరిగాయి. అతని తలపైన మూడు బుల్లెట్లు దిగటంతో ఆయన మరణించినట్టు ధ్రువీకరించారు. ఇది వ్యవస్థీకృత నేరగాళ్ళపనేనని, ఈ హత్యను పరిష్కరిస్తామని అధ్యక్షుడు గ్విల్లర్మో లాస్సో సోషల్ మీడియాలో షేర్ చేసిన ప్రకటనలో పేర్కొన్నాడు. అనుమానిత వ్యక్తిని అరెస్టు చేశామనీ, అయితే అతను పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించాడని ఈక్వడార్ అటార్ని జనరల్ తెలిపాడు. ఈ సంఘటనలో ఇద్దరు పోలీస్ అధికారులతోసహా మరో తొమ్మిదిమంది గాయపడ్డారు. దీనిని టెర్రరిస్టు చర్యగా పోలీసులు అభివర్ణించారు. ఈక్వెడార్ అధ్యక్ష ఎన్నికలు పది రోజులుండగా ఫెర్నాండో విల్లావిసెంన్సియో హత్య జరిగింది. ఇతనితోపాటు మరో ఏడుగురు అభ్యర్థులు రంగంలో ఉన్నారు.

ఎన్‌పీఎస్ వద్దు

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- ఢిల్లీలో ఉద్యోగ సంఘాల మహార్యాలీ



న్యూఢిల్లీ : కొత్త పెన్షన్ విధానాన్ని (ఎన్‌పీఎస్) తొలగించి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు ఢిల్లీలో 'పెన్షన్ హక్కుల మహా ర్యాలీ'ని నిర్వహించారు. ఢిల్లీలోని రామ్‌లీల మైదానంలో గుమిగూడిన ఉద్యోగులు ఆందోళనను నిర్వహించారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నినాదాలు వినిపించారు. రైల్వే యూనియన్ నాయకుల బృందం ప్రకటించినట్టుగా పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ (జేఎఫ్ఆర్ఓపీఎస్) లేదా నేషనల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ (ఎన్‌జేసీఏ) జాయింట్ ఫోరమ్ గొడుగు కింద 'పెన్షన్ రైట్స్ మహారల్లీ' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్‌జేసీఏ జాతీయ కన్వీనర్, ఆలిండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ఎఫ్) ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా మాట్లాడుతూ.. జనవరి 1, 2004 తర్వాత ప్రభుత్వ సేవలను ప్రారంభించిన ఉద్యోగులలో గణనీయమైన భాగం కొత్త పెన్షన్ స్కీమ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. "ఈ ఉద్యోగులు తమ పదవీ విరమణ అనంతర అవకాశాల గురించి భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పాత పెన్షన్ స్కీమ్ నుంచి తొలగించబడ్డారనీ, అసంకల్పితంగా కొత్త పెన్షన్ స్కీమ్ కింద ఉంచబడ్డారని భావిస్తున్నారు" అని తెలిపారు. "దీని కారణంగా లక్షలాది మంది ఉద్యోగుల భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నది. అందుకే మేము పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ కోసం జాయింట్ ఫోరమ్‌ను ఏర్పాటు చేసాము" అని మిశ్రా తెలిపారు.

మోడీని ఓడించాలి.. దేశాన్ని రక్షించాలి

బీజేపీ ప్రభుత్వం బ్రిటీషు పాలనలా ముగుస్తుంది

కోల్‌కతాలో రెండు రోజుల ర్యాలీలో కార్మిక సంఘాల పిలుపు

కోల్‌కతా : క్విట్ ఇండియా 81వ వార్షికోత్సవం సందర్భంగా మోడీని తొలగించాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్వహించిన రెండు రోజుల ర్యాలీలో సీఐటీయూ, ఐఎన్‌టీయూసీతో పాటు ఇతర కార్మిక సంఘాలు పాల్గొని మోడీ సర్కారుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. దేశంలో బీజేపీ ప్రభుత్వ పాలన బ్రిటిష్ పాలనలా ముగుస్తుందని జోస్యం చెప్పాయి.

కోల్‌కతాలో రెండు రోజుల నిరసన సందర్భంగా 2024 ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కోల్‌కతాలోని రాణి రష్మోని అవెన్యూ వద్ద పలు కార్మిక సంఘాల నుంచి వేలాది మంది పాల్గొన్నారు. "మోదీని ఓడించండి.. దేశాన్ని రక్షించండి" అనే నినాదాల మధ్య సీఐటీయూ, ఏఐటీయూసీ, యూటీయూసీ, ఏఐసీసీటీయూ, టీయూసీసీ, ఐఎన్‌టీయూసీ, రైల్వేలు, బ్యాంకులు, బీమా, పవర్ కార్పొరేషన్లు, బీఎస్ఎన్ఎల్ ల నుంచి ప్రతినిధులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాన్ని, ఆస్తుల విక్రయాన్ని తప్పుబట్టారు. బ్రిటీష్ పాలన లాగానే ప్రస్తుత కార్పొరేట్ అనుకూల ప్రభుత్వ పాలన ముగుస్తుందని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో మోడీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు కృషి చేయాలని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

సామాన్య ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ : సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి

ర్యాలీని ప్రారంభిస్తూ పశ్చిమ బెంగాల్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి అనాది సాహు మాట్లాడుతూ.. బీజేపీ, ఆరెస్సెస్‌లు కార్పొరేట్ సంస్థలకు లొంగిపోయి సామాన్య ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు.

"ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో దాగి ఉన్న నల్లధనాన్ని వెలికితీస్తానని వాగ్దానం చేసింది. కానీ ఏమీ జరగలేదు. దేశ ఆస్తులు అమ్మకానికి ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ దివాలా తీసింది. సాధారణ ప్రజలు భారీ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు" అని ఆయన ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వమే అతిపెద్ద అడ్డంకి అని సాహు అన్నారు. పెట్రోల్, వంటగ్యాస్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "బీజేపీ, ఆరెస్సెస్‌ల పిలుపుతో దేశమంతటా మత ప్రచారం, విషపూరిత వాతావరణం విస్తరిస్తోంది. ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తున్నారు. ఈ ఫాసిస్ట్ ప్రభుత్వాన్ని వదిలించుకోవాలని ప్రజలను ప్రోత్సహిస్తూ, ఈ ప్రభుత్వానికి ఎలా తలవంచ "కూడదో రైతుల ఉద్యమం చూపించింది" అని ఆయన అన్నారు.

వీఆర్‌ఏలను ఉద్యోగులుగా గుర్తించిన ఘనత కేసీఆర్‌దే : తలసాని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామ సేవకులుగా ఉన్న వీఆర్‌ఏలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపునిచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో హెూంమంత్రి మహమూద్ అలీతో కలిసి హైదరాబాద్ జిల్లా పరిధిలో వివిధ శాఖలకు కేటాయించిన 66 మంది వీఆర్‌ఏలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామ సేవకులుగా సేవలు అందిస్తున్న వీఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వివిధ ప్రభుత్వ శాఖల్లో వారి విద్యార్హతల ఆధారంగా జూనియర్ అసిస్టెంట్, హెల్పర్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ తదితర కేటగిరీలలో నియమించామని వివరించారు. హైదరాబాద్ జిల్లాకు 182 మందిని కేటాయించామని పేర్కొన్నారు. వీరిలో 40 మంది హైదరాబాద్ జిల్లాకు చెందిన వారుకాగా, 26 మంది మెదక్, 62 మంది కామారెడ్డి, 17 మంది జనగాం, 37 మంది మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు చెందినవారున్నారని తెలిపారు. నూతనంగా నియమితులైన వారికి మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి, ప్రభాకర్ రావు, రహ్మత్ బేగ్, ఎమ్మెల్యేఉ దానంనాగేందర్, మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, కౌసర్ మొహినోద్దిన్, మౌజం ఖాన్, ముంతాజ్‌ఖాన్, కలెక్టరేట్ ఏఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

శతజయంతికైనా కాళోజీ పనులు పూర్తయ్యేనా..?

ఎనిమిదేండ్లుగా నత్తనడక

- రూ.70కోట్లకు పెరిగిన అంచనా వ్యయం
- సెప్టెంబర్ 9 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం ఆదేశం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రవీంద్రభారతిని తలదన్నేలా కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మిస్తామని చెప్పిన సీఎం.. ఎనిమిదేండ్లయినా పూర్తి కాకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజా కవి కాళోజీ నారాయణరావు పేరిట హన్మకొండలో నిర్మిస్తున్న కాళోజీ నారాయణరావు కళా వేదిక నిర్మాణం పనుల్లో తాజాగా వేగం పెరిగింది. సెప్టెంబర్ 9వ తేదీన ప్రజా కవి కాళోజీ నారాయణరావు శతజయంతోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆ లోపు పనులు పూర్తి చేయాలని మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎనిమిదేండ్లుగా కాని పనులు నెలలోపులోనే మిగతా పనులు ఎలా పూర్తవుతాయన్నది ప్రశ్న. 2014లో సీఎం కేసీఆర్ రూ.50 కోట్ల అంచనా వ్యయంతో ఈ కళా వేదిక నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, 2016లో పనులు ప్రారంభించారు. రవీంద్రభారతిని తలదన్నేలా కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మిస్తామని ఆనాడు సీఎం ప్రకటించారు. తొలుత ఏడాదిలోపు పనులు పూర్తి చేస్తామని ప్రకటించినా.. అనంతరం 2018లో ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. అయినా ఇప్పటికీ పనులు పూర్తి కాలేదు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడమే ప్రధాన కారణం. తొలుత తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌టీడీసీ)కు కళా వేదిక పనులు అప్పగించగా.. నిధులు లేక చేతులెత్తేయడంతో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నుంచి రూ.10 కోట్లు కేటాయించారు. ఇప్పుడు కుడాకే నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. కాగా, నిధుల లేమితో పనులు ఆలస్యం అవ్వడంతో ప్రస్తుతం అంచనా వ్యయం రూ.70కోట్లకు పెరిగింది.

ఇటీవల జరిగిన వర్షాకాల శాసనసభ సమావేశాల ముగింపు రోజు.. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి కేటీఆర్ సమావేశం నిర్వహించి కాళోజీ కళావేదికను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 9వ తేదీన ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా శతజయంతోత్సవాలను ఏడాది పాటు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో అదేరోజూ కళా వేదికను ప్రారంభించాలన్న కేటీఆర్ ఆదేశంతో జిల్లా అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని కసరత్తు చేస్తోంది. ప్రజాకవి కాళోజీ పేరును తెలంగాణ ఉద్యమంలో వినియోగించుకున్న సీఎం కేసీఆర్ తన మాటను నేటికీ నిలబెట్టుకోకపోవడంతో కళాకారులు, కవులు, మేధావులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌టీడీసీ) ఆధ్వర్యంలో 4.5 ఎకరాల్లో రూ.50 కోట్లతో 2016 జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. 4 అంతస్తుల్లో 32 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందులో ఆర్ట్ గ్యాలరీ, లైబ్రరీ, మ్యారేజీ హాలు, లెక్చర్ హాలు, గ్రీన్ రూమ్, రిహార్సల్స్ రూమ్‌తో పాటు 1100 మంది సీటింగ్ కెపాసిటీతో ఆడిటోరియం నిర్మాణానికి డిజైన్ చేశారు.

రూ.70 కోట్లకు పెరిగిన అంచనా వ్యయం

2014లో రూ.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభం కాగా, నిర్మాణంలో తీవ్ర జాప్యం జరగడంతో తాజాగా దీని అంచనా వ్యయం రూ.70 కోట్లకు పెరిగింది. టీఎస్‌టీడీసీ ఆధ్వర్యంలో తొలుత శ్రీకో ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ ఈ పనులు చేపట్టగా.. రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు విడుదల చేసింది. అనంతరం కాంట్రాక్టర్ చేసిన పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అర్థాంతరంగా పనుల నుంచి తప్పుకోవడంతో పనులు నిలిచిపోయాయి.

కరోనాతో మరో రెండేండ్లు ఆగిపోవడంతో ప్రతిష్టంభన నెలకొంది. కరోనా తర్వాత బృందావన్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఈ పనులు చేపట్టింది. ఈ దశలో 'కుడా' నుంచి రూ.10 కోట్లు కళావేదిక పనులకు బదిలీ చేయడంతో మళ్లీ పనులు ప్రారంభమయ్యాయి. దాంతో ఆ నిర్మాణాన్ని పూర్తి చేసే బాధ్యతను కూడాకే ప్రభుత్వం అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.10 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో 'కుడా' కూడా ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ధైర్యం చేయలేక వెనక్కు తగ్గినట్టు సమాచారం. తాజాగా కాళోజీ శతజయంతి నిర్వహించనుండటంతో కళావేదిక ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయకపోతే ఎన్నికల ముందు విమర్శలకు గురికావాల్సి వస్తుందని ప్రభుత్వం వడివడిగా పనులు చేపట్టినట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

హిందాల్కో, టెక్స్‌మాకో భాగస్వామ్యం

న్యూఢిల్లీ : అల్యూమినియం రైల్ వ్యాగన్లు, కోచ్‌లను తయారు చేసేందుకు హిందాల్కో, ఇంజనీరింగ్ కంపెనీ టెక్స్‌మాకో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. దేశంలో ప్రపంచ స్థాయి తయారీ కేంద్రాన్ని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా రైల్వేలకు తమ ఉద్గార లక్ష్యాలు చేరుకోవటం, ఆపరేటింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవటంలో మద్దతును అందించనున్నట్టు తెలిపాయి. సరుకు రవాణా కార్స్ తయారీలో టెక్స్‌మాకోకు ఎనిమిది దశాబ్దాల అనుభవం ఉందని తెలిపింది. ఈ ఒప్పందంలో హిందాల్కో ఇండస్ట్రీస్ ఎండి సతీష్ పాయ్, టెక్స్‌మాకో రైల్ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్ ఇంద్రజిత్ ముఖర్జీ పాల్గొన్నారు.

ఆ ప్రాజెక్టు అనుమతులపై ఎంపీ రంజిత్ రెడ్డి హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతుల లభించడం పట్ల చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆ ప్రాజెక్టు ద్వారా తాగునీరు అందించాలనే లక్ష్యం నెరవేరబోతుందని తెలిపారు.. దీని ద్వారా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఆరు నియోజక వర్గాలలో నీటి సమస్య తీరుతుందన్నారు. పర్యావరణ అనుమతుల కోసం కృషి చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గురువారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల మహిపాల్‌రెడ్డి పెద్ద కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పటాన్‌చెరులోని ఆయన ఇంటికి వెళ్లిన హరీశ్‌రావు కుటుంబ సభ్యులను ఓదార్చి..వారికి ధైర్యం చెప్పారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి : పులి దేవేందర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్య శాఖలోని ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిదేవేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2017 లో ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి ప్రతిభ ఆధారంగా వీరిని నియమించిందని తెలిపారు. ఆ ప్రకారంగా ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రతి యేటా వారు అడుగుతున్నారని తెలిపారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారిని వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

విలీన లాభనష్టలపై ఏపిలో టీఎంయూ అధ్యయనం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే నిర్ణయం వల్ల జరిగే లాభ, నష్టాలపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) రాష్ట్రఅధ్యక్షులు ఏఆర్ రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి యం.థామస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు యన్. కమలాకర్ గౌడ్, ఛీఫ్ అడ్వైజర్ యాదయ్య, కోశాధికారి ఆర్. రాఘవరెడ్డితో కూడిన బృందం ఆంధ్రప్రదేశ్‌కు గురువారం బయలుదేరి వెళ్లింది. ఆ రాష్ట్ర ఆర్టీసీ ఎమ్‌డీ ద్వారకాతిరుమలరావు, ఈడీలను కలిసి విలీనం విధివిధానాలపై సమాచారం తెలుసుకున్నారు. ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యల గురించి కూడా ఏపీజేఏసీ, ఆర్టీసీ ఈయూ నేతలను కలిసి వివరాలు తెలుసుకున్నారు. అధ్యయన వివరాలను ప్రభుత్వానికి అందించనున్నట్టు థామస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

వేద పండితుల గౌరవభృతికి దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వేద పాఠశాలలకు ఇచ్చే గ్రాంటుతో పాటు వేద పండితులకు నెలవారి గౌరవభృతికి https://brahminparishad telangana.gov.in ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు అడ్మినిస్ట్రేటర్ రఘురాంశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ నెల 17వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నటు పేర్కొన్నారు. వార్షిక గ్రాంటు, గౌరవభృతి కోసం మార్గదర్శకాల ప్రకారం సంబంధిత పోర్టల్ ద్వారా సరియైన ధవపత్రాలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బొటానికల్ గార్డెన్‌లో వృద్ధుల కోసం వ్యాయామశాల

ప్రారంభించిన అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని బొటానికల్ గార్డెన్‌లో వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వ్యాయామశాలను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సందర్శకుల శారీరక, మానసిక ఆరోగ్యం కోసం రెండేండ్లలో బొటానికల్ గార్డెన్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దిన అధికారులను, సిబ్బందిని అభినందించారు. వైస్‌చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ..మూడు నెలల కిందట బొటానికల్ గార్డెన్ పనులను పర్యవేక్షించే సమయంలో ఓ సీనియర్ సిటిజెన్ జిమ్ ఏర్పాటును ప్రస్తావించారన్నారు. వెంటనే వారికి అనుగుణంగా ఉండే జిమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్ నాయక్, డైరెక్టర్ ఎం.జె. అక్బర్, జీఎం రవీందర్ రెడ్డి, ఓఎస్‌డీటీపీ తిమ్మారెడ్డి, సీనియర్ డీఎం, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. స్కైలాబ్, ఎకో టూరిజం ప్రాజెక్టు మేనేజర్ సుమన్, ప్లాంటేషన్ మేనేజర్ లక్ష్మారెడ్డి, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హాజీ బాషా, సీనియర్ సిటిజెన్స్ ఎకోటూరిజం సిబ్బంది, టీఎస్ఎఫ్‌డీసీ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటినుంచి ఇల్లెందులో పీడీఎస్‌యూ శిక్షణా తరగతులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శనివారం నుంచి ఈనెల 14 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం హైదరాబాద్‌లోని విద్యానగర్ మార్క్స్‌భవన్‌లో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జాతీయ నాయకులు ఎస్ నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన విద్యారంగాన్ని వ్యాపార స్థాయికి పాలకులు దిగజార్చారని విమర్శించారు. రాష్ట్రంలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామనీ, కామన్ స్కూల్ విధానం అమలు చేస్తామనీ సీఎం కేసీఆర్ ఎన్నో హామీలిచ్చారని గుర్తు చేశారు. ఈ తొమ్మిదేండ్ల పాలనలో ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేశారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల్లేవనీ, పర్యవేక్షణ అధికారుల్లేరని చెప్పారు. 24 వేల వరకు ఉపాధ్యాయ ఖాళీలున్నాయని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో పోరాటాల రూపకల్పన కోసం ఈ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి, అనిల్, నాయకులు సుమంత్, కోటి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.